జనరాజకీయం కోసం ...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 3 సంచిక - 15 పక్షపత్రిక ఆగస్టు 1-15, 2012

## లోక్‌సత్తా సురాజ్య ఉద్యమం



ప్రత్యేక సంచిక


ISO 9001 : 2008 & 22000 : 2005 గుర్తింపు పొందిన సహకార సంస్థ
కృష్ణా మిల్క్ యూనియన్
విజయ
నాలుగు దశాబ్దాలుగా వినియోగదారుల విశ్వాసాన్ని చూరగొని
విజయపథంలో పయనిస్తున్న పాల రైతుల సంస్థ
కృష్ణాజిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకారసమితి, పాల ఉత్పత్తుల కర్మాగారము, విజయవాడ, ఫోన్ : 2518461


I.S.O. 9001 - 2008 & 22000 - 2005 Certified
కృష్ణామిల్క్ యూనియన్
నూతన సంవత్సర శుభాకాంక్షలతో..
విజయ
అందిస్తుంది.. నోరూరించే, స్వచ్ఛమైన
స్వీట్స్ సరసమైన ధరలకు
అన్ని విజయ ఔట్‌లెట్స్‌లో లభించును
SWEETS
MALAI LADDU


ISO 9001 : 2008 & 22000 : 2005
కృష్ణా మిల్క్ యూనియన్
విజయ
డెయిరీ పార్లర్
పాలు - పాల పదార్థములు


I.S.O. 9001 - 2008 & 22000 - 2005
గుర్తింపు పొందిన సహకార సంస్థ
కృష్ణామిల్క్ యూనియన్
విజయ
సహజమైన తాజాపాలు విజయ నాణ్యమైన పాల ఉత్పత్తులు
కృష్ణాజిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకారసమితి
పాల ఉత్పత్తుల కర్మాగారము, విజయవాడ, ఫోన్ : 2518461

With Best Compliments from

# SRI VENKATA KRISHNA EDUCATIONAL SOCIETY

Old Town, Tanuku – 534 211. (A.P)



Chitturi Subba Rao
Founder, Secretary & Correspondent

## S.D.COLLEGE OF INFORMATION TECHNOLOGY

(Co-Education)

Approved by AICTE, New Delhi, Affiliated to Andhra University, Visakhapatnam

Courses offered:

- MASTER OF COMPUTER APPLICATIONS (MCA)
- MASTER OF BUIISINESS ADMINISTRATION (MBA)

Phone: 08819 – 229742, Fax: 08819 – 220035, Email: sditco@yahoo.co.in

## S.K.S.D. MAHILA KALASALA

(DEGREE & PG COURSES)

ACCREDITED BY NAAC WITH B++ GRADE

Ph. 08819 – 222154, Email: womens_sksd@yahoo.com

Courses offered: U.G.COURSES:

SCIENCES: B.Sc., *MPC *MPCS *MSCS *CBZ *CBCBT *CBCMB

COMMERCE & MANAGEMENT: B.Com, Commercial Subjects B.Com: Computers

ARTS: B.A.,: HEP

PG COURSES: M. Sc., (Organic Chemistry)
M.Sc., (Biotechnology )

## S.K.S.D. MAHILA KALASALA (JUNIOR)

Ph. 08819 - 224243

Courses offered : GENERAL:* M.P.C (TM & EM)* BPC (TM&EM) * CEC(TM) * HEC (TM)
VOCATIONAL:*MPHW(Nursing) * A&T * CGDM * MLT *CS *BFS *M&S.

## SAROJANI DEVI COLLEGE OF D.Ed (Co-Education)

Old Town, Tanuku -534 211 Phone: 08819-222154

BUS & HOSTEL FACILITY IS AVAILABLE

# SRI Y.N. COLLEGE

## NARSAPUR, W.G.DT.

(Estd. 1949)

(Affiliated to Andhra University, Visakhapatnam)

Accredited by NAAC at 'A' Grade with a CGPA of 3.40

Recognised by UGC as "College with Potential for Excellence "

Tel : 08814 - 273246 (UG), 274939 (PG), Fax : 276009, 277879

E-mail : sriynmcollege@rediffmail.com Website : www.sriyncollege.org



## COURSES OFFERED

P.G. COURSES

M.C.A.

M.B.A.,

M.Sc. (Biotechnology)

M.Sc. (Microbiology)

M.Sc. (Organic Chemistry)

M.Sc. ( Computer Science)

M.Sc. (Mathematics)

M.A. (English) &

M.A. (Public Administration)

B.Ed :

Sri Y.N. College of Education

INTERMEDIATE :

M.P. (EM & TM), Bi.P. (EM &TM)

HEC and CEC.

VOCATIONAL COURSES :

EET (Electronics Engineering Technician)

EWSEA (Electrical Engineering Technician)

CSE (Computer Science & Engineering)

U.G. COURSES (AUTONOMOUS)

B.Sc.:

MPC (EM & TM), MPE (EM), MPCS (EM), MECS (EM)

BZC (TM), Chemistry-Biotechnology-Microbiology (EM)

B.A. :

H.E.P, H.P. Spl. English, P.H.G.,

B.Com. : Commerce (EM & TM)

TEN CAREER ORIENTED CERTIFICATE COURSES

(Evening Courses) sponsored by UGC

(Journalism, Acting / Television & Video Production, Tourism, Information and Computer Technology, Bio-technology, Bio-informatics, Banking & Taxation, Tally, e-commerce (Tally) and Web Designing)

Gandhian Studies Centre

Community Service Centre

JKC, Career Guidance & Placement Cell

IGNOU STUDY CENTRE, AU DISTANCE EDUCATION CENTRE

Women's Hostel - Decent Women's Hostel in the Campus

A home of Co-operation, Trust and Vision

# THE VISAKHAPATNAM CO-OPERATIVE BANK LIMITED

Estd : 1916

Regd. No. **AMC/VSP/97/11**

Main Road, VISAKHAPATNAM-530 001, Ph : 0891-2788460, 61, 62, 63, 66, 71

## BOARD OF DIRECTORS



Sri M. Anjaneyulu, Chairman

Sri G. Bhaskara Rao, Vice Chairman
Sri Ch. Raghavendra Rao, Executive Director
Sri S. Nagabhushana Chowdary
Sri A. J. Stalin
Sri R.V. Jagga Rao
Sri N. Kama Raju
Smt. K. Bhavani
Sri Ch. Someswara Rao
Sri K. Venkata Raju
Smt. T. Padmavathi
Sri V. Chandrasekhar
Sri G. Janardhana Rao
Sri D. Babu Rao
Dr. Chelikani Rama Rao
Sri M. Raghava Rao
Sri P.V. Narasimha Murthy, Secretary / CEO

## Salient Features

Higher Rate of Interest on Deposits

Additional rate of Interest on deposits of Senior Citizens

All deposits are insured as per DICGC Act

No Tax Deduction at Source on member's deposits

DDs/Bankers Cheques on all important places in India at low rates of exchange

All branches works on Sunday also except Main Branch

Extended Working hours for customer's convenience

Safe Deposit Locker facility

## Member's Welfare Schemes

All members covered under Personal Accident Policy upto Rs. 50,000/-
Members with share capital of Rs. 5000/- and above covered under "Arogya Visakha Bima" for medical expenses upto Rs. 20,000/- per year with additional coverage of Spouse.

In case of unfortunate death of member, legal heirs are entitled to received Death Benefit Fund equal to Share Capital with a minimum of Rs. 5,000/- and a maximum of Rs. 1,00,000/-.

Yearly Cash incentives for meritorious children of our members, and many more to come..

# INTERNATIONAL SCHOOL

**(Affiliated to the Council for the Indian School Certificate Examination, New Delhi)**

**(Nursery to X Class)**

**(A DIVISION OF INTERNATIONAL EDUCATIONAL ACADEMY)**




The International Educational Academy is an organisation established by Prof.Kakarla Subbarao , an internationally renowned radiologist . It was in the year 1991 that the Academy was founded and the school itself began functioning from June 1991. The school, located a little away from Tolichowki in the suburbs of Hyderabad in a six acre garden estate, is fully furnished with sprawling play fields.



**Sunishka Sudheer Misala**
VII -C

The primary objective of the school is to develop the faculties of the child to make him/her truly international in outlook. Here emphasis is not merely on the academic endeavor but also in developing other faculties like scientific temper , self discipline , social and human values . The school has adopted as its mottoes the four pillars of education recommended by the UNESCO International Commission on Education namely, LEARN TO KNOW , LEARN TO DO , LEARN TO LIVE TOGETHER & LEARN TO BE .

The school has opted for the ICSE syllabus . So far sixteen batches of the students who have been sent up have done the school proud by scoring high percentage of marks. A lot of stress is given to the co-curricular activities. Yoga, Karate, Dance, Drama, Craft work, Classical and light music are some of the facilities offered to the children of the school. In addition children are encouraged to participate in elocution, essay writing, quiz, Science and Math Olympiad etc . Computer Science is compulsory from class II. The school has well equipped computer labs , HCL Digi Labs and also multi media labs. The school has a wonderful large spacious library with a big treasure of books. Volley ball is the game of the school . In additioncricket, shuttle , table tennis , kho-kho, basket ball and kabaddi are other games for which field and facilities are available .

In a very short span of time the school which began with 150 students on its roll , now stands at a staggering 2013 ! The staff are highly qualified and very motivated. With eminent persons on the School board and with constant support by Prof.Kakarla Subbarao, the School has certainly carved a niche for itself .



**Prof. Kakarla Subbarao**
*Chairman*



**Sudha Ramanan**
*Principal*

**INTERNATIONAL SCHOOL**
**Shaikpet , Hyderabad – 500 008**

జన రాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక ఆగస్టు 1-15, 2012
సంపుటి - 3 సంచిక - 15

## లోపలి పేజీల్లో...

దేశమును ప్రేమించుమన్నా.......................... 9
సురాజ్యం నిర్మిద్దాం.......................... 10
మెరుగైన వ్యవస్థ కోసం.......................... 13
దామాషా పద్ధతి ఎన్నికలే మేలు.......................... 20
రాష్ట్రాలలో కోరలు లేని లోకాయుక్తలు.......................... 22
ప్రజలకు హక్కుగా ప్రభుత్వ సేవలు.......................... 25
రాజకీయ పార్టీలలో అంతర్గత ప్రజాస్వామ్యానికి చట్టం...... 28
వారసత్వ రాజకీయాలు.......................... 31
దేశంలో అవినీతి కుంభకోణాలు.......................... 32
కనపడని చెయ్యేదో.......................... 34
కుంగిపోతే కూలిపోతాం.......................... 35
ఇందిరమ్మబాట ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గట్టెక్కిస్తుందా..... 37
విద్యుత్‌పై చిత్తశుద్ధి లేని ప్రభుత్వాలు : జేపీ............ 39
వాఘాబార్డర్.......................... 40
సురాజ్య ఉద్యమం ప్రారంభ కార్యక్రమాలు............ 42

## సంపాదకవర్గం

**డా॥ జయప్రకాష్ నారాయణ్**
ప్రధాన సంపాదకులు

**డి.వి.వి.యస్. వర్మ**
సంపాదకులు

**సంపాదక వర్గం**

జి. రాజారెడ్డి
బండారు రామ్మోహన్‌రావు
కొంగర గంగాధరరావు
కె.వి. కుటుంబరావు
సి.హెచ్.ఎస్. మాధవరావు

బుక్ & కవర్ డిజైన్ : **సునీత ఆరిమిల్లి**
డి.టి.పి : **జ్యోతి తాటి**
ఫొటోలు : **ఎన్. సంజీవ్ కుమార్**

అవినీతి అంతం కోసం - అందరి అభివృద్ధి కోసం

# సురాజ్య ఉద్యమం

## సంపాదకీయం

స్వరాజ్యం కోసం ఎందరో మహానుభావులు త్యాగాలు చేశారు. ఎందరో జైళ్ల పాలయ్యారు. ఎందరో ప్రాణాలర్పించారు. స్వపరిపాలనకీ, స్వేచ్ఛకీ ద్వారాలు తెరుచుకున్నాయి. స్వరాజ్యంలో స్వాహా రాజకీయం మొదలైంది. మన సొమ్మునీ, దేశసంపదనీ కొల్లగొడుతున్నారు.

ప్రజల సొత్తును తమ ఇళ్లకీ, వారసులకీ తరలిస్తున్నారు. ఎన్నికల్లో డబ్బు సంచులు విప్పుతున్నారు. ఎన్నికయ్యాక డబ్బు సంచుల్ని కూడబెడుతున్నారు. ఈ స్వాహారాజ్యంలో పేదలు పేదలుగానే మిగిలిపోతున్నారు. సామాన్యులు, మధ్య తరగతులకూ ఎదుగూబొదుగూ లేదు. డబ్బుంటేనే పిల్లలకి మంచి చదువులు. డబ్బుంటేనే నాణ్యమైన వైద్యం. ఉపాధి కరువైన యువత. లంచాలతోనే ప్రభుత్వ సేవలు. అవినీతి చుట్టూ ప్రభుత్వ పథకాలు. పన్నుల బాదుడే గాని ప్రజల గోడు పట్టదు. సొమ్ము మనది. సోకు అవినీతిపరులది. ఓటు మనది. పెత్తనం నేతలదీ. ఇదీ స్వాహారాజ్యం తంతు. ఇదే ప్రస్తుత రాజకీయం. దీనిని వదిలించుకోవాలి. మన బతుకుల్ని మెరుగుపర్చుకోవాలి. అందుకే సురాజ్యం ఉద్యమం.

సురాజ్యం అంటే..... ఉన్నవాళ్ళ పిల్లలకీ లేనివాళ్ల పిల్లలకీ ఒకే తరహా చదువు. ప్రజలందరికీ ఒకే తరహా వైద్యసేవలు. యువతకి ఉపాధినిచ్చే నైపుణ్యాలు. రైతులకు లాభసాటి వ్యవసాయం. పేదలకు జీవన భద్రత. అందరికీ గృహవసతి, మరుగుదొడ్లు, శుద్ధి చేసిన మంచి నీళ్ళు, కోతలు లేని విద్యుత్తు.

ఇది జరగాలంటే.... అవినీతిపరుల భరతం పట్టే వ్యవస్థలు కావాలి - వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించాలి. అలాంటి వ్యవస్థలుగా దేశానికి లోక్‌పాల్, రాష్ట్రానికి లోకాయుక్త, జిల్లాకి ఒక అంబుడ్స్‌మన్‌లు ఏర్పాటు కావాలి. అన్ని ప్రభుత్వ ఆఫీసులలో సకాలంలో సేవలు పొందడానికి పౌరసేవల హక్కు చట్టం రావాలి. డబ్బుసంచుల చుట్టూ తిరిగే ఎన్నికల పద్ధతి పోవాలి.దామాషా పద్ధతి ఎన్నికల వ్యవస్థ రావాలి. పంచాయితీలకు, మున్సిపాలిటీలకు అధికారాలు, నిధులు సిబ్బందిని బదిలీచేసి వాటిని స్థానిక ప్రభుత్వాలుగా మార్చాలి. ఇదంతా జరగాలంటే పాత రాజకీయం మారాలి. కొత్త రాజకీయ రావాలి. డబ్బు, మద్యం చుట్టూ, అవినీతి సొమ్ము చుట్టూ నడిచే పాత రాజకీయ పోవాలి. పార్టీలు ప్రయివేటు ఆస్తులు, వారసుల హక్కు, భుక్తం కాకూడదు. పార్టీలు సమాజహితం కోరే సాధనాలు కావాలి. అందుకే..సురాజ్య ఉద్యమం

సురాజ్యం మన జన్మహక్కు అన్న నినాదం, అందరి నినాదం కావాలి. స్వాహారాజ్యం అంతం అయ్యేవరకు ఈ ఉద్యమాన్ని సాగించాలి. ఇది ప్రజల ఉద్యమం అందరి ఉద్యమం. ఉద్యమ సారధులుగా మీరే నడిపించండి. ◆




# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**
8-2-674బి/2/9, ప్లాట్ నం : 93
హ్యాపీ వ్యాలి, రోడ్ నం. 13ఎ,
బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034

**ఫోన్ నంబర్లు :**
**040- 23311817, 23311819, 23311820, 23312829**
**ఫ్యాక్స్ : 040-23310612**
accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం: **040-23311817**

*విడి ప్రతి : రు. 10 ,*
*ఏడాది చందా : రు. 200*
*మూడేళ్ళ చందా : రు. 500*

చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: *62007167836* ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

# దేశమును ప్రేమించుమన్నా




దేశమును ప్రేమించుమన్నా
మంచి యన్నది పెంచుమన్నా
వొట్టి మాటలు కట్టిపెట్టోయ్
గట్టి మేల్ తలపెట్టవోయ్

పాడి పంటలు పొంగిపొరలే
దారిలో నువు పాటు పడవోయ్
తిండి కలిగితె కండ కలదోయ్
కండ కలవాడేను మనిషోయ్

ఈసురోమని మనుషులుంటే
దేశమే గతి బాగుపడునోయ్
జల్దుకొని కళలెల్ల నేర్చుకు
దేశి సరుకులు నింపవోయ్

అన్ని దేశాల్ క్రమ్మవలె నోయ్
దేశి సరుకుల నమ్మవలెనోయ్
డబ్బు తేలేనట్టి నరులకు
కీర్తి సంపద లబ్బవోయ్

వెనక చూసిన కార్యమేమోయ్
మంచి గతమున కొంచెమేనోయ్
మందగించక ముందు కడుగేయ్
వెనుకపడితే వెనకెనోయ్

పూను స్పర్థను విద్యలందే
వైరములు వాణిజ్యమందే
వ్యర్థ కలహం పెంచబోకోయ్
కత్తి వైరం కాల్చవోయ్

దేశాభిమానం నాకు కద్దని
వొట్టి గొప్పలు చెప్పకోకోయ్
పూని ఏదైనాను ఒక మేల్
కూర్చి జనులకు చూపవోయ్

పరుల కలిమికి పొర్లి యేడ్చే
పాపికెక్కడ సుఖం కద్దోయ్
ఒకరి మేల్ తన మేలనెంచే
నేర్పరికి మేల్ కొల్లలోయ్

ఓర్వలేమి పిశాచి, దేశం
మూలుగులు పీల్చే సెనోయ్
ఒరుల మేలుకు సంతసిస్తూ
ఐకమత్యం నేర్చవోయ్

సొంత లాభం కొంత మానుకు
పొరుగు వానికి తోడపడవోయ్
దేశమంటే మట్టి కాదోయ్
దేశమంటే మనుషులోయ్

చెట్టపట్టాల్ పట్టుకొని
దేశస్థులంతా నడువవలెనోయ్
అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నియు మెలగవలెనోయ్

మతం వేరైతేను యేమోయ్
మనసు లొకటై మనుషులుంటే
జాతమన్నది లేచి పెరిగి
లోకమున రాణించునోయ్

దేశమనియెడి దొడ్డ వృక్షం
ప్రేమలను పూలెత్తవలెనోయ్
నరుల చమటను తడిసి మూలం
ధనం పంటలు పండవలెనోయ్

ఆకులందున అణగిమణగీ
కవిత కోకిల పలుకవలెనోయ్
పలుకులను విని దేశమందభి
మానములు మొలకెత్తవలెనోయ్

- గురజాడ అప్పారావు

# 'సురాజ్యం' నిర్మిద్దాం

- డా॥ జయప్రకాష్ నారాయణ్

**"స్వరాజ్యం నాజన్మహక్కు" అని లోకమాన్య తిలక్ శతాబ్దం క్రితం నినదించి ప్రజలని ఉత్తేజితుల్ని చేశారు. తెల్లదొరల పాలన భారతీయుల ఆత్మగౌరవానికి కళంకంగా ఆనాటి నేతలంతా భావించి రాజీలేని పోరాటం చేశారు. లక్షలాది స్వతంత్రయోధుల త్యాగఫలంగా స్వరాజ్యాన్ని సాధించుకోగలిగాం. మన జాతి నిర్మాతల పుణ్యమా అని ఉదాత్తమైన మానవ విలువలకి ప్రతీకగా, స్వేచ్ఛకి, పౌరసార్వ భౌమత్వానికి సంకేతంగా మనం గర్వించే రాజ్యాంగాన్ని పొందాం. స్వతంత్ర్యం వచ్చాక 1952 నుంచి ఇప్పటిదాకా ఎన్నికలు జరుపుకుంటున్నాం; ప్రభుత్వాలని మార్చుకుంటున్నాం; స్వేచ్ఛని అనుభవిస్తున్నాం.**

ఈ కాలంలో కొంత మేరకి అభివృద్ధిని సాధించుకుంటున్నాం. కాని నాయకులు మారినా, ప్రభుత్వాలు కుప్పకూలినా పాలనపేరుతో దోపిడి పెరిగిపోతున్నది. మన జాతీయ పోరాటనేతలు స్వరాజ్యాన్ని గూర్చి ఎన్నో కలలు కన్నారు. కాని కాలక్రమేణా మన స్వరాజ్యం కొంత మంది 'స్వాహారాజ్యం' గా మారిపోయింది. కేవలం తెల్లదొరలని సాగనంపి, తరచు ఎన్నికల ద్వారా ప్రభుత్వాన్ని మార్చగానే స్వరాజ్యం వచ్చిందనుకుంటే అది భ్రమే. ఈరోజు దేశమంతటా అధికారాన్ని, రాజకీయాన్ని, పాలనని చూస్తే మూడు రీతులు స్పష్టంగా కానవస్తున్నాయి.

**మొదటిది:** రాజకీయాన్ని వ్యాపారంగా మార్చి, పాలనలో అంతులేని దోపిడీకి పాల్పడుతున్నారు. పార్టీలు కొందరి వ్యక్తుల, కుటుంబాల స్వంత ఆస్తులుగా మారిపోయాయి. సభ్యులు కేవలం పల్లకీలు మోసే బోయీలుగా, జెండాలు పట్టే కూలీలుగా, అధికారంలో ఉన్న వాళ్ళకి లంగి ఉండే బానిసలుగా మారిపోయారు. పార్టీలలో పదవులు కేవలం అధినాయకుల అండ ఉన్న కొంతమందికి స్వంతం; నాయకత్వం కుటుంబ వారసత్వంగా సంక్రమించే హక్కు; అక్రమార్జన ద్వారా సేకరించిన డబ్బులో కొంత భాగం ఎన్నికలలో పెట్టుబడిగా పెట్టటం, బలవంతంగానో, ప్రలోభాలతోనో డబ్బులు సేకరించి ఖర్చుపెట్టటమే నిధుల వినియోగం. ఇక పార్టీ తరపున పోటీ చేసేవాళ్ళు కేవలం రాజకీయ వ్యాపారంలో భాగస్వాములు. ఓటు పొందాలంటే నోట్లతో కొనుక్కోవటం, సారాయి మత్తులో ముంచి లంగదీసుకోవటం ఈనాటి సంప్రదాయ రాజకీయానికి ఆనవాయితీ అయింది. ఒకసారి పదవుల్లోకి వచ్చేక పెట్టిన పెట్టుబడికి పది, వంద రెట్లు ఆర్జించటమే రాజకీయం లక్ష్యం. ఈ అక్రమార్జన కోసం కాంట్రాక్టులలో కమీషన్లు, లైసెన్సులలో ముడుపులు, బదిలీలకి లంచాలు, పోలీసు కేసుల్లో పైరవీలు, భూముల కబ్జాలు, ప్రాజెక్టులలో వాటాలు, ప్రతిపనికి ఆమ్యామ్యాలు. ఇవన్నీ మన రాజకీయంలో, పాలనలో అంతర్భాగమయ్యాయి. చట్టాన్ని, రాజ్యాంగాన్ని నిలబెట్టవలసిన రాజకీయం వాటిని తుంగలోకి తొక్కుతున్నది. గూండాలు స్వైరవిహారం చేస్తున్నారు; నేరస్తులు నాయకులుగా చెలామణీ అవుతున్నారు. ఇలా అక్రమార్జన, రాజకీయంలో నేరప్రవృత్తి, అవినీతి, దుష్పరిపాలన, అధికార దుర్వినియోగం, అమాయకులకి అడుగడుగునా అన్యాయం ఇవన్నీ విడదీయనంతగా కలిసిపోయాయి. డబ్బు పంపిణీ, మద్యం సరఫరా లేకుండా, అక్రమార్జన లేకుండా, అసలు రాజకీయం సాధ్యమే కాదనే పరిస్థితిని ఈనాటి సంప్రదాయ పార్టీలు కావాలని సృష్టించాయి. స్వరాజ్యాన్ని స్వాహారాజ్యంగా మార్చాయి. గొర్రెలని తినేవాడు పోతే బర్రెలు తినేవాడు వస్తాడనే చందాన రాజకీయాన్ని తయారు చేశాయి.

**రెండవది:** ఒకవేళ ప్రజలంతా తాము కోల్పోతున్నదేమిటో తెలుసుకుని, డబ్బుకి, మద్యానికి లోబడకుండా ఓటేస్తారేమో. ఈ భయంతో సంప్రదాయ రాజకీయం సమాజాన్ని కులం, మతం, భాష ప్రాంతం పేరుతో చీల్చటం, విభజించి పాలించడం నేర్చుకున్నది. జాతీయతని, పౌరసత్వాన్ని విస్మరించి ప్రజల మధ్య ద్వేషాన్ని, అసూయని రగల్చటం ఈ దివాళాకోరు రాజకీయానికి అవసరం. కులం పేరుతో రెచ్చగొట్టటం, మతం పేరుతో ద్వేషాన్ని నింపటం, ప్రాంతం పేరుతో ప్రజలని విడగొట్టటం ఎన్నో వైవిధ్యాలున్న ప్రాచీన సమాజంలో చాలా సులువు. ఇలాంటి కృత్రిమ అడ్డుగోడల్ని నిర్మించి సమాజాన్ని సంకుచితం చేస్తే, పాలకుల అన్యాయాన్ని ఎదిరించే శక్తి పౌరులకుండదు. ముక్కలయిన సమాజంలో ఎన్నికయిన వాడి అవినీతిని గాని,




అధికారి దుర్మార్గాన్ని గాని ప్రశ్నించటం కష్టం. ఏం చేసినా 'మనవాడే గదా' అనే తత్వం ఉన్నప్పుడు దోపిడీకి గురవుతున్న వాళ్ళు మౌనంగా అన్యాయాన్ని భరించాల్సిందే. మన 'స్వరాజ్యం'లో సంప్రదాయ రాజకీయం ప్రజలని ఇలా విభజించి పబ్బం గడుపుకోవటంలో ఆరితేరింది. అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలని కాపాడటం, సంకుచితత్వాన్ని తొలగించి అందరినీ సమన్వయం చేయటం సరయిన స్వరాజ్యంలో రాజకీయం చేయవలసిన పని. కాని స్వాహారాజ్యంలో, సంకుచిత రాజకీయం పని ప్రజలలో అనుక్షణం విభేదాలని సృష్టించి పబ్బం గడుపుకోవటం.

**మూడవది:** రాజకీయాన్ని వ్యాపారంగా మార్చి ఓట్లని డబ్బుతో, ప్రలోభాలతో, సారాయితో కొన్న సమాజాన్ని చీల్చి ప్రజలని విభజించినా, ఎప్పుడో ఒకప్పుడు తమ జీవితాలు బాగుపడాలన్న కోర్కె సామాన్యులకి కలిగితే స్వాహారాజ్యం ప్రమాదంలో పడుతుంది. అలాంటి ప్రమాదం లేకుండా ఉండాలంటే ప్రజలని తాత్కలిక తాయిలాలతో తృప్తి పరచాలి. అందుకే తాత్కాలిక రాయితీలతో ఓటర్లని మభ్యపెట్టటం ఈనాటి రాజకీయంలో అనవాయితీ అయ్యింది. బీదరికాన్ని తొలగించి ప్రజలని వారి కాళ్లమీద వారు నిలబడేలా చెయ్యాలంటే మంత్రదండాలు, తాయెత్తులతో ఫలితాలు రావు. అందరికీ మంచి ప్రమాణాల విద్య, ప్రతి కుటుంబానికి మంచి ఆరోగ్యం, ప్రతి పౌరుడికి సంపదని సృష్టించే నైపుణ్యం, వ్యవసాయం, ఇతర సంప్రదాయ వృత్తులలో ఆదాయాన్ని పెంచే ఏర్పాట్లు – ఈ నాలుగే బీదరికాన్ని అంతం చేసి అందరికీ న్యాయం అందించే మార్గాలు. కాని ఇవి జరిగితే ఈ దోపిడీ రాజకీయాన్ని, అవినీతి పాలనని స్వాహారాజ్యాన్ని కొనసాగించడం అసాధ్యం. అందుకే నేటి పాలనలో అడపాదడపా తాత్కాలిక రాయితీల ప్రకటన జరుగుతుంది. ప్రతి రూపాయిలో ముప్పావలాని దోచుకోవటం, వనరులని వృథా చేయటం, మిగిలిన కొద్ది మొత్తంతో ప్రజలకి ప్రత్యేకంగా రాయితీలిస్తున్నట్టు నటించి ఓట్లు రాల్చుకోవడం స్వాహారాజ్యంలో తరచు కనిపించే ప్రక్రియలు. ఉచితంగా కలర్ టివీలు, రుణాల మాఫీలు, తాళిబట్లు, హజ్‌యాత్రలు, మానస సరోవర్ సబ్సిడీలు, ఇంకెన్నో రాయితీలు – ఇలా ప్రజాధనంతో పౌరులని యాచకులుగా మార్చటం రాజకీయ చతురతగా మారిపోయింది. పౌరుల శక్తి సామర్థ్యాలు వికసించటం కోసం తప్ప, ప్రజలు తమ కాళ్ళ మీద తాము నిలబడడం కోసం తప్ప మరే పనికైనా పన్నుల డబ్బుని ఖర్చు చేసి బీదరికాన్ని కొనసాగించటానికి నేటి పార్టీలు, ప్రభుత్వాలు విపరీతంగా పోటీ పడుతున్నాయి. ప్రజలెంత అమాయకులుగా, అసహాయులుగా ఉంటే పాలకులకి అంత ఆనందం. అప్పుడే స్వాహారాజ్యం యథేచ్ఛగా కొనసాగుతుంది.

మన స్వతంత్రయోధులు దశాబ్దాల పర్యంతం పోరాడి సాధించిన స్వరాజ్యం ఇలా స్వాహారాజ్యంగా మారిన నేపథ్యంలో లోక్‌సత్తా ఉద్యమం తొలి నుంచి ఈ స్వాహారాజ్యం అంతం కావాలని పోరాడుతోంది. రాజ్యాంగ ఫలాలు పొందటం మనందరి జన్మహక్కు. పరాయి వాళ్ళ పాలన పోయి కేవలం వాక్స్వాతంత్ర్యం, ఓటుహక్కు, ఆటగాళ్ళ మార్పు ఉంటే చాలదు. ఆట నియమాలు మారి అందరికీ రాజ్యంగ ఫలాలందించటం కోసం లోక్‌సత్తా 'సురాజ్య' ఉద్యమాన్ని ప్రతిపాదిస్తోంది.

“సురాజ్యం అంటే ఏమిటీ? స్వాహారాజ్యాన్ని సురాజ్యంగా మార్చాలంటే ఏం జరగాలి? సురాజ్యానికి నిర్దిష్టమయిన లక్ష్యాలని ప్రతిపాదించినప్పుడే మరోసారి ప్రజలు మోసపోకుండా కాపాడుకోగలం; ఆశించిన ఫలితాలని పొందగలం. లోక్‌సత్తా ఐదు ప్రాథమిక లక్ష్యాలని ప్రతిపాదిస్తూ సురాజ్య ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నది.

**1. కొత్త రాజకీయ సంస్కృతి ఈనాటి వ్యాపార, పెత్తందారీ రాజకీయ సంస్కృతిని అంతం చేసి ప్రజాస్వామ్య రాజకీయాన్ని ప్రతిష్ఠించాలి.**

- కొందరి స్వంత ఆస్తులుగా, ఆధునిక జమీందారీలుగా, కుటుంబ వారసత్వంగా మారిన పార్టీలని ప్రజాస్వామీకరించి సభ్యులు సంస్థలుగా, సమాజం సంపదగా నిలబెట్టాలి. వనరుల సమీకరణ, వినియోగం పారదర్శకంగా ధర్మబద్ధంగా, చట్టం పరిధిలో ఉండాలి.
- గూండాలని, నేరస్తులని, అక్రమార్జనపరులని, నాయకుల సంతానాన్ని ప్రజల నెత్తిన రుద్దే దారుణ సంస్కృతికి స్వస్తి చెప్పి సమాజంలో అత్యుత్తములని, నిజాయితీపరులని, సమర్థులు, అన్ని వర్గాల ప్రయోజనాలని కాపాడే వారిని ప్రజాజీవనంలోకి తేవాలి.
- ఎన్నికలలో ఓట్ల కొనుగోలు, సారా పంపిణీ, బలప్రయోగం, దొంగఓట్లు అంతం కావాలి.
- సమాజాన్ని చీల్చే దుష్టసంస్కృతిస్థానే ఒకే జాతి, ఒకే పౌరసత్వం రాజకీయానికి ఆలంబన కావాలి.

**2 అవినీతి అంతం :** విశృంఖలంగా అడుగడుగునా రాజ్యమేలుతున్న అవినీతిని అంతం చేసి, స్వాహారాజ్యం స్థానంలో సురాజ్యాన్ని స్థాపించాలి.

- ❑ అవినీతిపరుల ఆస్తులని ప్రజల పరం చేసేందుకు చట్టాన్ని తెచ్చి, అక్రమార్జనతో పాటు ఇతర ఆస్తుల కుటుంబానికి అందకుండా చెయ్యాలి.
- ❑ అవినీతిపరుల ఆట కట్టించటానికి స్వతంత్ర ప్రతిపత్తితో, సర్వాధికారాలు, సిబ్బందితో, పక్షపాతాలకతీతంగా ఉండే సంస్థని జాతీయ, రాష్ట్ర, జిల్లా, నగరస్థాయిలలో ఏర్పాటు చేయాలి.
- ❑ ప్రతి జిల్లాకి ప్రత్యేక కోర్టులని ఏర్పాటు చేసి అవినీతిపరులకి సత్వరం జైలు శిక్ష పడేలా చూడాలి.
- ❑ ప్రజలని అవినీతిపై పోరాటంలో భాగస్వాములని చెయ్యటం కోసం, కొనుగోళ్ళలో, కాంట్రాక్టులలో, పథకాల అమలులో ప్రజల నిఘా, అజమాయిషీ ఉండడం కోసం తగిన చట్టాలని చేసి, వాటి సత్వర అమలుకి సంస్థాగత ఏర్పాట్లు చెయ్యాలి.

3. అందరికీ ఎదిగే అవకాశాలు : ఆధునికయుగంలో పుట్టుకతో వివక్ష లేకుండా ప్రతి బిడ్డకి విద్య, ఆరోగ్యాన్ని అందించటమే రాజకీయానికి, రాజ్యవ్యవస్థకి నైతిక పునాది. అందరికి ఎదిగే అవకాశాలివ్వని వ్యవస్థ ప్రజలని కేవలం ఓటు బ్యాంకులుగా, చేయిచాచి అర్థించే యాచకులుగా మారుస్తుంది. సురాజ్యంలో అందరి శక్తిని వికసింపజేయటం, నివారించదగ్గ బాధలని నిర్మూలించటం, ఆర్థికవ్యవస్థలో పాలుపంచుకునే నైపుణ్యాన్నివ్వటం మౌలిక లక్ష్యాలు కావాలి.

- ❑ ప్రతి బిడ్డకి పన్నెండేళ్ళ పాటు మంచి ప్రమాణాల విద్య అందించటం కోసం సర్వశక్తుల్ని కేంద్రీకరించి ప్రతి పౌరుడి శక్తి సామర్థ్యాలని వెలికితీయాలి.
- ❑ ప్రతి కుటుంబానికి పూర్తి ఆరోగ్య భద్రతని కల్పించి ఏ వ్యాధికైనా స్వంత ఖర్చు లేకుండా నచ్చిన ఆసుపత్రిలో చికిత్స అందే ఏర్పాటు చెయ్యాలి.
- ❑ ప్రతి పౌరుడికి నైపుణ్యాన్ని పెంచి సంపద సృష్టిలో పాలుపంచుకునే అవకాశాన్ని కల్పించాలి.

**4. అందరికీ ఒకే న్యాయం :** మనది పేరుకు స్వరాజ్యమయినా వాస్తవానికి చట్టం ఉన్నవాడికి చుట్టమయింది. ఉన్నవాడికో న్యాయం, లేని వాడికో న్యాయం సర్వత్రా అమలవుతోంది. బడితే ఉన్నవాడిదే బర్రెకావటంతో నేరస్తులకి గిరాకీ పెరిగింది. అందరికీ సమాన న్యాయం అందించటం, ప్రతిపౌరుడూ తలెత్తుకుని హుందాగా తిరిగే పరిస్థితిని కల్పించటం సురాజ్యానికి ప్రాతిపదిక కావాలి.

- ❑ పోలీసు యంత్రాంగానికి స్వయం ప్రతిపత్తినిచ్చి, నేర పరిశోధనని నిష్పాక్షికంగా, సమర్థంగా జవాబుదారి తనంతో చేపట్టే విధంగా ఏర్పాట్లు చేసి సామాన్యులకి రక్షణ కల్పించాలి; చట్టాన్ని ఉల్లంఘించే వాళ్ళు ఎంత బలవంతులయినా వారిని శిక్షించ గలగాలి. పౌరుడు నిర్భయంగా పోలీసు అండని కోరే స్థితిని, కోటీశ్వరుడయినా, అధికారంలో ఉన్నవాడయినా చట్టాన్ని ఉల్లంఘించటానికి భయపడే వాతావరణాన్ని సృష్టించాలి.
- ❑ న్యాయవ్యవస్థని ప్రజలకి అందుబాటులోకి తెచ్చి, సకాలంలో సమర్థన్యాయం అందరికీ సులభంగా అందే మార్పులు తేవాలి.

5. ఇంటి ముంగిట ప్రభుత్వం, కంటి ముందు పాలన : పేరుకి స్వపరిపాలన అయినా పాలన ప్రజలకి దూరంగా ఉంటే ఫలితాలు రావు. అధికారాన్ని పూర్తిగా వికేంద్రీకరించటం, పౌరుణ్ణి పాలనకి కేంద్రబిందువుని చేయటం, ప్రజలకి వీలయినంత చేరువగా బాధ్యతలని నిర్వహించే ఏర్పాట్లు చెయ్యటం, పౌరుడు నిరంతరం నిలదీసే అవకాశాన్ని కల్పించటం, జవాబుదారీతనం కోసం ఏర్పాట్లు చెయ్యటం, సురాజ్య నిర్మాణంలో కీలకమయినవి. స్థానిక ప్రభుత్వాల సాధికారత, పౌరుల సార్వభౌమత్వం సురాజ్యానికి పునాదులు.

- ❑ జిల్లా ప్రభుత్వాల ఏర్పాటు
- ❑ నగరాలు, పట్టణాలు, గ్రామాల స్వయంపాలన
- ❑ వనరులు, బాధ్యతలు స్థానికంగా ప్రజల చేతుల్లో వుంచటం
- ❑ కీలకమైన సేవలని పౌరబృందాలే నిర్వహించుకోవటం
- ❑ పోలీసు, న్యాయవ్యవస్థలలో వికేంద్రీకరణ
- ❑ పాలనా సమాచార హక్కు పూర్తి అమలు
- ❑ సకాలంలో సేవల కోసం విధిగా అమలయ్యే పౌరసేవాపత్రాలు
- ❑ స్థానికంగా అవినీతిని అంతం చేసేందుకు సంస్థాగత ఏర్పాట్లు

మన రాజ్యాంగ నిర్మాతలు, స్వతంత్రయోధులు ఆశించిన లక్ష్యాలు సాధించటమే సురాజ్యపోరాట లక్ష్యం. ప్రతి పౌరుడు సార్వభౌముడయ్యే నిజమయిన ప్రజారాజ్యాన్ని సాధించటమే మన కర్తవ్యం. ఈ సురాజ్య ఉద్యమం జాతి మొత్తానికి వర్తించేది.

# మెరుగైన వ్యవస్థకోసం

డా॥జయప్రకాష్‌నారాయణ్

భారత ప్రజాస్వామ్య వ్యవస్థ అగమ్యగోచరంగా ఉందా? మనం అనేక విజయాలు సాధించిన మాట నిజం. స్వేచ్ఛను పరిరక్షించుకున్నాం. ప్రజల పాత్ర పెంచగలిగారు. అవసరమైనంతో, అనుకున్నంతో కాక పోయిన కొంతమేరకైనా ఆర్థికాభివృద్ధి సాధించగలిగాం. ప్రశాంతంగా అధికార మార్పిడి చేసుకోగలుగుతున్నాం. రాజకీయాల్లో పోటీ తీవ్రంగా ఉంది అయినా సీనియర్ నాయకులు బాధ్యతగల పౌరులు ఏదో దుశ్శకునాన్ని పసిగడుతున్నారు. వారిలో అశాంతి పెరిగిపోతోంది. రాజకీయ సమీకరణల్లో మార్పు పెచ్చరిల్లుతోంది. (గుజరాత్, ఉత్తరప్రదేశ్) అనేక రకాల ఆలోచనలు సాగుతున్నాయి. యథాతథ స్థితిని నిరాకరిస్తున్నాం. (ఇటీవల కొన్ని రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌ను, బి.జె.పిని కూడా ప్రజలు తిరస్కరించారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్, టిడిపి బలహీనపడుతున్నాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బల పుంజుకుంటోంది.) ఓట్లు కొనుక్కోవడం బాగా పెరిగింది. (ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కార్నటకలో శాసనసభ స్థానానికి పోటీ చేయాలంటే 5 నుంచి 7 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. రాజకీయ పార్టీలు నేరస్థులను ఎన్నికల్లో నిలబెట్టాల్సిన పరిస్థితి వస్తోంది. (యు.పి, బిహార్) విచ్చలవిడిగా జనాకర్షన విధానాలు అనుసరించడం వల్ల ప్రభుత్వ ఖజానా ఖాళీ అవుతోంది. అవినీతి రాజ్యమేలుతోంది. ద్రవ్యలోటు మీద నియంత్రణ లేకుండా పోతోంది. విద్య, ఆరోగ్య సదుపాయాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. అనేక రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ ప్రభుత్వాలు ఈ పతనాన్ని ఆపడంలో నిస్సహాయంగా మిగిలిపోతున్నాయి. ఇంతకు ముందు ఎన్నడూ లేని రీతిలో రాజకీయాలను ఈ సడిస్తున్నారు.




మనం ఎక్కడ దారితప్పాం? రాజకీయాలను, రాజకీయ పార్టీలను మాత్రమే నిందించడం వల్ల ఫలితం లేకపోవడమే కాదు అది వ్యతిరేక ఫలితాలకు దారి తీస్తుంది. రాజకీయాలను ద్వేషిస్తూ పోతే మంచి నాయకులను తయారు చేయడం, పరిస్థితిని మెరుగు పరచడం, దానికి కావాల్సిన నైపుణ్యాన్ని సంపాదించడం అంత కష్టం ఆవుతుంది. ఆర్థికాభివృద్ధి మన రాజకీయ సంక్షోభాన్ని పరిష్కరిస్తుంది. అనేక ఏళ్లుగా మనం ఆశించాం. కానీ మన రాజకీయ వైఫల్యాలు ఆర్థికాభివృద్ధిని కొరగాకుండా చేస్తున్నాయి. పేదలకు అవకాశాలు అందకుండా పోతున్నాయి. కాలదోషం పట్టిన రాజకీయాలతో ఆధునిక ఆర్థిక వ్యవస్థ ఎక్కువ కాలం మనుగడ సాగించలేదు.

మనం స్వాతంత్ర్యం సంపాదించుకున్న నాటి పరిస్థితులు ఏమిటో ఆలోచించాలి. స్వాతంత్ర్యపోరాట సమయంలో అన్ని ప్రాంతాలలోనూ, సామాజిక వర్గాలలోనూ అద్భుతమైన నాయకత్వం భారత్‌కు వరంలా ఉండేది. స్వాతంత్ర్యం తర్వాత ఈ స్వాతంత్ర్య సమర యోధులే తొలితరం రాజకీయ నాయకులుగా, జాతినిర్మాతలుగా ఉన్నారు. వారు సంస్థానాలను విలీనం చేయడంలో, శాంతిని నెలకొల్పడంలో, వివిధ వ్యవస్థలను నెలకొల్పడంలో, జాతీయ దృక్పధాన్ని ఆవిష్కరించడంలో ఎన్నదగిన పాత్ర పోషించారు. అందుకే రెండో ప్రపంచ యుద్ధం తర్వాత విముక్తమైన దేశాలన్నింటిలోనూ భారత్ ఒయాసిస్సులా కనిపిస్తోంది.

అయినప్పటికీ అధికారం కేంద్రీకృతంగా మాత్రమే ఉండిపోయింది. స్వేచ్ఛ, అందరికీ ఓటు హక్కులాంటి ఉత్తమ లక్షణాలతో పాటు అధికారం విపరీతంగా కేంద్రీకృతం అయిపోవడం భారత్ విశిష్టతగా మారింది. (పౌరులు నామమాత్రంగా మిగిలిపోయారు. పౌరసత్వ విలువలు అణగారి పోయాయి.) రేషన్‌కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, ఎఫ్ఐఆర్ నమోదు చేయడం, భూములకు సంబంధించిన రికార్డుల వంటి సాధారణమైన విషయాలలో కూడా అధికారంలో ఉన్న

వారిమీద విపరీతంగా ఆధారపడవలసి వచ్చింది. అధికార వికేంద్రీకరణ కోసం మొదట్లో చేసిన తీవ్ర ప్రయత్నాలను ఒక దశాబ్దం తర్వాత వదిలేశారు. ఈ కేంద్రీకరణ వల్ల స్థానిక నాయకత్వం, వినూత్న ఆలోచనలు ఎదగకుండా పోయాయి. అధికారం వల్ల ఏది సాధ్యమో, దాని పరిమితులు ఏమిటో తెలుసుకోవడానికి ప్రజలకు సామర్థ్యం కల్పించలేదు. అధికారం, పేదరికం మధ్య అసమతుల్యత వల్ల విధిలేక రోజువారీ అవసరాలు, అందకుండా పోతున్న ప్రభుత్వ సేవల కోసం వెంపర్లాట పెరిగిపోయింది. లైసెన్స్ రాజ్యం పరిస్థితిని మరింత దిగజార్చింది. కిందిస్థాయి అధికార వర్గాలకు జవాబుదారీ తనం లేకుండా పోయింది. దోపిడీకి పాల్పడింది. చిన్న చిన్న పనులకోసం కూడా ప్రజలు సిఫార్సుల మీద, లంచాలు ముట్టచెప్పడం మీద ఆధారపడవలసి వచ్చింది. స్వేచ్ఛ మీద ఉన్న మమకారం పోయి 20 ఏళ్లలోనే నిరాశ ఆవహించింది.

అతిసాధారణమైన పనులు జరగాలన్నా నిస్సహాయులైన పౌరుల చేతులో మిగిలిందల్లా ఓటు మాత్రమే ప్రజల గోడు వినగలిగేది లేదా వినక తప్పనిది తానొక్కడినని రాజకీయ నాయకుడు భావించాడు. ఆ రకంగా స్థానిక శాసన సభ్యుడు మరో రూపంలో కార్యనిర్వాహకుడు, ప్రజలు ఎన్నుకున్న మహా రాజు అయిపోయాడు. ఏం జరగాలన్నా అతని మీదే ఆధారపడవలసి వచ్చింది. కానీ నిజానికి అతనికి చట్టబద్ధమైన అధికారం గానీ, ప్రజలకు అవసరమైన పనులు చేసిపెట్టగల వెసులుబాటు కానీ అతనికి ఉండడం లేదు. ప్రజల అవసరాలు తీర్చడానికి ఆ రాజకీయ నాయకుడు అనునిత్యం ఎంత ప్రయత్నించినా ఫలితాలు నిరాశనే మిగిల్చాయి.

ప్రజలు అన్ని విషయాలకోసం తన మీదే ఆధారపడుతున్నారని రాజకీయ నాయకుడు గ్రహించాడు. అతనికి తన కుటుంబంతో గడిపే తీరికే లేకుండా పోయింది. నిజాయితీగా జీవనం గడపడానికి ఏ ఆర్థిక కార్యకలాపమూ చేపట్టడానికి వీలు లేకుండా పోయింది. అయినా అది కృతజ్ఞత లేని పనిగా మిగిలిపోయింది. స్వాతంత్ర్య పోరాటం నాటి ప్రాభవమూ మిగలలేదు. పనులు చేయించగలమన్న సంతృప్తి దక్కలేదు. మిగిలిందల్లా ఓట్ల కోసం దేబెరిస్తారన్న తిరస్కారం, విమర్శలు, అసంతృప్తికి గురైన ఓటర్ల సణుగుడు, రాజకీయాల్లో మనుగడ సాధించాలంటే నిజాయితీగా ఉంటే ప్రయోజనం లేదని రాజకీయ నాయకుడు త్వరలోనే నిర్ధారించుకున్నాడు. నిజాయితీ గల రాజకీయ నాయకులు చాలా మంది తెరమరుగయ్యారు. అధికారంలో తిష్ఠ వేసుకు కూర్చున్న రాజకీయాలను లాభసాటి వ్యాపారంగా మార్చుకున్న వారి కొడుకులు, కూతుళ్ళు రాజకీయాల్లో ప్రధాన పాత్రధారులు అయ్యారు.




రాజకీయాల్లో నిజాయితీ పొసగదు అని గ్రహించిన కొంత మంది రాజకీయవాదులు ఓటర్లను డబ్బు, మద్యంతో ప్రలోభపెట్టడం మొదలు పెట్టారు. ఆ తర్వాత తీవ్రంగా పోటీపడే వారూ అదే దారి అనుసరించారు. భారీ ఎత్తున డబ్బు ఖర్చు చేసినా విజయం సమకూరలేదు. అయితే డబ్బు ఖర్చు పెట్టికపోతే అపజయం ఖాయంగా మారింది. రాజకీయాల్లో ప్రవేశించడానికి ధనబలం ప్రధానం అయిపోయింది. అవినీతి వ్యవస్థకు ఆధారం అయింది. అవసరంగా మొదలైన అవినీతి అవకాశంగా మారి సహజ వనరులు, కాంట్రాక్టులు, బదిలీలు, లైసెన్సులు, పర్మిట్లు అన్నీ స్వలాభానికి మారాలయ్యాయి. అన్ని రాజకీయ పార్టీలూ ఎన్నికల్లో పెద్ద ఎత్తున డబ్బు గుమ్మరించడంతో ఓట్లు సంపాదించడానికి మరింత డబ్బు అవసరం అయింది. తీవ్రమైన ప్రజాకర్షక విధానాలు, తాయిలాలు ఎన్నికల అంబుల పొదిలో ప్రధానం అయిపోయాయి. విద్య, ఆరోగ్య పరిరక్షణ, నైపుణ్యాలు, ఉద్యోగాల గురించి పట్టించుకోవడం మానేసి పేదలకు స్వల్ప కాలికంగా ఉపయోగపడే ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్తు, కలర్‌టీవీలు, సైకిళ్లు మొదలైన ఉపశమనం కలిగించే సదుపాయాలు కల్పించడం మొదలు పెట్టారు. అన్ని పార్టీలు తాయిలాలే విజయం చేకూర్చగలుగుతాయన్న నిర్ధారణకు

వచ్చాయి. రాజకీయ ఎత్తులు జిత్తులకు భారతీయ సమాజంలోని కులం, మతం, ప్రాంతీయ విభేదాలు బాగా ఉపకరించాయి. చీలకలు పీలికలు అయిపోయి, భిన్నత్వంతో కూడిన సమాజంలో ఒక వర్గాన్ని మరో వర్గంపైకి ఉసి గొల్పడానికి ఆదినుంచీ ఉన్న ఈ తారతమ్యాలు బాగా ఉపకరించాయి. పోషణ, ఉన్నత విద్య, ఉద్యోగాలు, రాజకీయ పదవులకు తీవ్రమైన పోటీ ఉంటుంది. కనుక వాటిని వైరుధ్యాలు, అసూయాద్వేషాలు రెచ్చగొట్టి దీర్ఘకాలికంగా ఓటు బ్యాంకులు ఏర్పరచుకోవడం సాధ్యం అయింది. ఓట్లు కొనుక్కోవడం, తాయిలాలు, మొదటి నుంచి ఉన్న తారతమ్యాలను ఉపయోగించుకోవడం అన్న మూడు అంశాలు ఇప్పుడు ఎన్నికల రాజకీయాలకు ప్రధాన ఆధారంగా మారిపోయాయి.

1947 నుంచి మూడు దశల రాజకీయాలను గమనించవచ్చు. మొదటిదశ 91947-67)తో జాతి నిర్మాణం, కాంగ్రెస్ ఆధిపత్యం ప్రధానంగా కనిపిస్తుంది. రెండవ దశ (1967-89) కాంగ్రెస్ గుత్తాధిపత్యానికి సవాళ్లు, ప్రత్యామ్నాయాలు గమనించవచ్చు. మూడవ దశ (1989-2000)లో అన్ని రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ అధికారం కోసం తీవ్రమైన పోటీ నెలకొన్నది. ఇప్పుడు మనం నాల్గవ దశలోకి ప్రవేశిస్తున్నాం. ఆగ్రహం, నిరుత్సాహం, రాజకీయాలంటే ఈసడింపు, నిర్వేదం, సువ్యవస్థితమైన రాజకీయ పార్టీలను నిరాకరించడం, విభేదాలు, మొదటి నుంచి కొనసాగుతున్న వ్యత్యాసాలు, విచ్చలవిడి అవినీతి, సవాళ్లను ఎదుర్కొనడంలో అంతకంతకు పెరిగిపోతున్న అసమర్ధత, ప్రజలతోను నిజాయితీతో సంప్రదించలేకపోవడం, శక్తి ఉడిగిపోవడం, అడ్డూ ఆపూ లేని జనాకర్షన విధానాలు ఈ నాల్గవదశ ప్రధాన లక్షణాలు.

మరి ఇప్పుడు మన గమ్యం ఏమిటి? భారతరాజకీయాలు దిగజారి అరాచకానికి దారి తీస్తాయా? రాజకీయాలు విఫలం

| State | పెద్ద రాష్ట్రాలలో కాంగ్రెస్‌కి తగ్గిపోతున్న ఓట్లశాతం | | | | | | | | Avg. vote share in state elections since 1989 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| Uttar Pradesh | 1989 | 1991 | 1993 | 1996 | 2002 | 2004 | 2007 | 2012 | 13.7% |
| | 27.9% | 17.3% | 15.1% | 8.4% | 9.0% | 12.0% | 8.6% | 11.6% | |
| Maharashtra | 1990 | 1995 | 1999 | 2004 | 2009 | | | | 27.7% |
| | 38.2% | 31.0% | 27.2% | 21.1% | 21.0% | | | | |
| West Bengal | 1987 | 1991 | 1996 | 2001 | 2006 | 2011 | | | 24.7% |
| | 41.8% | 35.1% | 39.5% | 8.0% | 14.7% | 10.68% | | | |
| Bihar | 1990 | 1995 | 2000 | 2005 | 2010 | | | | 13.1% |
| | 24.8% | 16.3% | 11.1% | 5.0% | 8.4% | | | | |
| Tamil Nadu | 1989 | 1991 | 1996 | 2001 | 2006 | 2011 | | | 10.1% |
| | 19.8% | 15.2% | 5.6% | 2.5% | 8.4% | 9.3% | | | |
| Karnataka | 1989 | 1994 | 1999 | 2004 | 2009 | | | | 36.3% |
| | 43.8% | 27.0% | 40.8% | 35.3% | 34.6% | | | | |

| State | పెద్ద రాష్ట్రాలలో బిజెపికి తగ్గిపోతున్న ఓట్లశాతం | | | | | | | Avg. vote share in state elections since 1989 |
|---|---|---|---|---|---|---|---|---|
| Uttar Pradesh | 1989 | 1991 | 1993 | 1996 | 2002 | 2007 | 2012 | 23.0% |
| | 11.7% | 31.5% | 33.3% | 32.5% | 20.1% | 17.0% | 15% | |
| Maharashtra | 1990 | 1995 | 1999 | 2004 | 2009 | | | 13.1% |
| | 10.7% | 12.8% | 14.5 % | 13.7% | 14.0% | | | |
| West Bengal | 1987 | 1991 | 1996 | 2001 | 2006 | 2011 | | 5.0% |
| | 0.5% | 11.3% | 6.5% | 5.2% | 1.9% | 4.8% | | |
| Bihar | 1990 | 1995 | 2000 | 2005 | 2010 | | | 14.3% |
| | 11.6% | 13.0% | 14.6% | 15.7% | 16.5% | | | |
| Tamil Nadu | 1989 | 1991 | 1996 | 2001 | 2006 | 2011 | | 1.6% |
| | 0.4% | 1.7% | 1.8% | 3.2% | 2.0% | 0.4% | | |
| Karnataka | 1989 | 1994 | 1999 | 2004 | 2009 | | | 17.5% |
| | 4.1% | 17.0% | 20.7% | 28.3% | 33.9% | | | |

అయినందు వల్ల మన ఆర్థిక వ్యవస్థ కునారిల్లి పోతుందా? భారత్ భారీ ఆర్థిక వ్యవస్థగా మారడానికి బదులు ఏదోలే అన్నట్టుగా మిగిపోతుందా? భావితరం కూడా అవసరమైన పేదరికం, బాధలు, కష్టాల్లో మునిగిపోతుందా? ఈ రాజకీయ రొంపినుంచి బయట పడే మార్గం ఉందా? ఈ ప్రశ్నలు ప్రస్తుతం సహజంగానే తలెత్తుతాయి.

దీర్ఘకాలికంగా కొనసాగుతున్న రాజకీయ సంక్షోభ పరిష్కారానికి సాధారణమైన చిట్కాలు ఉండవు. దగ్గరి దారులు కుదరవు. అన్ని సమాజాలకూ ఒకేలా వర్తించే పరిష్కారాలు ఉండవు. ఒకనిర్దిష్ట పరిస్థితికి ఉపకరించే అంశాలు మరో రకమైన పరిస్థితుల్లో వర్తించవు. ఒక నిర్థిష్ట సందర్భంలో మార్పుకు దోహదం చేసే అంశాలు ఏమిటో గుర్తించ గలిగితే సత్వరం పరిస్థితిని సరిదిద్దడం సాధ్యం అవుతుంది.




మనం అమలు చేస్తున్న మొదట గీత దాటినవాడే విజేత అన్న వ్యవస్థలో ప్రతినియోజక వర్గంలో నామమాత్రపు ఓట్లకు విజయంలో ప్రాధాన్యం ఉండడం వల్లే సుడిగుండంలో కూరుకుపోతున్నాం. మనం అనుసరిస్తున్న వ్యవస్థలో ఇతర అభ్యర్థులకన్నా ఎక్కువ ఓట్లు సంపాదించే అభ్యర్థి ప్రతి నియోజక వర్గంలో విజయం సాధిస్తున్నాడు. ఇలాంటి వ్యవస్థలో అధికార పార్టీకి అనువైన మెజారిటీ దక్కే అవకాశం ఉంటుంది. బ్రిటన్‌లోనూ, మునుపు బ్రిటన్ వలస దేశాలుగా ఉన్న అమెరికా, భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్, కెనడా వంటి దేశాలలో మాత్రమే ఈ వ్యవస్థ అమలులో ఉంది. అమెరికా, ఫిలిప్పీన్స్ దేశాలలో అధ్యక్ష తరహా పాలన ఉంది. పాకిస్తాన్‌లో దేశాధ్యక్షుడికి, మంత్రివర్గానికి మధ్య అధికారాల విభజన ఉంది. అక్కడ సైన్యం ఆధిపత్యం వహిస్తూ ఉంటుంది. ఇతర స్థాయిల్లో అంటే స్థానిక ప్రభుత్వాలు, స్కాట్‌లాండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్, యూరప్ పార్లమెంట్, లండన్ నగరంలో బ్రిటన్‌లో భిన్నమైన వ్యవస్థలు అమలులో ఉన్నాయి. హౌజ్ ఆఫ్ కామన్స్‌లో మాత్రమే మొదట గీత దాటిన వాడే విజేత అన్న వ్యవస్థ అమలులో ఉంది.

మొదట గీత దాటిన వాడే విజేత అన్న వ్యవస్థ బ్రిటన్‌లో బాగానే పనిచేస్తోంది. అక్కడి ఓటర్లు విద్యావంతులు విషయ పరిజ్ఞానం ఉన్న వారు అక్కడ ప్రజా జీవనంలో చర్చలు వివేకవంతంగా ఉంటాయి. విధానాలు, సమస్యల మీద దృష్టి కేంద్రీకరిస్తారు. ఓట్లు కొనే పద్ధతి లేదు. అత్యంత ప్రతిభావంతులు రాజకీయాల్లోకి ఆకర్షితులవుతారు. పార్టీలు ప్రత్యామ్నాయ విధానాలను ప్రతిపాదిస్తాయి. కొత్త నాయకత్వం, కొత్త భావాలు నిరంతరం వస్తూనే ఉంటాయి. అలాంటి దేశంలో ఎన్నికల వ్యవస్థను మార్చాల్సిన అవసరం ఉండదు.

ప్రస్తుతం భారత్‌లో ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే వారే గెలిచినట్లు అన్న విధానం ప్రకారం భిన్నమైన పరిణామాలు వస్తున్నాయి. ఈ విధానంలో అభ్యర్థికి వచ్చిన మొత్తం ఓట్లకుగానీ, పార్టీకి వచ్చిన మొత్తం ఓట్లకు గానీ ఎలాంటి ప్రాధాన్యత లేదు. కావాల్సిందల్లా ప్రత్యర్థికన్నా కనీసం ఒక్క ఓటైనా అధికంగా సంపాదించడం, ఒక్క ఓటు ఎక్కువ అంటే విజయమే. ఒక్క ఓటు తక్కువ అంటే అపజయమే. ఈ విధానంలో రెండో బహుమతి లేదు. అందువల్ల అభ్యర్థి విజయం సాధించాలంటే నామమాత్రపు ఓట్లు రాబట్టడానికి ఓటర్లను ఆకట్టుకోవాలి. అవినీతి అపారంగా ఉన్న పేద దేశంలో నామమాత్రపు ఓటర్లను ఆకట్టుకోవడానికి ఓట్లు కొనక తప్పదు. ఎక్కువ ఓట్లు సాధించే వారే విజేత అన్న విధానంలో ఓటర్లు చాలా అరుదుగానే ఉత్తమ అభ్యర్థిని ఎన్నుకుంటారు. ఓటర్లు తమ అంచనాలో కనిష్ఠ అవకాశం అన్న భయం ఉంటుంది. కనక రెండవ నాసిరకం పార్టీని ఎన్నుకుంటారు. మెరుగైన అభ్యర్థులు, పార్టీలు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా ఓటర్లు తమ ఓటు వృథా కాకూడదనుకుంటారు. ఎవరు ఎక్కువ ఓట్లు సాధిస్తే వారే విజేత అన్న విధానంలో ఇద్దరు ప్రధానమైన అభ్యర్థులకు రెండు ప్రధాన పార్టీలకు మాత్రమే ప్రాధాన్యం ఉంటుంది. అందువల్ల అందరూ నామమాత్రపు ఓట్లను రాబట్టడానికి ప్రయత్నం చేస్తారు. ఎవరు గెలిచిన వారు అదే పద్ధతి అనుసరిస్తారు. ఎన్నికల తర్వాత అందుకే మౌలికమైన మార్పు ఏమీ ఉండదు. డబ్బు ప్రలోభానికి లొంగని చాలా

మంది ఓటర్లు ఎన్నికలకు దూరంగా ఉంటారు. ఎవరు ఎక్కువ ఓట్లు సాధిస్తే వారే విజేత అన్న విధానంలో సాధారణంగా ఓటింగ్ శాతం దామాషా పద్ధతి కన్నా 10-15 శాతం తక్కువ ఉంటుంది. అభ్యర్థులు ఓట్లు కొనడం గనక మానేస్తే చాలా నియోజక వర్గాలలో ఓట్ల శాతం 60 కాకుండా 40 శాతం మాత్రమే ఉంటుంది.




నేడు దేశంలో ఉన్న పరిస్థితులో ఎవరు ఎక్కువ ఓట్లు సాధిస్తే వారే విజేత అన్న విధానంలో రాజకీయ పార్టీలు అత్యంత ఉత్తమ అభ్యర్థులను పోటీ చేయించారు. ఏదో రకంగా నామమాత్రపు ఓట్లను రాబట్టగలిగే అభ్యర్థులను మాత్రమే పోటీ చేయిస్తారు. ఓట్లు కొనడం కోసం అపారంగా డబ్బు ఖర్చు పెట్టగలిగే వారు (కొన్ని రాష్ట్రాలలో ఒక్కో ఎం.ఎల్.ఏ రూ॥5 నుంచి 10 కోట్ల దాకా ఖర్చు పెడతున్నారు. లేదా ఆ నియోజక వర్గంలో ఆధిపత్యంలో ఉన్న కూలానికి నాయకుడిగా ఎదిగిన వారు, లేదా కండ చూపించ గలిగిన నేరస్థులు, డబ్బు, కులబలం చూపించ గలిగిన వారు అన్ని రాజకీయ పార్టీలకు కూడా అధికారం కోసం పోటీ పడేప్పుడు మెరుగైన అవకాశాలు ఉన్న అభ్యర్థులుగా కనిపిస్తారు. పరిస్థితులను చక్క దిద్దాలన్న తీవ్రమైన సంకల్పం ఉన్న నాయకులు కూడా అధికారం, పలుకుబడి సంపాదించాలంటే అలాంటి అభ్యర్థులనే ఎంపిక చేయక తప్పదు. రాజకీయాలో విజయం, మార్పుకు అవకాశాలను పునర్నిర్వచించగలమా? మన నాయకులను ఎన్నుకోవడానికి భిన్నమైన పద్ధతి అనుసరిస్తే పరిస్థితి మారుతుందా? ఏ ఎన్నికల వ్యవస్థా సంపూర్ణంగా లోపరహితమైంది కాదు. నిర్దిష్టమైన సందర్భంలో ఆచరణాత్మకమైన, ఆమోదయోగ్యమైన సమాధానాల కోసం అన్వేషించాలి. రాజకీయ నాయకులను ఈసడిస్తూ ప్రజా జీవనానికి దూరంగా ఉండడంకన్నా ఎన్నికల వ్యవస్థమీద దృష్టి కేంద్రీకరించడం మంచిది.




మనం ఓట్లు కొనడం అనవసరం అయ్యే నిజాయితీతో కూడిన రాజకీయాలు మనగలిగే, రాగద్వేషాలకన్నా విధానాలు, ఆలోచనలకు ప్రాధాన్యం ఉండే, నిజాయితీపరులు, ప్రయోజనకరంగా ఉండే పౌరులు ఎన్నిక కాగలిగే, విష వలయంలో చిన్న చిన్న రాజకీయాలను, అవినీతిని అంతమొందించగలిగే చట్టాన్ని రూపొందించ గలగాలి. ఒక పార్టీకి రాష్ట్రాల వారిగా అది సంపాదించగలిగే ఓట్లను బట్టి చట్టసభలో సీట్లు వచ్చే వ్యవస్థను అనుసరించ గలిగితే మన రాజకీయాలలో, ఫలితాలలో సమూలమైన మార్పులు సాధ్యం అవుతాయి.

అలాంటి దామాషా పద్ధతి ఎన్నికల వ్యవస్థలో ఒక నియోజక వర్గంలో సీట్లు సంపాదించడానికి నామమాత్రపు ఓట్లను సంపాదించాల్సిన అవసరం ఉండదు. ప్రతి రాజకీయ పార్టీ ఒక్కో రాష్ట్రంలో సంపాదించగలిగే ఓట్లనుబట్టి లోక్‌సభలో, శాసనసభలో ఆ దామాషా ప్రకారం సీట్లు సంపాదించ గలుగుతుంది. పార్టీ ప్రతిష్ఠను ఇనుమడించే రీతిలో మరి కొన్ని ఓట్లను ఒక నియోజక వర్గంలో కొనడానికి అంత ప్రాధానం ఉండదు కనక ఓట్లు కొనడం అనవసరం అవుతుంది. రాజకీయ పార్టీలు ప్రజా జీవనాన్ని సుసంపన్నం చేసి ఎన్నికల ద్వారా సమకూరే ప్రయోజనాలను పెంపొందించ గలిగే అర్హులైన, ఉదాత్తులైన అభ్యర్థులనే పోటీకి దింపగలుగుతాయి.

ఇప్పుడైతే అలాంటి వారిని రాజ్యసభకు మాత్రమే నామినేట్ చేయగలం, ఎన్నికలో నిలదొక్కుకోవడానికి రాజకీయ పార్టీలు అపవిత్రమైన రాజీలూ కుదుర్చుకోవాల్సిన అవసరం ఉండదు. తమదృక్పథం, విధానాల ఆధారంగా పార్టీలు నిజాయితీగా ఓట్లు అభ్యర్థించవచ్చు, అవినీతి పరులు, నిర్వేదంలో కూరుకుపోయిన రాజకీయ నాయకుల స్థానంలో నిజాయితీ పరులు, సమర్థులు అయిన నాయకులు వస్తారు. వారికి సమాజంపై విశాలమైన దృక్పథం ఉంటుంది. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న నాయకుల వంటి నాయకులు యువతరాల నుంచి వచ్చి నవ భారతాన్ని నమ్మించగలుగుతారు. నిర్వేదానికి, నిరాశకు గురైన పౌరులు అనేక మంది పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఎన్నికల్లో పాల్గొనగలుగుతారు. ప్రజాస్వామిక పునరుజ్జీవనం సాధ్యం అవుతుంది.




దీనికి తోడు మనం స్థానిక ప్రభుత్వాలకు నిజంగా అధికారాలు, వనరులు బదలాయించి, పటిష్ఠమైన మూడవ అంతరపు ఫెడరల్ వ్యవస్థను రూపొందిచగలిగితే మన ప్రజాస్వామ్యం పరిణతి చెందుతుంది. తమ ఓటుకు ప్రజాశ్రేయస్సుకు మధ్య ఉన్న లంకెను ప్రజలు గుర్తించగలుగుతారు. ఎన్నికైన వ్యక్తి వాస్తవంగా భిన్నమైన రీతిలో వ్యవహరించడం మొదలు పెడతాడు. మరింత దాపరికం లేని పద్ధతి ఉంటుంది. కనక పన్నులు, వనరులు ఎలా వినియోగిస్తున్నారో స్పష్టంగా కనిపిస్తూ ఉంటుంది. సేవలు మెరుగు పడేలా ప్రజలు చూడగలుగుతారు. అధికారం జవాబుదారీతనంతో ముడిపడి ఉంటుంది. పనిచేయక పోవడానికి సాకులు చేప్పే అవకాశం ఉండదు. సాధించి చూపించగలిగే వారికి మాత్రమే అధికారం దక్కుతుంది.

**ఎఫ్‌పిటిపి Vs దామాషా పద్ధతి : ఏది మెరుగు? ఎవరు ఎక్కువ ఓట్లు సాదిస్తే వారే విజేతలు అన్న విధానాన్ని ఏ దేశాలు అనుసరిస్తున్నాయి?**

అమెరికా, యుకె, కెనడా, భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఫిలిప్పీన్, మలానా, .జాంబియా.

**ఎఫ్‌పిటిపి విధానంలో ఉన్న లోపం ఏమిటి?**

ప్రజలకు ఎంపిక చేసుకోవడానికి రెండే మార్గాలు (రెండు పార్టీలు, లేదా ఇద్దరు అభ్యర్థులు) ఉంటే ఈ విధానం ప్రజాభీష్టాన్ని ప్రతిబింబించగలుగుతుంది. కానీ ఎంపిక చేసుకోవడానికి అనేక మార్గాలు ఉన్నప్పుడు ఫలితాలు గందరగోళంగా, అవకతవకగా ఉంటాయి. ఎన్నికైన చట్టసభకు పూర్తి ప్రాతినిధ్య స్వభావం ఉండదు.

**ఎఫ్‌పిటిపి అంటే మైనారిటీ ప్రభుత్వాలు ఏర్పడతాయా?**

2004, 2009 ఎన్నికల్లోనూ యుపిఎ 40 శాతం కన్నా తక్కువ ఓట్లు సంపాదించింది. మరో రకంగా చెప్పాలంటే అత్యధిక సంఖ్యాక ఓటర్లు– 60 శాతం కన్నా ఎక్కువ మంది యుపిఎకు అనుకూలంగా లేరు. కాని ఎఫ్‌పిటిపి పద్ధతి వల్ల యుపిఎ మెజారిటీస్థానాలు సంపాదించగలిగింది.




**ఎఫ్‌పిటిపి విధానంలో ఓట్ల వాటాకు సీట్లకు ఉన్న సంబంధం ఏమిటి?**

ఓట్ల వాటాలో చిన్న పాటి మార్పు జరిగితే ఒక పార్టీ సాధించగలిగే ఓట్లు పొంతన లేని పద్ధతిలో అమాంతం పెరగవచ్చు. లేదా తగ్గి పోవచ్చు. ఉదాహరణకు ఉత్తర ప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ 25.43 శాతం ఓట్లు,




2012 శాసనసభ ఎన్నికలలో 29.15 శాతం ఓట్లు సంపాదించింది. అంటే ఆ పార్టీ ఓట్లు 3.72 శాతం పెరిగాయి. కాని ఆ పార్టీ అదనంగా 127 స్థానాలు సంపాదించగలిగింది. అంటే ఆ పార్టీ స్థానాలు 131 శాతం పెరిగాయి. ఈ సారి కాంగ్రెస్ ఓట్ల శాతం కూడా 3.02 శాతం పెరిగింది. కాని ఆ పార్టీకి ఆరు సీట్లు మాత్రమే పెరిగాయి.

**ఏ దేశాలు దామాషా పద్ధతిని అనుసరిస్తున్నాయి?**

అత్యధిక దేశాలు ఈ పద్ధతే అనుసరిస్తున్నాయి. జర్మనీ ఫ్రాన్స్, ఆసియా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, బ్రెజిల్, రష్యాతో పాటు చాలా దేశాలు వివిధ తేడాలతో దామాషా పద్ధతినే అనుసరిస్తున్నాయి. మరి కొన్ని దేశాలు దామాషా పద్ధతిని, ఎఫ్‌పిటిపిని కలిపి అమలు చేస్తున్నాయి.

**దామాషా పద్ధతి ఎందుకని మరింత మెరుగైంది?**

దామాషా పద్ధతి మెరుగైంది, ఎక్కువ ప్రాతినిధ్య స్వభావం కలిగింది కావడంతో పాటు ఈ విధానం ఎన్నికల వ్యయాన్ని తగ్గిస్తుంది. ధనబలాన్ని, కండబలాన్ని ఉపయోగించే అవకాశాన్ని కొంత తగ్గిస్తుంది. ఉప ఎన్నికలను కూడా నివారించవచ్చు.

**మరి భారత రాజకీయ పార్టీలు దామాషా పద్ధతిని ఎందుకు వ్యతిరేకిస్తున్నాయి?**

దామాషా పద్ధతివల్ల పార్లమెంట్‌లో తమ బలం తగ్గుతుందని, తద్వారా రాజకీయ పలుకుబడి తగ్గుతుందని ప్రాంతీయ పార్టీలు భయపడుతున్నాయి. ఈ వ్యవస్థ సంక్లిష్టమైందనీ, అస్థిరతకు దారి తీస్తుందని జాతీయ పార్టీలు భావిస్తున్నాయి.

**రాజ్యాంగం దామాషా పద్ధతికి అనుమతిస్తుందా?**

ఎవరు ఎక్కువ ఓట్లు సాధిస్తే వారే విజేతలు అన్న విధానాన్ని అనుసరించాలని మన రాజ్యాంగంలో ఎక్కడా నిర్దేశించ లేదు. చేయవలసిందల్లా ప్రజా ప్రాతినిధ్య చట్టంలో దానికి అనుగుణమైన సరవరణ మాత్రమే, రాజ్యాంగం నిర్దేశించేదల్లా ప్రభుత్వం ఉమ్మడిగా పార్లమెంట్‌కు జవాబు దారీగా ఉండాలనీ, లోక్‌సభ అభ్యర్థులను ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకోవాలని మాత్రమే.

**సిపిఎం 20వ మహాసభ ఆమోదించిన రాజకీయ తీర్మానం** (2012 ఏప్రిల్ 4-9 మధ్య కోజీకోడ్‌లో జరిగిన 20వ మహాసభలో ఆమోదించింది)

2.81 ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించడానికీ, రాజకీయ అవినీతిని అరికట్టడానికి ఎన్నికల సంస్థలు తప్పనిసరి ఎన్నికల్లో ధన బలాన్ని, అక్రమార్జనను వినియోగించకుండా ఉండానికి ఎన్నికల నియమాలలో కఠినమైన నిబంధనలు చేర్చాలి. ఎన్నికల ప్రచారంలో వస్తు రూపేణా ఎన్నికల సామాగ్రి సరఫరాకు ప్రభుత్వ నిధులు వెచ్చించే విధానాన్ని ప్రవేశపెట్టాలి. డబ్బిచ్చి వార్తలు వేయించుకునే పద్ధతిని ఎన్నికల అక్రమంగా ప్రకటించడానికి చట్టాన్ని సవరించాలి. ఎన్నికలలో ధనబలాన్ని, కండబలాన్ని నివారించడానికి దామాషా పద్ధతిని ప్రవేశపెట్టాలి. దీనితో పాటు పాక్షిక జాబిత పద్ధతి అనుసరించాలి. పాక్షిక జాబితా పద్ధతి అంటే 50 శాతం స్థానాలకు రాజకీయ పార్టీలు తాము సాధించిన ఓట్లకు అనుగుణంగా అభ్యర్థులను భర్తీ చేస్తాయి. మిగత 50 శాతం మందిని ప్రాదేశిక నియోజక వర్గాల ద్వారా ఎన్నుకోవాలి. సిపిఎం, వామపక్షాలు ఎన్నికల సంస్కరణలను రాజకీయ ఎజెండాలో ప్రధానాంశం చేయాలి.

**సిపిఐ పార్టీ కార్యక్రమం (2012)**

9.6 ఇప్పుడున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో భూర్జువాపాలన వల్ల పరిమితులు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం పార్లమెంట్ 'కోటీశ్వరుల క్లబ్బు'గా మారిపోయింది. 60% కన్నా ఎక్కువ మంది సభ్యులు కోటీశ్వరులే పెట్టుబడిదారీ అభివృద్ధి విధానం వల్ల ఈ సంఖ్య మరింత పెరిగిపోతుంది. ధనబలం, కండబలం విపరీతంగా పెరిగిపోయినందువల్ల సామాన్య ప్రజల, పేదల అసలైన ప్రతినిధులు ఎన్నిక కావడం అసాధ్యంగా మారింది. అందువల్ల పార్లమెంట్ స్వభావాన్ని, లక్షణాన్ని మార్చగలిగే మౌలిక ఎన్నికల సంస్కరణల అవసరం ఉంటే, ఇప్పుడున్న ఎఫ్‌పిటిపి విధానం స్థానంలో దామాషా పద్ధతిని ప్రవేశ పెట్టాలని పార్టీ కోరుతుంది. ఎప్‌సిటిపి విధానంలో ధన బలం, కండబలం రాజ్యం ఏలుతున్నాయి. మైనారిటీ ఓట్లు మాత్రమే సంపాదించిన రాజకీయ పార్టీలు మెజారిటీ స్థానాలు సంపాదించి అధికారం సాధిస్తున్నాయి. దామాషా పద్ధతిలో రిజర్వేషన్లతో పాటు అభ్యర్థిని వెనక్కు పిలిపించే సదుపాయాన్ని కూడా చేర్చాలి. ◆

## ఎన్నికల వ్యవస్థలో అరకొర మార్పులు - చిల్లర సంస్కరణల కంటే

# దామాషా పద్ధతి ఎన్నికలే మేలు

- డి.వి.వి.యస్. వర్మ

బలమైన లోక్‌పాల్ కోసం దేశంలో సాగిన చర్చ ఇప్పుడు ఎన్నికల సంస్కరణల మీద చర్చలు దారితీయడం ఒక మంచి పరిణామం. అవినీతికి వ్యతిరేకంగా దేశంలో దశాబ్దాల తరబడి ఉద్యమాలు సాగుతున్నాయి. ఈ ఉద్యమాలు నిర్వహిస్తున్న వివిధ స్రవంతులు ప్రజాచైతన్యాన్ని పెంచుతూవచ్చాయి. ఇటీవల ఈ అవినీతి వ్యతిరేక ఉద్యమం ఒక కొత్త దశకు చేరింది. అవినీతికి అడ్డుకట్ట వేసే బలమైన లోక్‌పాల్ చుట్టూ ఈ ప్రజాభిప్రాయం సమీకృతం అయింది. అన్నాహజరే దీక్ష దీని వ్యక్తీకరణ సాధన అయింది.




దేశంలో అవినీతి నిరోధానికి బలమైన చట్టం అవసరం. కాని అదొక్కటే సరిపోదు. కేవలం చట్టాలు మాత్రమే వ్యవస్థని పూర్తిగా చక్కదిద్దలేవు. దొంగల్ని శిక్షించడానికి చట్టాలు అవసరం. అయితే దొంగల్ని సృష్టిస్తున్న సామాజిక, ఆర్థిక వ్యవస్థల్ని సంస్కరించకపోతే దొంగలు పుట్టుకొస్తూనే వుంటారు. దొరికినవాళ్లే దొంగలుగా శిక్షార్హులవుతారు. అవినీతి కూడా ఇలాంటిదే.

మన ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమైన ఎన్నికల వ్యవస్థ అవినీతి మీద మనుగడ సాగిస్తున్నది. దానిని పెంచి పోషిస్తున్నది. మన రాజకీయం ఇంతగా కుళ్లిపోవడానికి, ఇంతగా డబ్బు చుట్టూ తిరగడానికి, ఇంతగా అవినీతిమయం కావడానికి ఈ ఎన్నికల వ్యవస్థే ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. మన రాజకీయ సంస్థలు ఈ ఎన్నికల వ్యవస్థని సంస్కరించకపోగా దానిలో భాగస్వామిగా మారాయి. ఎన్నికల్లో గెలుపుకోసం కోట్లు ఖర్చుపెట్టడం అధికారంలోకి రాగానే కోట్లు దండుకునేందుకు ద్వారాలు తెరవడం అలవాటు చేసుకున్నాయి. ఈ ఎన్నికల వ్యవస్థ వికృతరూపాన్ని దీన్ని అనుసరిస్తున్న పార్టీల విశృంఖల అవినీతిని ఇప్పుడు మనం స్పష్టంగా చూస్తున్నాం. అందుచేత అవినీతి మీద జరిపే పోరాటాన్ని మరో దశకు తీసుకువెళ్లాలి. రాజకీయ అవినీతికి జన్మస్థానంగా వున్న ఎన్నికల వ్యవస్థని మార్చడానికి, అవినీతిమయమైన రాజకీయ వ్యవస్థల ప్రక్షాళనకీ ఉద్యమాన్ని నడిపించాలి.

ప్రపంచంలో ప్రధానంగా రెండు తరహాల ఎన్నికల వ్యవస్థలు వున్నాయి. ఒకటి ఫస్ట్ పాస్ ది పోస్టు (FPTP) పద్ధతి. ఇక్కడ నియోజకవర్గం ప్రాతిపదికగా వుంటుంది. గెలుపు ఓటములు నియోజకవర్గంలోనే తేలిపోతాయి. పోటీ చేసే అభ్యర్థులలో ఎవరికి ఒక ఓటు ఆధిక్యత వస్తే వారు గెల్చినట్లు మిగిలిన వారు ఓడినట్లు. ఓడిన వారికి వచ్చిన ఓట్లు అక్కడే మురిగిపోతాయి. మనదేశంలో అటు పార్లమెంటుకీ ఇటు అసెంబ్లీకి మనం అనుసరిస్తున్న ఎన్నికల పద్ధతి ఇదే. ఈ పద్ధతిలో నియోజకవర్గంలో గెలుపు ముఖ్యం గనుక కేంద్రీకరణ అంతా నియోజకవర్గం మీద, అభ్యర్థుల మీద ఆధారపడి వుంటుంది. గెలుపును అందించే ఆ ఒక్క ఓటు పొందడం కోసం ధనబలం, కండబలం, కులబలం వగైరాలన్నింటినీ కేంద్రీకరించడం జరుగుతుంది. అందువల్లనే ఎన్నికల్లో కోట్లు గుమ్మరించడం తప్పనిసరి అయింది.

ఇక రెండవది దామాషా పద్ధతి ఎన్నిక. ఇందులో చాలా రకాలున్నాయి. చిన్న దేశాలు, తక్కువ జనాభా వున్న దేశాలలో పార్టీజాబితా పద్ధతి వుంది. ఈ పద్ధతిలో పార్టీలు తమ అభ్యర్థుల జాబితాలను ముందుగా ప్రకటించి, ఎన్నికల కమిషన్‌కు అందజేస్తాయి. ఎన్నికల్లో పార్టీలకే ప్రజలు ఓట్లు వేస్తారు. ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వస్తే ఆ దామాషాలో ఆ పార్టీకి సీట్లు వస్తాయి. పార్టీ ప్రకటించిన జాబితా వరుసక్రమంలో అభ్యర్థులు చట్టసభ సభ్యులవుతారు. ఈ పద్ధతిలో నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వుండదు.

మరో పద్ధతి నియోజక వర్గాలకు ప్రాతినిధ్యంతో కూడిన దామాషాపద్ధతి. దీనిలో ఒక చట్టసభలో ఉన్న స్థానాలను కొన్ని బ్లాకులుగా విభజించి దామాషా పద్ధతిలో ఎన్నికలు జరపడం. ఉదాహరణకి మన రాష్ట్రంలో 42 పార్లమెంటు స్థానాలు, 294 అసెంబ్లీస్థానాలు ఉన్నాయి. ప్రతి మూడు పార్లమెంటు

నియోజకవర్గాలను అంటే 21 అసెంబ్లీస్థానాలను ఒక బ్లాక్‌గా తీసుకుంటే 14 బ్లాకులు ఏర్పడతాయి. రాజకీయ పార్టీలు ఈ బ్లాకుల వారీగా అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తాయి. ఆ బ్లాకులో వచ్చిన ఓట్ల దామాషాలో ఆ పార్టీలు సీట్లు పొందుతాయి. ఈ పద్ధతిలో ఓట్ల దామాషాలో పార్టీలకు సీట్లు వస్తాయి. ప్రతి నియోజక వర్గానికి ఒక అభ్యర్థి ప్రతినిధ్యం కూడా ఉంటుంది.

మనం అనుసరిస్తున్న ఒక ఓటు మెజారిటీ ఎన్నికల వ్యవస్థ ధనరాజకీయానికి తద్వారా అవినీతికీ ద్వారాలు తెరవడమే కాకుండా ప్రజాస్వామ్య మౌలిక లక్ష్యాలకు హాని చేస్తుంది. ఈ మౌలిక లక్ష్యాల ఆధారంగా ఈ రెండు ఎన్నికల పద్ధతుల్ని ఇప్పుడు పరిశీలించుకుందాం....

## ప్రతి ఓటుకీ చట్టసభలో ప్రాతినిధ్యం....

మొదటిది: ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంలో పౌరులు వేసే ప్రతి ఓటుకీ చట్టసభలో ప్రాతినిధ్యం లభించాలి. అప్పుడే ఆ చట్టసభ ఓటర్ల అభిమతాన్ని ప్రతిబింబిస్తుంది. ఎన్నికల వ్యవస్థ దీనికి దోహదం చేసేదిగా వుండాలి. హరించేది కాకూడదు. ప్రస్తుతం ఒక్క ఓటు మెజారిటీ ఎన్నికల వ్యవస్థ దీనిని ఎలా హరిస్తున్నదీ గత అసెంబ్లీ ఎన్నికలనే ఉదాహరణగా తీసుకుందాం.

2009 ఎన్నికలలో రాష్ట్రంలో 5,78,92,259 మంది ఓటర్లకు గాను 4,20,58,446 మంది ఓటు వేశారు. అంటే రాష్ట్ర శాసన సభ వీరందరికీ ప్రాతినిధ్యం వహించేదిగా వుండాలి. కాని అసెంబ్లీలో గెలిచిన 294 మంది అభ్యర్థులకీ వచ్చిన ఓట్లు కేవలం 1,72,43,593 మాత్రమే. వేసిన ఓట్లలో కేవలం 40 శాతానికి మాత్రమే రాష్ట్ర శాసనసభ ప్రాతినిధ్యం వహిస్తున్నది. ఓటు వేసిన మిగిలిన 60శాతం ఓట్లు అంటే 2,48,14,853 మంది ఓట్లు వేసినా ప్రాతినిధ్యం లభించలేదు. ఇవి ఓడిన అభ్యర్థుల ఓట్లు. నియోజకవర్గం స్థాయిలోనే మురిగిపోయాయి. ఓటు వేసినా చట్టసభలో ప్రాతినిధ్యం లేనందువల్లనే చట్టసభలు రానురాను ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నాయి.

ఇదే దామాషా పద్ధతి ఎన్నికలలోనైతే పార్టీలకు వచ్చిన ఓట్లశాతం ఆధారంగా పార్టీలకు సీట్లు దక్కేవి. వేసిన ప్రతి ఓటుకీ ప్రాతినిధ్యం లభించేది. అప్పుడు చట్టసభలో ఈ పార్టీల బలాబలాలు వేరుగా వుండేవి.

## మంచి అభ్యర్థులకు అవకాశం

నియోజకవర్గాలలో మంచి అభ్యర్థుల్నిఎన్నుకోవాలన్న భావనలో ఎవరికీ భిన్నాభిప్రాయాలు వుండవు. ఎన్నికల వ్యవస్థ అలాంటి అవకాశాన్ని కల్పించాలి. ప్రస్తుత వ్యవస్థలో పార్టీలకు అభ్యర్థులు కీలకం. సమాజహితం కోరే అభ్యర్థి కంటే గెలుపు గుర్రాలే పార్టీలకి అవసరం. ఎన్నిఓట్లు వచ్చినా గెలవకపోతే పార్టీ నష్టపోతుంది. అందుచేత పార్టీలు ధనబలం, కండబలం, కులబలం అభ్యర్థులకే మొగ్గుచూపడం తప్పనిసరి అయింది.

దామాషా పద్ధతి ఎన్నికలలో అభ్యర్థుల కంటే పార్టీలకు వచ్చే ఓట్లే ప్రధానం అవుతాయి. అందుచేత అభ్యర్థుల ఎంపికలో పార్టీ ప్రతిష్ఠ ప్రధానమౌతుంది. దానికి తగిన అభ్యర్థులను పార్టీలు ఎంచుకొనే అవకాశం కలుగుతుంది.

## విధానాలపరంగా సంఘర్షణ

ఇక మూడవదీ చివరిదీ. ఒక్క ఓటు మెజారిటీ ఎన్నికల వ్యవస్థ పార్టీలలో సిద్ధాంత రాహిత్యానికి, విధానాల లేమికి, అభివృద్ధి వ్యూహాల శూన్యతకీ దారులు వేసింది. పార్టీలకు గెలిచే అభ్యర్థులు ప్రధానం కావడం, వారి స్థానిక స్థానబలిమి మీద ఆధారపడడంతో పార్టీల వ్యవస్థ బలహీనపడింది. పార్టీ, జెండా ఇప్పుడు అభ్యర్థులకు ఎన్నికల్లో ఒక సహాయ సాధనంగా మారింది. పార్టీల తెరచాటు వున్నప్పటికీ నియోజకవర్గ స్థాయిలో సమీకరణాల మధ్య సంఘర్షణగా అది పరిణమిస్తున్నది. స్థానిక గెలుపు ప్రధానం గనుక పార్టీలు దానిని ప్రోత్సహిస్తున్నాయి.

రాజకీయ సంఘర్షణ పార్టీల మధ్య, వాటి సిద్ధాంతాల మీద, విధానాల మీద అభివృద్ధి వ్యూహాలమీద జరగాలి. దామాషాపద్ధతి ఎన్నికలలో పార్టీకి వచ్చే ఓట్లే అంతిమంగా సీట్లను తెచ్చిపెడతాయి. అందుచేత పార్టీలకు విధానపరమైన సంఘర్షణ తప్పనిసరి అవుతుంది.

మొత్తంమీద ఏ ఎన్నికల వ్యవస్థా పరిపూర్ణంకాదని అందరూ అంగీకరిస్తారు. కాని ఒక్క ఓటు మెజారిటీ వ్యవస్థ కంటే దామాషా పద్ధతి మెరుగైనదీ ప్రజాస్వామ్య పరిపుష్టికి దోహదం చేసేది అని నిస్సందేహంగా చెప్పవచ్చును. అందుచేత ప్రస్తుత ఎన్నికల వ్యవస్థలో అరకొర మార్పుల మీద, చిల్లర సంస్కరణల మీద చర్చకు స్వస్తి చెప్పి కొత్త ఎన్నికల వ్యవస్థకోసం ఉద్యమించడం శ్రేయస్కరం. ◆

# రాష్ట్రాలలో కోరలు లేని లోకాయుక్తలు

లోక్‌పాల్ చట్టం ప్రస్తుతం లోక్‌సభ ఆమోదం పొంది రాజ్యసభ ఆమోదానికి ఎదురు చూస్తున్నది. అక్కడా ఆమోదం పొందినా అది కేంద్రం పరిధిలోని ప్రజాప్రతినిధులకు, అధికార బృందానికి మాత్రమే వర్తించేదిగా వుంటుంది. రాష్ట్రంలో అవినీతిపరుల ఆట కట్టించడానికి తగిన లోకాయుక్తలను ఎక్కడికక్కడే సాధించుకోవలసి వుంటుంది.

అన్నాహజారే బృందం ప్రకటించిన జనలోక్‌పాల్ బిల్లులో మొదట ఈ లోకాయుక్తల ప్రస్తావన లేదు.

లోక్‌సత్తా ఆధ్వర్యంలో ఢిల్లీలో (2011 మే 24) జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో దేశానికంతటికీ వర్తించే ఏకీకృతం చట్టం కావాలని ప్రతిపాదించింది. దేశానికి లోక్‌పాల్, రాష్ట్రాలకు లోకాయుక్త, జిల్లాలకు అంబుడ్స్‌మన్ వ్యవస్థలు వుండాలని డిమాండ్ చేసింది. ఆ తర్వాతనే అన్నా బృందం తమ జనలోక్‌పాల్‌లో దీనిని కూడా జతపర్చారు.

పార్లమెంటులో అన్ని రాజకీయ పార్టీలు దీనిని స్థూలంగా అంగీకరించాయి. కాని బిల్లు చర్చకు వచ్చేనాటికి ఇది రాష్ట్రాల హక్కుల్ని హరిస్తుందని ప్రధానంగా ప్రాంతీయ పార్టీలు వ్యతిరేకించడంతో లోక్‌సభలో ఆమోదం కోసం దీనిని బిల్లు నుండి తొలగించారు.

ఈ నేపథ్యంలో దేశానికంతటికీ వర్తించే లోక్‌పాల్ చట్టం వచ్చే అవకాశాలు లేకుండా పోయాయి. రాష్ట్రాలలో బలమైన లోకాయుక్తల ఏర్పాటు కోసం ఎక్కడికక్కడ ప్రజల్ని సమీకరించి సాధించుకోవాల్సి వుంది. అందువల్లనే లోక్‌సత్తా సురాజ్య ఉద్యమంలో బలమైన లోకాయుక్త ఏర్పాటును ఒక ప్రధాన డిమాండ్‌ను చేసింది.




రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో అవినీతిని, అధికార దుర్వినియోగాన్ని నివారించడానికి ప్రజాప్రతినిధులలో, అధికారులలో జవాబుదారీతనాన్ని పెంచడానికి లోకాయుక్తలు ఉద్దేశించబడ్డాయి. భారతదేశంలో 1966లో మొదటి పాలనా సంస్కరణల సంఘం ఇలాంటి వ్యవస్థ అవసరాన్ని నొక్కి చెప్పింది. ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడానికి, ప్రజాప్రతినిధులలో, పౌరసేవలలో అవినీతిని నిరోధించడానికి ఇలాంటి ప్రత్యేక వ్యవస్థలు అవసరమని భావించింది. జాతీయస్థాయిలో లోక్‌పాల్, రాష్ట్రాల స్థాయిలో లోకాయుక్త వ్యవస్థలను సిఫారసు చేసింది. ఈ సిఫారసుల ఆధారంగా దేశంలో ఈ వ్యవస్థల రూపకల్పనకు ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి.

### కేంద్రంలో లోక్‌పాల్

1968, 1971, 1977, 1985, 1989, 1996, 1998, 2001 కేంద్రంలో లోక్‌పాల్ ఏర్పాటుకు పార్లమెంటు ముందుకు బిల్లులు వచ్చాయి. కాని ఏదో ఒక కారణంతో అది మురుగిపోతూ వచ్చాయి. 2011లో పార్లమెంటులో ప్రవేశపెట్టిన లోక్‌పాల్ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొంది, రాజ్యసభలో చతికిలబడి అలాగే వుండిపోయింది.

### రాష్ట్రాలలో లోకాయుక్తలు

ప్రస్తుతం దేశంలో 19 రాష్ట్రాలలో లోకాయుక్త - ఉపలోకాయుక్త చట్టాలు, వ్యవస్థలు వున్నాయి. మహారాష్ట్ర (1971) బీహారు (1973) రాజస్థాన్ (1973) ఉత్తరప్రదేశ్ (1975) మధ్యప్రదేశ్ (1981) ఆంధ్రప్రదేశ్ (1983) హిమాచల్‌ప్రదేశ్ (1983) కర్నాటక (1985) అస్సాం (1986) గుజరాత్ (1986) కేరళ (1988) పంజాబ్ (1995) ఢిల్లీ (1996) హర్యానా (1996) లలో ఇలాంటి చట్టాలు, వ్యవస్థలు వచ్చాయి. దేశంలో మొట్టమొదటిగా ఒరిస్సాలో 1970లోనే ఈ వ్యవస్థ ఏర్పడినా 1993లో దానిని రద్దు చేశారు.

2011లో ఉత్తరాఖండ్‌లో దీనికి ఒక చట్టం చేసినా అది ఇంకా రాష్ట్రపతి ఆమోదం పొందనందున అమలులోకి రాలేదు.

### లోకాయుక్తల పనితీరు

దేశంలో మొత్తంమీద లోకాయుక్తల పనితీరు పూర్తిగా నిరాశాజనకంగా వుంది. రాష్ట్రాలలోని పాలకవర్గాలు ఈ

వ్యవస్థలను బలోపేతం చెయ్యడానికి బదులు నీరుగారుస్తూ వచ్చాయి. తమ అవినీతిని, పాలనలో అవినీతిని మరుగునపర్చడమే లక్ష్యంగా వీటికి అధికారాలు, నిధులు, సిబ్బంది లేకుండా చేశాయి. పశ్చిమబెంగాల్‌లో లోకాయుక్త ఆఫీసులో ఇద్దరే ఇద్దరు సిబ్బంది అదీ గ్రూపు డి స్థాయి ఉద్యోగులు మాత్రమే వున్నారు. గుజరాత్‌లో 2003 నుండి 2011 వరకు లోకాయుక్త లేకుండానే సాగిపోయింది. 2011లో గవర్నరు ఈ పదవిని నామినేషన్ ద్వారా భర్తీ చెయ్యడంతో ఆయనపై గుజరాత్ ప్రభుత్వం విరుచుకుపడింది. కోర్టు తీర్పు ఈ నియామకాన్ని సమర్థించింది.

దేశంలోనే కర్నాటకలో వున్న లోకాయుక్త చట్టం బలమైంది. దానికి అధికారాలు, సిబ్బందికి తగిన ఏర్పాట్లు వున్నాయి. ఈ చట్టం పరిధిలో ముఖ్యమంత్రి కూడా వున్నారు. ఈ లోకాయుక్త ముందు నలుగురు మాజీ ముఖ్యమంత్రుల కేసులు విచారణలో వున్నాయి. ఇక్కడ లోకయుక్తగా వున్న సంతోష్ హెగ్డే ఆ రాష్ట్రంలో జరిగిన గనుల కుంభకోణాన్ని వెలికితీశారు. 12 వేల కోట్ల విలువైన అక్రమ గనుల తవ్వకంలో సాక్ష్యాధారాలను ప్రకటించారు. అప్పటి ముఖ్యమంత్రి యడ్యూరప్ప ముఖ్యమంత్రి పదవిని కోల్పోయి 21 రోజులపాటు జైలులో వుండాల్సి వచ్చింది. సంతోష్ హెగ్డే పదవీవిరమణ తర్వాత 6,7 నెలలు గడిచినా అక్కడ ప్రస్తుతం లోకాయుక్త లేదు. ఒక లోకాయుక్తను నియమిస్తే ఆయనపై ఆరోపణలు రావడంతో వైదొలగారు. తగిన లోకాయుక్త కోసం వెదుకులాడే నెపంతో కాలయాపన సాగిపోతున్నది.

కేరళలో లోకాయుక్త పరిధిలో ముఖ్యమంత్రితో సహా అన్ని స్థాయిల రాజకీయ ప్రజా ప్రతినిధుల మీద, పాలనా వ్యవస్థలోని ఉద్యోగుల మీద అధికారాన్ని కలిగి వుంది. కాని దానికి తనంతట తాను చొరవ తీసుకుని విచారణ జరిపే అధికారం లేదు. దానికి స్వంత సిబ్బంది లేదు. రాష్ట్ర సచివాలయంలో భాగంగానే పనిచేస్తున్నది. అయినప్పటికీ అది యు.డి.ఎఫ్ మంత్రి కె.కె.రామచంద్రన్ మీద ఉచ్చు బిగించింది. ఆయన రాజీనామా చేయకతప్పలేదు.

2011లో ఉత్తర ప్రదేశ్‌లో లోకాయుక్త కొంత చొరవను ప్రదర్శించింది. మాయావతి మంత్రివర్గంలో 9 మందికి ఉద్వాసన చెప్పాల్సివచ్చింది. మరో 19 మంది మంత్రుల మీద నేరపరిశోధన సాగిస్తున్నది. అయితే అక్కడ లోకాయుక్తకి ప్రాసిక్యూషన్ నిర్వహించే అధికారం లేదు. నేర పరిశోధన విభాగంలో తగినంత మంది సిబ్బంది లేదు. అంతకు మించి లోకాయుక్త సిఫారసులు ప్రభుత్వం తప్పనిసరిగా అమలుచేసి తీరాలన్న నిబంధన లేదు.

ఇక మిగిలిన రాష్ట్రాలలో ఇలాంటి పరిస్థితి కూడా లేదు. లోకాయుక్తలను ఏర్పాటు చేసి ఊరుకున్నారే తప్ప అవి పని చెయ్యడానికి తగిన ఏర్పాట్లు ఏ మాత్రం చెయ్యడం లేదు. 1972 నుండీ మహారాష్ట్రకు లోకాయుక్త ఉన్నప్పటికీ, దానికి నేరపరిశోధన అధికారాలున్నప్పటికీ విచారణ చేసే అధికారం లేదు. స్వంత నేరపరిశోధనకు ఏర్పాటు లేదు. ఆ రాష్ట్రంలో విజిలెన్స్ కమిషన్‌ను కూడా ఏర్పాటు చెయ్యలేదు. 1973 నుండి రాజస్థాన్‌లో లోకాయుక్త వ్యవస్థ ఉన్నప్పటికీ దాని పరిధిలో కేవలం ఉద్యోగులు తప్ప ప్రజా ప్రతినిధులు లేరు. దానికి నేర పరిశోధనా విభాగం లేదు. శిక్షించే అధికారమూ లేదు. అస్సాంలో ఉపలోకాయుక్తే లోకాయుక్తగా వ్యవహరిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో ముఖ్యమంత్రిపై వచ్చిన "డంపర్‌స్కామ్" విషయంలో లోకాయుక్త ఆయనను నిర్దోషిగా చూపెట్టడం అందరి విమర్శలకూ గురైంది.

తమిళనాడులో లోకాయుక్త ఏర్పాటు గురించి ఎవరూ ఆలోచించిన పాపాన పోలేదు. పైగా కేంద్రంలో ఇటీవల



లోక్‌పాల్ బిల్లులో భాగంగా రాష్ట్రాలకు లోకాయుక్తలను ఏర్పాటు చెయ్యాలన్న ప్రతిపాదనలను డి.యం.కె. అన్నా డి.యం.కె పార్టీలు రెండూ వ్యతిరేకించాయి. ఇక్కడ విజిలెన్స్ డైరెక్టర్ అవినీతి నిరోధక సంస్థ దాదాపు అన్ని అవినీతి కేసుల్ని రిజిష్టర్ చేస్తున్నాయి. అవినీతి నిరోధక సంస్థ ప్రభుత్వం అధీనంలో వుంది. పైగా దానికి ప్రభుత్వ అనుమతి లేకుండా విచారణ చేసే అధికారం కూడా లేదు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో లోకాయుక్త – ఉప లోకాయుక్తలు వున్నారు. 133 మంది సిబ్బంది ఉండాల్సిన చోట 22 మాత్రమే ఉన్నారు. వీరు చెయ్యగలిగింది నామమాత్రంగానే వుంది. ఎక్కడైనా ప్రభుత్వ యంత్రాంగం విధి విధానాలు అమలులో నిర్దిష్టమైన పొరబాట్లు జరిగితే వాటిని చక్కదిద్దడం. జాప్యం జరిగితే దానిని సరిదిద్దడం వంటి చర్యలు తప్ప తీవ్రమైన నేరాలు చేసిన వారిని బోనులో నిలబెట్టే స్థితి లేదు.

ఇటీవల బీహారులో పాత చట్టాన్ని సవరించారు. ముఖ్యమంత్రిని, మాజీ ముఖ్యమంత్రుల్ని దాని పరిధిలోకి తెచ్చారు. అయితే దాని అమలుతీరు ఎలా వుంటుందో వేచి చూడాల్సిందే. ఇకపోతే ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఎన్నికల ముందు 2011లో అన్ని హంగులు గల బలమైన లోకాయుక్త చట్టాన్ని ఆమోదించింది. అయితే అది అతి తెలివిని ప్రదర్శించింది. గొప్ప చట్టాన్ని తెచ్చామన్న ప్రచారం రావాలి. కాని అది అమలు కాకుండా వుండేలా చూడాలి అన్న సూత్రాన్ని పాటించారు. రాష్ట్రాల అధికారాల పరిధికి మించిన అంశాలను జోడించి ఈ బిల్లును రూపొందించారు గవర్నరు ఆమోదంతో సరిపోయే దాన్ని రాష్ట్రపతి ఆమోదానికి పంపాల్సి వచ్చింది. అందువల్ల దీని ఆమోదం ప్రశ్నార్ధకంగానే మిగిలింది.

మొత్తంమీద రాష్ట్రాలలో పెచ్చరిల్లుతున్న అవినీతిని అరికట్టే విధంగా ఈ లోకాయుక్తలు లేవు. వీటికి తమంతట తాము కేసు నమోదు చేసే అధికారం వుండాలి. అనుమతుల అడ్డంకులన్నిటినీ తొలగించాలి. లోకాయుక్తలకు స్వతంత్రమైన నేరపరిశోధనా విభాగం, స్వతంత్రమైన ప్రాసిక్యూషన్ వ్యవస్థ వుండాలి. సత్వర విచారణలకు ప్రత్యేక కోర్టులు, అక్రమ ఆస్తుల స్వాధీనానికి అధికారాలు వుండాలి. లోకాయుక్తల నియామకం పారదర్శకంగా ప్రభుత్వం ప్రతిపక్ష నేత, ప్రాతినిధ్యం వహించే కమిటీ ఏకాభిప్రాయంతో సాగే పద్ధతి వుండాలి. సమర్థులనీ, నిజాయితీ పరుల్ని ఎంపిక చెయ్యడం మీద శ్రద్ధ చూపాలి అలాంటి కోరలు గల లోకాయుక్తలు మాత్రమే అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తాయి. ప్రజా చైతన్యంతోనే ఇలాంటి వ్యవస్థలు సాధ్యం అవుతాయి. ◆

**- సవ్యసాచి**

# సురాజ్య ప్రతిజ్ఞ

***సురాజ్యం కోసం సాగిస్తున్న***
***మరో స్వతంత్ర పోరాటంలో***
***నేను భాగస్వామిగా ఉంటాను***
***స్వతంత్ర సమరయోధుల త్యాగఫలాన్ని***
***రాజ్యాంగ విలువలని రక్షించుకోవడం కోసం,***
***అవినీతిని అంతం చేయడం కోసం***
***నా సర్వశక్తుల్ని ఒడ్డుతాను***
***కులం, మతం, ప్రాంతం, భాషలకు అతీతంగా***
***దేశ ఐక్యతని, సమగ్రతని నిరంతరం కాపాడుతాను***
***దేశ నిర్మాణ కార్యక్రమంలో నేను విధిగా పాల్గొంటాను***
***ప్రజాస్వామ్యంలో సురాజ్యం నా జన్మహక్కు***
***దానిని సాధించడం నా విధిగా భావించి***
***ఈ ప్రతిజ్ఞ చేస్తున్నాను***



# ప్రజలకు హక్కుగా ప్రభుత్వ సేవలు

ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. తమ ఓటు ద్వారా ప్రజాప్రతినిధులకు అధికారాలనిస్తున్నారు. పన్నుల సొమ్ము ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులు సమకూరుస్తున్నారు. అందుకే ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా వుండాలి. పాలన ప్రజలకు తెలిసేలా పారదర్శకంగా జరగాలి. ప్రజలు హక్కుగా ప్రభుత్వసేవలను పొందాలి. దేశంలో పరిపూర్ణ ప్రజాస్వామ్యానికి ''ప్రజలేప్రభువులు'' అన్న నినాదంతో లోక్‌సత్తా ఉద్యమిస్తున్నది. ప్రజలకు తెలుసుకునే హక్కు కోసం పోరాడింది. సమాచార హక్కు చట్టం ప్రధానంగా ఈ ప్రజా ఉద్యమ ఫలితంగానే వచ్చింది. ప్రభుత్వ కార్యాలయాలలో సేవలు పొందడానికి, అవినీతి అంతం చెయ్యడానికి "సిటిజన్స్ ఛార్టర్లు" ఉద్యమాన్ని లోక్‌సత్తా సాగించింది. కొన్ని పాక్షిక విజయాలు సాధించింది. ఇప్పుడు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సిటిజన్స్ ఛార్టర్లు ఈ ఉద్యమఫలితంగానే వచ్చాయి. మున్సిపాలిటీలలో ఒక జి.వో ద్వారా సకాలంలో సేవలు అందించకపోతే పరిహారం చెల్లించే పద్ధతిని సాధించింది. అయితే మన రాష్ట్రంలో వీటికి చట్టబద్ధత లేదు. సేవలు అందించకపోతే హక్కుగా అందించే ప్రత్యేక ఏర్పాటు లేదు. రాష్ట్రంలో సిటిజన్స్ ఛార్టర్లు కేవలం కాగితాల మీద, ఆఫీసుల దగ్గర బోర్డుల ప్రదర్శనతో సరిపెట్టుకున్నాయి. ప్రభుత్వసేవలు ఒక హక్కుగా, చట్టబద్ధంగా పొందడానికి వీలుగా తగిన పౌరసేవల హక్కు చట్టం కోసం ప్రజాఉద్యమాన్ని సాగించాల్సి వుంది. సురాజ్యఉద్యమానికి ఇదొక ముఖ్యమైన లక్ష్యం.




**ప్రస్తుత పరిస్థితి :**

ప్రజలకు నిత్యజీవితంలో పొందాల్సిన రోజువారీ సేవలు అందించడంలో జవాబుదారీతనం పూర్తిగా లోపించింది. పోలీసు స్టేషన్లలో కేసుల నమోదు, ఎఫ్.ఐ.ఆర్ కాపీలు పోస్టుమార్టం రిపోర్టులు వగైరాలు లంచం లేకుండా ఎవరికీ దక్కడం లేదు. తహశీల్ ఆఫీసులలో, జనన మరణ సర్టిఫికేట్లు, కులధృవీకరణ, ఆదాయం, నివాస వగైరాల సర్టిఫికేట్లు, పాస్ పుస్తకాలు, ఆ రంగాల కాపీలు వగైరాలన్నింటిలో అవినీతి తప్పడం లేదు. ఇలా రిజిస్ట్రేషన్ ఆఫీసు, విద్యుత్ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు, పంచాయితీలు మున్సిపాలిటీలు వగైరా శాఖలలో సేవకు తగ్గ లంచం చెల్లించకుండా పనులు జరగడం లేదు. కళాశాలలో, పాఠశాలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్లు, స్కాలర్‌షిప్పులు, హాస్టల్ పిల్లలకొచ్చే నిధులు, పరీక్షపత్రాల నకలు కాపీలు వగైరాలన్నింటా అవినీతి రాజ్యం చేస్తున్నది. ప్రజలు నిత్యం ఈ చిల్లర అవినీతితో సతమతమౌతున్నారు. నిత్యజీవితంలో ప్రతి చిన్న సేవకీ ఆఫీసుల చుట్టూ రోజుల తరబడి తిరిగే పరిస్థితి, చేయి తడిపితే గాని పని జరగని స్థితిని, పౌరసేవల హక్కు చట్టం తొలగిస్తుంది. ప్రజలకు సకాలంలో ప్రభుత్వసేవలు అందుతాయి. ప్రభుత్వ సేవలలో అవినీతిని అంతం చేస్తుంది. పాలనలో జవాబుదారీతనాన్ని తెస్తుంది. అందుకే ఇలాంటి చట్టం సామాన్యులకి, పేదలకి, విద్యార్థులకీ ప్రయోజనాన్ని సమకూరుస్తుంది.

**వివిధ రాష్ట్రాలలో హక్కు చట్టాలు**

అంతర్జాతీయంగా, దేశీయంగా నానాటికీ ప్రజల హక్కులు విస్తరిస్తున్నాయి. ప్రజలు తమ హక్కుల కోసం డిమాండ్ చెయ్యడం, మరొక పక్క ప్రభుత్వాలు రాజకీయంగా ప్రయోజనం పొందాలన్న దృష్టి పెరగడంలో ఈ హక్కుల విస్తరణ వేగవంతం అయింది. దేశంలో సమాచార హక్కు చట్టం (2005) ఉపాధి హామీ చట్టం (2009) విద్యాహక్కు చట్టం (2009) వగైరాలన్నీ ఇలా వచ్చిన చట్టాలే. అలాగే చాలా రాష్ట్రాలలో 2010 తర్వాత పౌరసేవల హక్కు చట్టాలను తెచ్చాయి. సెంటర్ ఫర్ ఆర్గనైజేషన్ డెవలప్‌మెంటు సంస్థ

| రాష్ట్రం పేరు | హక్కుగా ప్రకటించిన సేవల సంఖ్య | ప్రభుత్వ శాఖల పేర్లు | సకాలంలో అందించకపోతే జరిమానాలు | నిర్వహించే నోడల్ శాఖ |
|---|---|---|---|---|
| మధ్యప్రదేశ్ | 52 | 16 | రోజుకి 250 రూ, గరిష్టం 5000 రూ. | పౌర సంబంధాల శాఖ |
| ఉత్తరప్రదేశ్ | 17 | 5 | రోజుల ఆలస్యానికి 250 రూ. గరిష్టం 5000 రూ. | రెవిన్యూశాఖ |
| బీహార్ | 50 | 10 | ప్రతిరోజు ఆలస్యానికి 250 రూ. గరిష్టం 5000 రూ. | జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ |
| రాజస్థాన్ | 108 | 15 | ప్రతిరోజు ఆలస్యానికి 250 రూ. గరిష్టం 5000 రూ. | పాలనా సంస్కరణల శాఖ |
| ఢిల్లీ | 70 | 22 | రోజుకు 10 రూ. గరిష్టం 200 రూ. | ఐ.టి. శాఖ |

తరపున 'తినిమాధుర్' తన పరిశోధనా పత్రంలో వివిధ రాష్ట్రాలలో వచ్చిన చట్టాలను, వాటి పనితీరును పరిశీలించి 2012 ఫిబ్రవరిలో ప్రకటించారు. ఈ అధ్యయనం ప్రకారం దేశంలో 14 రాష్ట్రాలలో వివిధ పేర్లతో 2010-11 సంవత్సరాల మధ్యకాలంలో పౌరసేవల హక్కు చట్టాలు వచ్చాయి.

**పౌరసేవల హక్కు చట్టాలున్న రాష్ట్రాలు**

మధ్యప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే మొట్టమొదటగా పౌరసేవల హక్కు చట్టాన్ని 2010లోనే తీసుకువచ్చింది. ఇక 2011లో ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, జమ్ము-కాశ్మీర్, బీహారు, రాజస్థాన్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబు, జార్ఖండ్, ఛత్తీస్‌ఘర్, కేరళ, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాలు పౌరసేవల హక్కు చట్టాలను తెచ్చాయి.

ఇందులో 5 రాష్ట్రాలలో ప్రత్యేక అధ్యయనం చేసిన తినామాధుర్ ఆ చట్టాలలోని అంశాలను పై పట్టికలో క్రోడీకరించారు.

ఉన్నంతలో రాజస్థాన్ చట్టం 15 శాఖలకే పరిమితమైనా 108 సేవలకు విస్తరించింది. ఇతర రాష్ట్రాలలో ఈ శాఖలకు సంబంధించి వున్న సేవలకంటే అదనపు సేవల్ని అందులో చేర్చింది. మధ్యప్రదేశ్ చట్టం సర్టిఫికేట్లు, భూమి రికార్డులతో పాటు పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలను చేర్చారు. బీహారు చట్టంలో మానవవనరుల అభివృద్ధి శాఖను చేర్చి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, మార్కుల జాబితా, యూనివర్శిటీ ధృవీకరణపత్రాలను చేర్చారు. ఢిల్లీ చట్టంలో అత్యధికశాఖల్ని ఈ చట్టం పరిధిలోకి తెచ్చారు.

మొత్తంమీద ఈ చట్టాలన్నీ ప్రయోగాత్మకంగా ప్రారంభించినట్లుగానే వున్నాయి. కొన్ని శాఖలకు, కొన్ని సేవలకు మాత్రమే పరిమితం అయ్యాయి.

స్థూలంగా ప్రభుత్వశాఖలలో సేవలు అందించడానికి

**కృతజ్ఞతలు**

లోక్‌సత్తా టైమ్స్ సురాజ్య ఉద్యమం ప్రత్యేక సంచికకు వ్యాసాలు, కార్టూన్‌లు, ప్రకటనకర్తలకు కృతజ్ఞతలు. మీ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఇలాగే వుంటాయని ఆశిస్తున్నాం.

– ఎడిటర్

నిర్దిష్టంగా ఏర్పాటు చేశారు. గడువును నిర్ణయించారు. గడువుమారితే జరిమానాలను ప్రవేశపెట్టారు. ఈ మేరకు చట్టాలలో ఒక ఏకీభావం వుంది.




అలాగే ఈ చట్టాల అమలు బాధ్యత ఆయా శాఖల పరిధిలోనే వున్నాయి. అప్పిలేట్ అథారిటీలు, ఆయా శాఖల ఉన్నతోద్యోగులకే అప్పగించారు. నోడల్ ఏజన్సీలు వున్నా వివిధ శాఖలలో సేవలు అందిస్తున్న తీరును సమీక్షించేవిగానే కనిపిస్తున్నాయి. కొన్ని చట్టాలలో ఆలస్యానికి పరిహారంగా కొంత మొత్తాన్ని దరఖాస్తుదారునికి ఇచ్చే ఏర్పాటు వుంది - చాలా వాటిలో ఇది లేదు. మొత్తంమీద 14 రాష్ట్రాలలో పౌరసేవల చట్టాలు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. వీటి అనుభవం కొత్తగా చట్టాలు తెచ్చే రాష్ట్రాలకు ఎంతగానో ఉపకరిస్తుంది.

**పౌరసేవల హక్కు చట్టం కోసం రాష్ట్రంలో ఉద్యమం**

పౌరసేవల హక్కు చట్టంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెనకబడి వుంది. పౌరసేవలు అందించడంలో ఉదాశీనంగా వుంది. ప్రతి చిన్న పనికి లంచం; మామూళ్లు తప్పనిసరి అయింది. చట్టబద్ధంగా సేవలు పొందే హక్కు లేకుండా ఎన్ని 'ఈ' సేవలు, మీ సేవలు పెట్టినా ఫలితం వుండదు. ప్రజలు విసుగుచెందినప్పుడల్లా ప్రభుత్వాలను మారుస్తున్నారు. పార్టీలు మారుతున్నాయి. ముఖ్యమంత్రులు మారుతున్నారు. కాని ప్రభుత్వ కార్యాలయాల పనితీరు మారడం లేదు. మార్చాలన్న చిత్త శుద్ధి పాలకులకు కలగడం లేదు.

ప్రభుత్వ సేవలను ప్రజలు హక్కుగా పొందాలి. ప్రతి సేవకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ రోజూ తిరిగే పరిస్థితి పోవాలి. లంచాలకు స్వస్తి చెప్పాలి. అలాంటి పౌరసేవల హక్కు చట్టం కోసం సురాజ్య ఉద్యమం ప్రారంభమైంది.

- **రాష్ట్రంలో అన్ని ప్రభుత్వకార్యాలయాలకు సిటిజన్స్ ఛార్టర్లు ప్రకటించాలి.**
- **ప్రతిసేవకు నిర్దిష్టంగా గడువు, గడువుమీరితే జరిమానా, దరఖాస్తుదారులకు పరిహారం చెల్లించే పద్ధతి ఉండాలి.**
- **ప్రతి ఆఫీసులో ఒకేచోట సేవలు అందించే ఏర్పాటు వుండాలి. అందుకు బాధ్యుల్ని నియమించాలి.**
- **ఒక అప్పీలు మాత్రం అదే ఆఫీసులో చేసుకునే ఏర్పాటు వుండాలి.**
- **దానిపైన స్వతంత్ర ప్రతిపత్తి గల విచారణ వ్యవస్థ అంబుడ్స్‌మన్ వుండాలి. ప్రతి జిల్లాలో లేదా రెవెన్యూ డివిజన్ స్థాయిలో దానిని ఏర్పాటు చెయ్యాలి.**




- **సేవను బట్టి అప్పీళ్ళ సమయాన్ని నిర్ణయించాలి. సర్టిఫికేట్లను నెలల తరబడి వాయిదాలకు వీలు లేకుండా చూడాలి.**
- **తక్షణ సేవలకు ప్రత్యేక తత్కాల్ పద్ధతిని ప్రభుత్వశాఖలు పాటించాలి.**

**ఇలాంటి పటిష్టమైన చట్టంకోసం సురాజ్యఉద్యమంలో అందరూ పాలుపంచుకోవాలి.** ◆

**- సవ్యసాచి**

# రాజకీయ పార్టీలలో అంతర్గత ప్రజాస్వామ్యానికి చట్టం

ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజలది. ప్రజలు నేరుగా అధికారాన్ని చలాయించలేరు. ప్రజలనీ అధికారాన్నీ అనుసంధానం చేసే సాధనాలు వుండాలి. రాజకీయ పార్టీలు అలాంటి సాధనాలు. ప్రజల తరపున అధికారం నిర్వహించే సాధనాలు. అంటే ప్రజల కోసం పార్టీలు గాని పార్టీల కోసం ప్రజలు కాదు. ప్రజలను రాజకీయ విధానాల ప్రాతిపదిక మీద చైతన్యపర్చడం, సంఘటితపర్చడం, ప్రజాభిప్రాయం ఆధారంగా ఎన్నికల్లో గెలవడం, గెల్చిన తర్వాత ఆ విధానాలకు అనుగుణంగా ప్రజలిచ్చిన అధికారాన్ని వినియోగించడం పార్టీల పాత్రగా వుంటుంది. ప్రజల ఉమ్మడి అవసరాల కోసం ఏర్పడినదే పార్టీల వ్యవస్థ. కాని ప్రస్తుతం మనం చూస్తున్న పార్టీల వ్యవస్థ దీనికి పూర్తి విరుద్ధంగా వుంది. ఇవి కొన్ని కుటుంబాల ప్రయివేటు ఆస్తులుగా, కొందరి వ్యక్తుల స్వంత ఎస్టేట్లుగా, నాయకత్వ ముఠాల అడ్డాలుగా వుంటున్నాయి. ఈ పార్టీలు ప్రజల చేతుల్లో అధికార సాధనాలు కాకుండా కొన్ని కుటుంబాలకు, వ్యక్తులకు, రాజకీయ ముఠాలకు అధికార క్రీడలో సాధనాలు అయ్యాయి. ఈ లక్షణాలు గల పార్టీలు పోషించే పాత్ర నిజమైన రాజకీయం కాదు. వీరిది రాజకీయ వ్యాపారం. ఈ ప్రైవేటు కంపెనీలు, వాటి అభ్యర్థులు ప్రజల్ని ప్రలోభపెట్టడం, ఓట్లు కొనడం, అధికారం పొందడం ప్రభుత్వ ధనాన్ని సంపదని కొల్లగొట్టుకుని పంచుకోవడంగా మారింది. పార్టీల పాత్ర మారింది. ఈ మార్పుని నిరోధించాలి. సమాజహితం కోసం, ప్రజస్వామ్యాన్ని అర్థవంతం చెయ్యడం కోసం పార్టీల వ్యవస్థను ప్రక్షాళన చెయ్యాలి. ఇందులో పార్టీల నియంత్రణ చట్టం అత్యంత కీలకమైంది.




రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యాన్ని మరింత పరిపుష్టం చెయ్యాలి. మరింత విస్తృతపర్చాలి. ప్రజల సాధికారతకు పెద్దపీట వెయ్యాలి. ఇది జరగాలంటే పాలనలో ప్రజలకు ప్రత్యక్ష భాగస్వామ్యం కల్పించాలి. ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలి. పరిపాలనను ప్రజలకు జవాబుదారీ చెయ్యాలి. పాలనా సమాచారాన్ని ప్రజల ఆస్తిగా ప్రకటించాలి. ప్రజలు యజమానులు, పాలకులు సేవకులు అన్నది ఆచరణలో కనిపించాలి.

ఇది జరగాలంటే ముందుగా పార్టీలు ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేసేవి కావాలి. పార్టీల ఇంట్లో నియంతృత్వము, బైట పాలనలో ప్రజాస్వామ్యమూ అనేవి పొసగని అంశాలు. పార్టీలోనే అంతర్గత ప్రజాస్వామ్యాన్ని అందించలేని పార్టీలు దేశంలో ప్రజలకి ప్రజాస్వామ్యాన్ని పంచిపెట్టలేవు. నిజమైన అర్థంలో ప్రజల సాధికారతనీ, ప్రజల భాగస్వామ్యాన్ని అందించలేవు.

రాజకీయపార్టీలకు మంచి నిబంధనావళులుంటాయి. సభ్యులు, కమిటీలు, అంతరంగిక ఎన్నికల పద్ధతులు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలూ విధులకు సంబంధించిన అంశాలు అన్నీ పొందుపర్చబడి వుంటాయి. ఎవరైనా ప్రశ్నిస్తే అప్పుడు ఈ నిబంధనావళి దుమ్ము దులిపి తమ తమ పార్టీలలో ప్రజాస్వామ్య పద్ధతులను వివరించడానికి వినియోగించడం తప్ప ఏ పార్టీ కూడా నిబంధనావళి ప్రకారం పనిచేస్తున్న దాఖలాలు మాత్రం లేవు.

కొన్ని కుటుంబాలు, కొందరు వ్యక్తులు ప్రారంభించిన పార్టీలకు ఎంత మంచి నిబంధనావళి వున్నా అది ఆ కుటుంబం చుట్టూ, వ్యక్తులచుట్టూనే తిరుగుతుంది. అలాగే ఉత్తమ ఆశయాలతో ప్రారంభమైనా పార్టీలో ఆంతరంగిక ముఠాల చుట్టూ లేదా వ్యక్తుల చుట్టూ తిరిగే పరిస్థితి దాపురిస్తుంది. మన దేశంలో రాజకీయ పార్టీలన్నీ ఆంతరంగిక ప్రజాస్వామ్యంలో నేతి బీరకాయలే. మన రాష్ట్రంలో పార్టీలనే తీసుకోండి. ఇందులో కొత్త, పాత తేడాలు లేవు. అన్నీ అడ్‌హాక్ కమిటీల పార్టీలే. ఆ కుటుంబాల చుట్టూ లేదా వ్యక్తుల చుట్టూ లేదా నాయకత్వ ముఠాల చుట్టూ తిరుగుతున్న పార్టీలే. ఇక వామపక్ష పార్టీలలో క్రమపద్ధతిలో ఎన్నికలు వున్నట్టు కనిపిస్తున్నా కేంద్రీకృత ప్రజాస్వామ్యం ఆ పార్టీలలో ఆంతరంగిక ప్రజాస్వామ్యాన్ని కుంచింపజేస్తున్నది. పర్యవసానంగానే ఆ పార్టీలలో కూడా తిరుగుబాట్లు, క్రమ శిక్షణా రాహిత్యాలు, ముఠా కీచులాటలు బైటకొస్తున్నాయి.

ప్రజలకు అధికారాన్ని అందించే సాధనాలుగా ప్రారంభమైన పార్టీలు ఇప్పుడు తమ పాత్రని మార్చుకున్నాయి. తమ వేషాల్ని రూపాన్ని మార్చుకున్నాయి. ప్రజలదే అధికారం

అన్న అంశాన్ని పార్టీలదే అధికారం అన్న అంశంగా చూపిస్తున్నాయి. పార్టీలు అధికారం పొందడానికి ప్రజల్ని సాధనాలుగా చేస్తున్నాయి. ఇప్పుడు ప్రజలకోసం పార్టీలు కాదు. అధికారం కోసం పార్టీలు. మన ప్రజాస్వామ్యంలో ప్రజల అధికారం స్థానాన్ని పార్టీలు అధికారంగా రూపాంతరం చెందించారు. ప్రజలని కూడా ఇది ప్రజాస్వామ్యమని భ్రమింపచేస్తున్నారు. పార్టీలు ఈ కొత్త పాత్ర పోషించడానికి మనీకల్చర్‌ను ఆశ్రయిస్తున్నాయి. పార్టీ నడపడానికి డబ్బు, నేతలు కావడానికి డబ్బు, అభ్యర్థులుగా పోటీ చెయ్యడానికి డబ్బు ప్రస్తుతం పార్టీల వ్యవస్థ పూర్తిగా డబ్బు చుట్టూ తిరుగుతున్నది. ఈ డబ్బు ఐచ్ఛికంగా వచ్చేది కాదు. ఆశించి ఇచ్చేది. అధిక లాభాలకు పెట్టే పెట్టుబడి. డబ్బుంటే ఎవరైనా ఏ వ్యాపారం అయినా లాభసాటిగా నిర్వహించవచ్చు. ఏ అర్హతలు అవసరం లేదు. ఇదే రాజకీయ వ్యాపారానికీ సూత్రం అయింది. అయినా వీళ్లకి పార్టీ కావాలి. ఒకరి అండదండలు మరొకరికి కావాలి. పార్టీ వాళ్ళకి ఒక సాధనం. ఒక పరిచారిక మాత్రమే. ఇలాంటి నేపథ్యంలో పార్టీలో ప్రజాస్వామ్యం ఉండదు. ఉండకూడదు. ఒక ముఠా కల్చర్, ఒక బ్యూరోక్రాటిక్ మేనేజిమెంట్ కల్చర్, ఒక కార్పొరేట్ కల్చర్ ఏదైనా లేక అన్నింటి మిశ్రమంతో పార్టీల నిర్వహణ సాగిపోతుంది. ఇదే ప్రస్తుతం మన పార్టీలలో చూస్తున్నాం. ఈ పార్టీలకి రాజకీయ విధానాలతో పని వుండదు. ప్రజల్ని చైతన్య పరిచే అవసరం ఉండదు. డబ్బుల్లో ప్రజల్ని ప్రలోభపెట్టడం, కొనుగోలు చెయ్యడం, మేనేజ్ చెయ్యడం మాత్రమే రాజకీయం అవుతుంది. పార్టీలు డబ్బు చుట్టూ, అధికారం చుట్టూ తిరుగుతాయి. ఇదీ మనం చూస్తున్న స్థితి. ఈ పద్ధతి పార్టీలను నిలబెట్టుకోడానికి పనికొస్తుంది. వ్యక్తులు, కుటుంబాలు, రాజకీయ ముఠాల ప్రయోజనాలకు పనికి వస్తుంది. ప్రజల ప్రయోజనాలకి, ప్రజాస్వామ్య విస్తృతికి ఎంత మాత్రం పనికి రావు.

ఈ నేపథ్యంలో రాజకీయపార్టీలలో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పాదుకొల్పాలి. మన రాజ్యాంగ నిర్మాతలు రాజకీయ పార్టీల ఏర్పాటుకీ, పత్రికల నిర్వహణకీ చట్టాలు అవసరం వస్తుందని భావించలేదు. అవి ప్రజలకు దిక్సూచిగా, ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలుగా విరాజిల్లుతాయని భావించారు. కాని ఈ వ్యవస్థలు పూర్తిగా వ్యాపార రంగాలుగా మారిపోతాయని సంకుచితమైన స్వార్థ ప్రయోజనాలకు ఆలవాలమై పోతాయని వారు ఊహించలేదు. కాని ఇప్పుడు అలాంటి అవసరం అందరికీ సుస్పష్టంగా కనిపిస్తున్నది. రాజకీయ పార్టీల నియంత్రణకు చట్టం తప్పనిసరి అవసరం అయింది.

### పార్టీల చట్టం దేని కోసం..

రాజకీయ పార్టీలకు చట్టం అవసరం అంటే పార్టీలు పెట్టుకునే స్వేచ్ఛను హరించడమూ కాదు, నియంత్రించడమూ కాదు. ప్రజాస్వామ్య ప్రక్రియలో అత్యంత కీలకమైన రాజకీయ పార్టీలలో ప్రజాస్వామ్యాన్ని తప్పనిసరి చెయ్యడం కోసం మాత్రమే. ప్రజల అధికారానికి సాధనాలు కావలసిన పార్టీలు, వ్యక్తుల ఎస్టేట్లుగా, కుటుంబ ఆస్తులుగా, రాజకీయ ముఠాల అడ్డాలుగా మారకుండా నిరోధించడానికి మాత్రమే.

### 1. సభ్యుల హక్కుల పరిరక్షణ

ప్రతి రాజకీయ పార్టీ తాను సభ్యుల మీదే ఆధారపడినట్లు చెప్పుకుంటుంది. కాని పార్టీలో సభ్యుల హక్కుల పరిరక్షణకు నిర్దిష్టమైన ఏర్పాట్లు సమగ్రమంగా వుండడం లేదు.

ఒక పార్టీలో ఎవరిని సభ్యులుగా చేర్చుకోవాలి. ఎవరిని చేర్చుకోకూడదు అని నిర్దేశించుకునే హక్కు ఆయా పార్టీలకే వుండాలి. ఇది పార్టీల స్వేచ్ఛ. వాటి ప్రాథమిక హక్కు చట్టం దీనిని నియంత్రించకూడదు.

ఒక పార్టీలో సభ్యత్వం ఇచ్చిన తర్వాత వారికి నిర్దిష్టమైన హక్కులు వుండి తీరాలి. అవి పొందడానికి ఖచ్చితమైన ఏర్పాట్లు వుండాలి. దీనికి రక్షణ ఇచ్చే చట్టబద్ధమైన చర్యల కోసం పార్టీల నియంత్రణ చట్టం అవసరం.

ప్రతి పార్టీలోనూ సభ్యులకు ఈ కింది హక్కుల్ని విధిగా కల్పించి తీరాలి.

ఎ. సభ్యులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేసుకోవడానికి నిర్దిష్టమైన వేదికలు వుండాలి.

బి. సంస్థాగత ఎన్నికలు నిర్దిష్ట కాలపరిమితిలో జరిగి తీరే ఏర్పాటు, సభ్యులకు పోటీ చేసే అవకాశాలు పార్టీలకు తప్పనిసరి చెయ్యాలి.

సి. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల నిర్ణయం ఆయా ప్రాంతానికి చెందిన పార్టీ సభ్యులకే వుండాలి. పై కమిటీలకు అభ్యర్థిత్వాన్ని వీటో చేసే అధికారం, అభ్యర్థిని సూచించే అధికారాలున్నా అంతిమంగా నిర్ణయాధికారం ఆ ప్రాంత సభ్యులదే కావాలి.

డి. పార్టీ సభ్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోడానికి నిర్దిష్టమైన ఏర్పాట్లు వుండాలి. సహజన్యాయ సూత్రాలు పాటించి తీరాలి.

ఇవి సభ్యుల ప్రాథమిక హక్కులు కావాలి. వీటిని పార్టీలే అమలు జరుపుకోవాలి. కాని ఈ హక్కుల ఉల్లంఘనలు జరిగితే పార్టీల నియంత్రణా చట్టం ఈ సభ్యుల హక్కులను రక్షించేదిగా వుండాలి. ఉల్లంఘించిన పార్టీలను శిక్షించే అధికారం గల చట్టం కావాలి.

**2. సంస్థాగత ఎన్నికలు**

ఎ. ప్రతిపార్టీ తన సంస్థాగత ఎన్నికల పద్ధతిని నిబంధనావళిలో నిర్దిష్టంగా పేర్కొని తీరాలి. ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థ వుండాలి. గడువులోగా ఎన్నికలు జరిపితీరాలి. ఏదైనా అసాధారణ పరిస్థితుల వల్ల గడువు మారితే కనీసం 6 నెలలలోగా విధిగా ఎన్నికలు జరిగి తీరాలి. ఈ అదనపు గడువు కాలంలో పాత కమిటీలే కొనసాగాలి. అడ్‌హాక్ కమిటీలు వుండకూడదు.

బి. సంస్థాగత ఎన్నికల ప్రకటనకు ముందస్తు ప్రకటన, ఓటర్ల జాబితాల ప్రకటన, నామినేషన్ల స్వీకరణ, రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరగాలి.

సి. అన్ని స్థాయిలలోనూ నామినేటెడ్ పోస్టులు 1/4కు మించి ఉండకూడదు. వీరికి ఓటింగు హక్కు వుండకూడదు.

సంస్థాగత ఎన్నికలు సకాలంలో జరగకపోయినా, నిబంధనావళిని ఉల్లంఘించినప్పుడు ఆ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు తరహా కఠినమైన చర్యలు తీసుకోవడానికి పార్టీల నియంత్రణ చట్టం అధికారాన్ని కలిగి ఉండాలి.

**3. ఎన్నికైన కమిటీలు :**

ఎ. ఎన్నికైన పార్టీ కమిటీలను మూకుమ్మడిగా రద్దు చేసే అధికారం వాటి స్థానంలో అడ్‌హాక్ కమిటీల ఏర్పాటు చేసే అవకాశం ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించకూడదు.

బి. ఏదైనా ఒక కమిటీ నిబంధనావళిని ఉల్లంఘించినప్పుడు దానికి నిర్దిష్టమైన కారణాలతో నోటీసు ఇచ్చి వారు ఇచ్చిన వివరణ తర్వాత వాటి మీద ఆంక్షలూ చర్యలు మాత్రమే వుండాలి.

సి. ఎన్నికైన కమిటీల రద్దును నిరోధించడానికి పార్టీల నియంత్రణ చట్టంలో తగిన రక్షణ చర్యలు వుండాలి.

**4. విశేషాధికారాలు :**

పార్టీ అధ్యక్షుడు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎన్నికైనా ఆయన విశేషాధికారాలను పరిమితం చెయ్యాలి. నియంతగా వ్యవహరిచడానికి ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించకూడదు. పార్టీల నిబంధనావళిలో అలాంటి నిబంధనలను చట్టం విరుద్ధం చెయ్యాలి. సభ్యులను, నాయకుల్ని ఏకపక్షంగా తొలగించే అధికారం, ఎన్నికైన కమిటీలను రద్దు చేసే అధికారం వుండకూడదు. నిబంధనావళిలో సూచించిన పద్ధతిని పాటించి తీరాలి.

నిబంధనావళికి విరుద్ధంగా నామినేషన్ల ద్వారా సంస్థాగత ఎన్నికలను అపహాస్యం చేయడాన్ని అనుమతించకూడదు. అధ్యక్షుని తుది నిర్ణయానికి వదిలేశామని ఏ కమిటీ కూడా ఏకవాక్య తీర్మానాలు చేయడాన్ని అనుమతించకూడదు. నిబంధనావళికి, చట్టానికి విరుద్ధంగా వ్యవహరించినట్లు రుజువైతే ఆ పార్టీ అధ్యక్షుణ్ణి అనర్హుణ్ణి చేసే అధికారం పార్టీ నియంత్రణ చట్టానికి వుండాలి.

**5. పార్టీ అభ్యర్థుల ఎన్నిక :**

ఏ స్థాయిలోనైనా ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను నిర్ణయించే అధికారం ఆ స్థాయిలో పార్టీ సభ్యులకే వుండాలి. పై కమిటీలకి అధ్యక్షునికి అభ్యర్థుల్ని సూచించే అధికారం లేదా ఆ ప్రాంత సభ్యులు సూచించిన అభ్యర్థిని తిరస్కరించే అధికారాలు వున్నప్పటికీ అంతిమంగా అభ్యర్థుల్ని నిర్ణయించే అధికారం ఆ ప్రాంత సభ్యులకే వుండాలి.

**6. పార్టీ నిధులు :**

నిధుల సేకరణ – జమాఖర్చులు పారదర్శకంగా ఉండే ఏర్పాట్లు పార్టీలు చేసుకోవాలి. చట్టబద్ధమైన వసూళ్ళకీ, చట్టబద్ధమైన ఆర్థిక కార్యకలాపాలను అరికట్టేందుకు పార్టీల నియంత్రణ చట్టం తగిన చర్యలు తీసుకునేదిగా వుండాలి. పార్టీల నియంత్రణ చట్టం పైకి పార్టీలను కట్టడిచేసేదిగా కనిపించినా ఇది పార్టీలలో అంతరంగిక ప్రజాస్వామ్యాన్ని నికరం చెయ్యడానికి ఉద్దేశించింది. అన్ని పార్టీలలో సభ్యుల సాధికారతకు సంబంధించినది. అందుచేత అన్ని పార్టీలలోని సభ్యులు దీని మీద స్పందించాలి. పార్టీలను సంస్కరించే ఉద్యమంలో భాగస్వాములు కావాలి. అలాగే ఈ సమస్యను పార్టీల సమస్యగా ప్రజలు భావించకూడదు. ప్రజాస్వామ్య బద్ధం కాని పార్టీలు తెచ్చే అనర్థం అంతా భరిస్తుంది ప్రజలు. ప్రజల సాధికారత అంతిమంగా పార్టీల అంతర్గత ప్రజాస్వామ్యంతో ముడి పడి ఉంది. ఈ చర్చను కొనసాగించండి... దీనిని ఉద్యమం చెయ్యండి..!! ◆

**- సవ్యసాచి**

# వారసత్వ రాజకీయాలు సిగ్గుచేటు







- నేతలు అవినీతిలో పోటీ పడుతున్నారు
- ప్రజల్లో చైతన్యం రావాల్సి ఉంది
- మాకు అవకాశమిస్తే కడిగేస్తాం
- 'యంగిస్థాన్' లో స్పష్టం చేసిన విద్యార్థులు
- నేరస్థులను ఆరాధించే తత్వం మారాలి
- కుళ్లును కడిగేందుకు ముందుకు రావాలి
- విద్యార్థులకు 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ పిలుపు

## స్వరాజ్యమా, స్వాహారాజ్యమా తేల్చుకోవాలి : జేపీ

"రాష్ట్రంలో వారసత్వ రాజకీయాలు పెరిగిపోయాయి. అదొక సిగ్గుచేటు తంతు... తండ్రి, కొడుకు, కోడలు, కూతురు... బంధువులు ఇలా... ఒకరి వెనుక ఒకరు పదవులు పొందడం ఏమిటి? ఒకసారి గెలిస్తే చాలు జేబులు నింపుకోవాలని చూస్తున్నారే తప్ప ప్రజలకు ఏం చేస్తున్నామన్న ధ్యాస ఎవరికీ లేదు. రాజకీయాలు చెత్తగా మారాయి. ఛీ... ఇలాంటి రాజకీయాలు మాకొద్దు. అవినీతి పరులను రీకాల్ చేయాలి. రాజకీయాల్లో మనగలిగే అవకాశం వస్తే మేమే ఈ చెత్త రాజకీయాలను అవినీతిని కడిగేస్తాం" అని విద్యార్థులు ముక్తకంఠంతో స్పష్టం చేశారు. సంతృప్తికరమైన, నిజాయితీ కలిగిన రాజకీయాలను, నేతలను ఆహ్వానించాల్సిన తరుణం ఆసన్నమైందని అభిప్రాయ పడ్డారు.

పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణంలోని ఆకుల శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలలో 'రాజ కీయాల్లో అవినీతి నిర్మూలన -యువత పాత్ర' అనే అంశంపై 'ఏబీఎన్- ఆంధ్రజ్యోతి' యంగిస్థాన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. దీనికి ఎండీ వేమూరి రాధాకృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించగా... లోక్‌సత్తా జాతీయాధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ ముఖ్యఅతిథిగా, హాజరయ్యారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై తమ అభిప్రాయాలను కుండబద్దలు కొట్టారు. 'అమెరికా వంటి దేశాల్లో తప్పు చేయాలన్నా., అవినీతికి పాల్పడాలన్నా భయపడతారు. అలాంటిది ఇక్కడ అన్ని పార్టీలకు చెందిన నేతలు తెగబడి అవినీతిలో పోటీపడుతున్నారు' అని మనోజ్ అనే విద్యార్థి నిరసన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో కూడా వయోపరిమితి ఎందుకు పెట్టకూడదని విద్యార్థి దీపేష్‌కుమార్ ప్రశ్నించారు. 'రూలింగ్‌లోకి రాలేమన్న భావనలో నిజాయితీగా ఉన్న లోక్‌సత్తా వంటి పార్టీలకు జనం ఓటు వేయలేక పోతున్నారు'ని విశ్వా అనే మరో విద్యార్థి అభిప్రాయపడ్డారు. 'రాజకీయాల్లోకి వారసులను ప్రవేశపెట్టడం, అధికారంలో ఉన్నన్నాళ్లు తెగబడి సంపాదించడం పరిపాటి అయిపోయింద'ని పలువురు విద్యార్థులు అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు రాజకీయాల్లో ఒక అవకాశం అంటూ వస్తే ఇప్పుడున్న వ్యవస్థను కడిగిపారేయడానికి సిద్ధంగానే ఉన్నారని చెప్పారు.

(తరువాయి 36వ పేజీలో....)

(2012 - 2009)

# దేశంలో అవినీతి కుంభకోణాలు

## 2012 లో కుంభకోణాలు

- విమానాశ్రయం స్కామ్ – జాతీయప్రభుత్వం కోల్పోయింది. రూ॥163 కోట్లు
- బొగ్గు గనులు స్కామ్ – జాతీయప్రభుత్వం కోల్పోయింది. రూ॥1.070.000 కోట్లు బొగ్గు బ్లాకులు
- కర్ణాటక వక్ఫ్ బోర్డు (Wakf) భూమి స్కాం – రూ॥200 కోట్లు
- ఆంధ్రప్రదేశ్ భూ కుంభకోణం – రూ॥100 కోట్లు
- విదేశీ derivates స్కామ్ – రూ॥32,000 కోట్లు
- సేవా పన్ను మరియు సెంటల్ ఎక్సైజ్‌డ్యూటీ మోసం. రూ॥19.159 కోట్లు
- గుజరాత్ పిఎస్యూ ఆర్థిక అసమానతలు – రూ॥ 17.000 కోట్లు
- మహారాష్ట్ర స్టాంపుడ్యూటి స్కామ్ – రూ॥640 కోట్లు
- మహారాష్ట్ర భూ కుంభకోణం
- MHADA మరమ్మత్తు స్కామ్
- హైవే స్కామ్ – రూ॥ 70 కోట్లు
- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బహుమతి స్కామ్
- హిమాచల్ ప్రదేశ్ పల్స్ స్కామ్
- క్లబ్ మోసం ప్లయింగ్ – రూ॥ 190 కోట్లు
- ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్
- జమ్మూ మరియు కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ స్కామ్ రూ॥ 50 కోట్లు
- జమ్మూ మరియు కాశ్మీర్ PHE స్కామ్
- జమ్మూ మరియు కాశ్మీర్ నియామక స్కామ్
- జమ్మూ మరియు కాశ్మీర్ examgate
- జమ్మూ మరియు కాశ్మీర్ దంత స్కామ్
- పంజాబ్ వరి స్కామ్ – రూ॥ 18 కోట్లు
- NHPC సిమెంట్ స్కామ్
- హర్యానా అటవీ స్కామ్
- Girivan(పూనే) భూ కుంభకోణం
- టాయిలెట్ స్కామ్
- ఉత్తర ప్రదేశ్ స్టాంప్‌డ్యూటి స్కామ్ – రూ॥1,200 కోట్లు
- ఉత్తర ప్రదేశ్ ఉద్యానవన స్కామ్ – రూ॥ 70 కోట్లు
- ఉత్తర ప్రదేశ్ పామాయిల్ తోటల స్కామ్ – రూ॥55కోట్లు
- ఉత్తర ప్రదేశ్ విత్తనం స్కామ్ – రూ॥ 50 కోట్లు
- ఉత్తర ప్రదేశ్ ఏనుగు విగ్రహాల స్కామ్
- పాటియాలా భూ కుంభకోణం – రూ॥250 కోట్లు
- పన్ను వాపసు స్కామ్ – రూ॥3 కోట్లు
- బెంగుళూరు మేయర్ యొక్క ఫండ్ స్కామ్
- రాంచి రియల్ ఎస్టేట్ కుంభకోణం
- ఢిల్లీ శస్త్రచికిత్స చేతి తొడుగులు సేకరణ స్కామ్
- Aadhar ఆధార్ స్కామ్
- BEML గృహ నిర్మాణ సంఘం స్కామ్
- MSTC బంగారం ఎగుమతి స్కామ్ – రూ॥464 కోట్లు
- టిన్ స్కామ్
- Nayagaon (పంజాబ్) భూ కుంభకోణం

## 2011లో కుంభకోణాలు

- ఉత్తర ప్రదేశ్ NRHM స్కామ్ – రూ॥10,000 కోట్లు
- ISRO బ్యాండ్ స్కామ్ – రూ॥200.000 కోట్లు
- NTRO స్కామ్ – రూ॥ 800 కోట్లు
- కేజీ బేసిన్ చమురు స్కామ్

- గోవా మైనింగ్ స్కామ్
- బళ్ళారి మైనింగ్ స్కామ్
- బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్– రూ။3.207కోట్లు
- హిమాచల్ ప్రదేశ్ HIMUDA స్కామ్
- పూనే గృహస్కామ్
- పూనే భూ కుంభకోణం
- ఒరిస్సా పల్స్ స్కామ్ – రూ။ 700 కోట్లు
- కేరళ ఇన్వెస్ట్ స్కామ్ – రూ။1,000 కోట్లు
- ముంబై అమ్మకపు పన్ను మోసం – రూ။1,000 కోట్లు
- మహారాష్ట్ర విద్య స్కామ్ – రూ။ 1,000 కోట్లు
- మహారాష్ట్ర ప్రజాపంపిణీ వ్యవస్థ (PDS) స్కామ్ –
- ఉత్తర ప్రదేశ్ TET స్కామ్
- ఉత్తర ప్రదేశ్ గ్రామీణ ఉపాధి హామీ (MGNREGA) స్కామ్
- ఒడిషా గ్రామీణ ఉపాధి హామీ పనుల (MGNREGA) స్కామ్
- భారత వైమానికదళం భూ కుంభకోణం
- టాట్రాస్కామ్ – రూ။ 750 కోట్లు
- బీహార్ సౌర దీపం స్కామ్ – రూ။ కోట్లు
- బిఎల్ కశ్యప్ – EPFO స్కామ్– రూ။ 169 కోట్లు
- అస్సాం విద్య స్కామ్ –
- స్టాంప్ పేపర్ స్కామ్ రూ။ 234 కోట్లు
- పూనే ULC స్కామ్

## 2010లో కుంభకోణాలు

- 2G స్పెక్ట్రం స్కామ్ – రూ။ 176.000 కోట్లు
- ఆదర్శ్ హౌసింగ్ సొసైటి స్కామ్
- కామన్వెల్త్ గేమ్స్ స్కామ్
- ఉత్తరప్రదేశ్ ఆహార ధాన్యం స్కామ్ – రూ။ 35,000కోట్లు
- అసోమ్ 'నార్త్ కచార్ హిల్స్' స్కామ్ – రూ။1,000 కోట్లు
- అరుణాచల్ ప్రదేశ్ PDS స్కామ్– రూ။ 1,000 కోట్లు
- LIC గృహరుణ స్కామ్
- Belekeri పోర్ట్ స్కామ్
- ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్ (Emmar )స్కామ్–రూ။2,500 కోట్లు
- మధ్యప్రదేశ్ MGNREGA స్కామ్– రూ။9 కోట్లు
- జార్ఖండ్ ఉపాధి హామి MGNREGA స్కామ్
- ఇండియన్ ప్రీమియర్ లీగ్ కుంభకోణం
- కర్ణాటక భూ కుంభకోణం
- కర్ణాటక హౌజింగ్ బోర్డు స్కామ్
- Uttrakhand Citurgia భూ కుంభకోణం
- MCI లంచం కుంభకోణం
- చండీఘడ్ భూత్ స్కామ్

## 2009 లో కుంభకోణాలు

- మధుకోడా మైనింగ్ స్కామ్
- గోవా ప్రత్యేక ఆర్థిక మండలి (SEZ) స్కామ్
- బియ్యం ఎగుమతి స్కామ్ – రూ။ 2,500 కోట్లు
- ఒడిషా మైనింగ్ స్కామ్ – రూ။ 7,000 కోట్లు
- ఒడిషా వరి స్కామ్
- Sukhna భూ కుంభకోణం – డార్జిలింగ్
- వసుంధర రాజే భూ కుంభకోణం
- ఆస్ట్రల్ కోక్ స్కామ్ – రూ။ 1,000 కోట్లు
- గుజరాత్ VDSGCU చెరకు స్కామ్– రూ။ 187 కోట్లు



# కనపడని చెయ్యేదో...

- మైత్రీజ్వాల

***చెయ్యంటే గుర్తుకొచ్చింది. ఇవ్వాల్టి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు చెయ్యే కదా! 1952 మొదటి సార్వత్రిక ఎన్నికలనాడు ఈ చెయ్యి గుర్తు కమ్యూనిస్టుల 'ప్రొగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రెంట్'ది. కాడెడ్ల గుర్తు కాంగ్రెస్‌ది. మొండిచెయ్యి గుర్తుని ఉప్పలమ్మ అనే గ్రామదేవతగా కాంగ్రెస్‌వారు ఆ ఎన్నికల్లో ప్రచారం చేశారు. ఉప్పలం మొలిస్తే ఇక అంతే సంగతులని పీడిఎఫ్ గుర్తుని ప్రజలను భయభ్రాంతులను చెయ్యడానికి వాడుకున్నారు. కాని చాలామంది చెయ్యిగుర్తుతో పోటీ చేసిన చాలా చోట్ల గెలిచారు. ప్రజల అజ్ఞానాన్ని, నిరక్షరాస్యతని ఎన్నికల గుర్తులో కూడా వాడుకునే రాజకీయం ఆనాడే మొదలైంది. అలాంటిదే మరో సంఘటన చెప్పుకుందాం....***

అప్పట్లోనే కాంగ్రెస్‌వారు ఓటర్లకి ఇప్పట్లాగా డబ్బులు, మద్యం పంచకుండా కట్టుకునే 'పంచెలు' పంచారట. కమ్యూనిస్టుల దగ్గర పంచడానికేముంది? విప్లవం తప్ప. కనుక దాన్ని ఎలా ఎదుర్కోవాలా అని ఆలోచించి చివరికి ఒక మార్గం కనిపెట్టారు. కాంగ్రెస్ పార్టీ వారు పై నుండి పంచెలతోపాటు చొక్కాలు కూడా పంపారని కాంగ్రెస్ నాయకులు 'చొక్కాలు' నొక్కేసి వీళ్ళు వట్టి పంచెలే పంచుతున్నారని కమ్యూనిస్టులు ప్రచారం మొదలుపెట్టారు. మాకొచ్చే తాయిలల్లో సగం నొక్కేస్తారా అన్న ఆగ్రహంతో ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థులని ఓడించారని చెప్పుకుంటారు. ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నికల విచిత్రాలు ఎన్నెన్నో. **'శతకోటి ఎన్నికల దరిద్రాలకి అనంతకోటి ఉపాయలుగా'** దిన దిన ప్రవర్ధమానమౌతూ ఎన్నికల స్ట్రాటజీలు రోజు రోజుకి, ఎన్నికల ఎన్నికలకి మారుతున్నాయి. ఇవాల్టి ఎన్నికల అక్రమాల పరాకాష్టకి ఆనాడే బీజం పడింది. ఆ బీజం ఇంతింతై వటుడింతై అన్నట్లు మహావృక్షం అయింది. వాటి నీడన అవినీతి సామ్రాజ్యాలు విస్తరిస్తున్నాయి.

ఒకనాడు సమాజంలో రెండు పార్టీల మధ్య రెండు వర్గాల మధ్య పోరు సిద్ధాంతపరంగా వుండేది. వర్గనిర్మూలనా కార్యక్రమంలో గ్రామంలోని భూస్వామి, పెత్తందారు దోపిడీదారుగా కనిపించేవారు. మెల్ల మెల్లగా వ్యవసాయరంగం క్షీణిస్తూ పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందుతున్న క్రమంలో పరిశ్రమ యజమాని, కార్మికులు ఉద్యమాలకి కేంద్ర బిందువులయ్యారు. ఆనాడు దోపిడీ అంటే వ్యవసాయ, భూస్వామ్య, పారిశ్రామిక రంగాలలో కనపడేది. అక్కడ వర్గ శత్రువు ప్రత్యక్షంగా కనపడేవాడు. దోపిడీ స్వరూపం మెల్ల మెల్లగా మారుతుంది. రాజకీయ అధికారాన్ని నిచ్చెనగా వాడుకునే నయాదోపిడీ మొదలైంది. ఒకనాడు ప్రజలను పీడించి వారికి అందే లబ్ధిని ప్రత్యక్షంగా దోపిడీ చేసే రాజకీయ వ్యవస్థ దోపిడీ స్వరూపాన్ని మార్చుకుంది. దీంతో రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. గతంలో ఎవరు ఏ పార్టీ అంటే గీత గీసినట్లు వారి పేరు చెప్పగానే టకీమని చెప్పేవాళ్ళం. కాని ఇవాళ అవే పేర్లు చెప్తే ప్రస్తుతం వాళ్ళు ఏ పార్టీలో వున్నారో గుర్తుకు తెచ్చుకోవాల్సి వస్తుంది. గ్రామాల్లో రాజకీయ కార్యకలాపాలు చురుగ్గావున్న రోజుల్లో ప్రపంచ రాజకీయాల గురించి చర్చ జరిగేది. అందుకే రష్యాలో వర్షం పడితే ఇండియాలో కమ్యూనిస్టులు గొడుగులు పట్టుకుంటారని ఒక సెటైర్ కూడా వుండేది. కాని మన పక్కన ఏం జరుగుతుందో తెలుసుకోలేనంత ఊబిలో సా.రా పార్టీలు ప్రజల్ని కూరుకుపోయేలా చేస్తున్నారు. నీకు కావాల్సివన్నీ ఇస్తాం, మేం దోచేంత దోస్తాం అంటున్నారు. మా దోపిడీకి అడ్డం రానంతకాలం మీకు రూపాయికి కిలో బియ్యం, పెన్షన్లు, స్కాలర్‌షిప్‌లు లాంటివన్నీ ఇస్తాం. పైగా మీరు స్పృహలో వుండకుండా తాగినంత మద్యం పోస్తాం. ఎన్నికలప్పుడైతే ఫ్రీగా పోస్తాం. తరువాత మీ చావు మీది. మా దోపిడీకి మాత్రం అడ్డం రావద్దంటున్నాయి సా.రా పార్టీలు.

బడ్జెట్‌లో రూపాయలు కాంట్రాక్టులు, కమీషన్లు మాకు సరిపోవు. ఏకంగా భూమిని, గనుల్ని, తీరాన్ని, ఇసుకను, చివరికి గాలిని అమ్మేస్తాం. వేం ఆకాశహార్మ్యాలు నిర్మించుకుంటాం. వాటి నీడన మీరు గుడిశలు వేసుకోండి. పొరపాటున కూడా మా అద్దాల మేడ వైపు చూడకండి. ఆకాశమంత ఎత్తులో మేం పాతాళం లోతుల్లో మీరు ఉండాల్సిందే. మాకు పార్టీలు లేవు. కులాలు లేవు. మతాలు లేవు. అన్ని కలగాపులగంగా కలిసిపోయాయి. మిగిలింది ఒక్కటే దోపిడీ రాజకీయం. ఇందులో దండుకున్నోడికి దండుకున్నంత. దూరంగా రేడియోలో పాత పాట విన్పిస్తుంది. **కనపడనీ చెయ్యేదో ఆడుతుంది నాటకం ఈ నాటకంలో నీవూ నేనూ పాత్రదారులం....ఆ కనపడని చెయ్యిని పట్టుకుందామా? ఆ కనపడని చెయ్యి పట్టుకుంటే నాటకం బయటపడుతుంది. అసలు సూత్రధారులు అప్పుడు జైళ్ళల్లో వుంటారు. అంతదాకా కనపడని చెయ్యి నాటకం ఆడిస్తూనే వుంటుంది.** ◆

# కుంగిపోతే కూలిపోతాం

- నీనా వ్యాస్

నాలుగేళ్ల క్రితం భారత్ నిజంగానే వెలిగిపోతున్నట్లు కనిపించింది. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలన్న ప్రాతిపాదనకు మద్దతు ఇస్తున్నారా లేదా అనే ప్రశ్న మన దేశాన్ని సందర్శించే విదేశీ ప్రభుత్వాధినేతలకు ఎదురయ్యేది. 2008-09లో అగ్రస్థాయి అణ్వస్త్ర దేశాల సరసన చేరాక, భద్రతా మండలిలో భారత్‌కు చోటుదక్కే సమయం ఇంకెంతో దూరంలో లేదనిపించింది. కనీసం అలాంటి నమ్మకమైనా కలిగింది.

చైనాతోపాటు భారతదేశం మాత్రమే అత్యధికంగా విదేశీ పెట్టుబడులను ఆకర్షించిన మాట నిజం కాదా? భారత ఆర్థిక వృద్ధిరేటు చైనాను మించిపోయే పరిస్థితి ఏర్పడలేదా? అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా భారత్ త్వరలోనే అవతరించగలదని, మళ్లీ, పూర్వ వైభవం సాధించగలదని అనిపించింది. వివిధ గణాంక వ్యవస్థలు భారత వృద్ధిరేటు తక్కువేనని పెదవి విరిచిన సమయంలో 2010లో నిజానికి భారత వృద్ధిరేటు చైనాను దాటిందని ' దిఎకనమిస్ట్' పత్రిక 15 ఏప్రిల్ 2011 నాటి సంచికలో వెల్లడించింది. 2010లో చైనా వృద్ధిరేటు 10.3 శాతం. భారత్ 10.4శాతం వృద్ధిరేటుతో దాన్ని అధిగమించిందని అది తెలిపింది. ఇతర గణాంక సంస్థలు భారత ఆర్థిక వృద్ధిని లెక్కించడానికి జాతీయ ఆదాయాన్ని చైనా విషయంలో వ్యయాన్ని పరిగణనలోకి తీసుకున్నాయని, ఒకే ప్రమాణాన్ని పాటిస్తే భారత ఆర్థిక వృద్ధి రేటు 10.4 శాతమని అవీ లెక్కతేల్చవనీ ఆ పత్రిక స్పష్టం చేసింది. అదే పత్రిక గత నెల (15 జూన్ 2012 సంచికలో) ప్రచురించిన రెండు వ్యాసాల్లో భారత్‌కు సంబంధించి పూర్తిగా భిన్నమైన దృశ్యాన్ని ఆవిష్కరించింది. స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)కి సంబంధించిన గణాంకాలు నిరాశాజనకంగా ఉండటంతో భారత్ బంగారంలాంటి అవకాశం కోల్పోయిందంటూ ఆ పత్రిక విమర్శలు గుప్పించింది. 2020 నాటికి పనిచేసే వయసులో ఉండేవారి సంఖ్య చైనాలో కన్నా భారత్‌లో అనేక రెట్లు ఎక్కువగా ఉంటుందని, జనాభా పరమైన ఈ సానుకూల పరిస్థితి వల్ల అప్పటికి చైనాను అధికమించే అవకాశం భారత్‌కు ఉంటుందని జోస్యం చెప్పింది.

నాలుగేళ్లనాడు మనకు అంతా బాగుందని అనిపించింది. అవినీతి కనబడలేదు. మన రాజకీయ నాయకులంతా సచ్చీలురుగానే కనిపించారు. నిరక్షరాస్యులు కానీ, అన్నమో రామచంద్రా అంటూ అల్లాడుతున్న అభాగ్యులు కానీ మనకు గుర్తుకు రాలేదు. ఆర్థికంగానూ, సైనికంగానూ తగినంత అభివృద్ధి సాధించందే భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం దక్కే అవకాశాలు లేకపోయినప్పటికీ ఆ విషయాన్ని కావాలనే విస్మరించాం.

పట్టుదలతో మనం కొంత పురోగతి సాధించిన మాట నిజమే. లక్ష కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగాం. ఒక దశలో తొమ్మిది నుంచి 10 శాతం దాకా వృద్ధిరేటును అందుకొనగలిగాం. దీన్నే ఆధారం చేసుకుని అందలాలపై కలలు కన్నాం. మన చుట్టూ ఉన్న వాస్తవాన్ని మరచిపోయాం. నిరక్షరాస్యత, దారిద్ర్యాలకు తోడుమౌలిక రంగాల్లో నిపుణులైన మానవ వనరుల కొరత వల్ల వృద్ధి రేటు మందగించింది. ఇన్నాళ్లూ మనం మరచిపోయినవన్నీ ఇప్పుడు గుర్తుకొస్తున్నాయి. ఇదో విపరీతం. 'మనది ప్రపంచంలోనే అత్యంత అవినీతిమయదేశం. మన నదులన్నీ కాలుష్య కాసారాలై, శుష్కించిపోతున్నాయి. గాలి విషతుల్యం. ఆర్థిక వ్యవస్థ పతనమవుతోంది. ప్రభుత్వం అచేతనంగా పడి ఉంది. ప్రతిపక్షాలు కుమ్ములాడుకుంటున్నాయి. తయారీ రంగం ఈ దశాబ్దకాలంలో ఎన్నడూ లేనంతగా మందగించింది. రాజకీయాలు ఛిద్రమయ్యాయి. ఇలాంటి విషయాలన్నీ ఇప్పుడు మనకు గుర్తుకొస్తూ, భయపెడుతున్నాయి. ఇవన్నీ అభివృద్ధిని దెబ్బతీసేవేనన్న స్పృహ కలవరం కలిగిస్తోంది.

పరిస్థితులు ఏమీ బాగా లేని మాట నిజమే. ప్రభుత్వం స్తంభించింది. కార్యనిర్వాహక వ్యవస్థ పనిచేయడలేదు. విచారణలు, తీర్పుల్లో విపరీత జాప్యంతో న్యాయవ్యవస్థ అప్రతిష్టపాలవుతోంది. ప్రజాస్వామ్య సౌధానికి నాలుగో మూలస్తంభంగా ఉన్న పత్రికా వ్యవస్థ రాజకీయాల్నే శాసించే స్థాయికి చేరుకుంది. అరబ్ విప్లవం తరహాలో మన దేశంలోనూ ప్రజా విప్లవం పర్యవసానంగా అక్కడ ముస్లిం మతవాద ప్రభుత్వం ఏర్పాటైంది. ప్రమాద ఘంటికలు మోగుతున్నా మేల్కొనకపోతే ఎలా? మన దేశంలో అలాంటి విప్లవం వస్తే అంతా సానుకూల పరిణామాలే సంభవిస్తాయని ఎలా చెప్పగలం? రాజకీయ నాయకుల్ని ఉరితీయాలంటున్న అన్నా బృందం, మోసగాళ్లు, నేరగాళ్లతో కూడుకున్న పార్లమెంటు మన

కెందుకు అన్ని ప్రశ్నిస్తోంది. మన ఇరుగు పొరుగు దేశాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థల్ని బలహీన పరిచిన దరిమిలా సైన్యం, న్యాయ వ్యవస్థలు విజృంభిస్తూ ఎలాంటి పరిస్థితి సృష్టిస్తున్నాయో గమనించకపోతే ఎలా? నాలుగేళ్లనాటి మన అత్యుత్సాహం వాస్తవాల మీద ఆధారపడిందేనా? ప్రస్తుత నైరాశ్యం ప్రభుత్వ చేతకానితనం ఫలితమేనా? అనేక ఏళ్లుగా ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న పశ్చిమదేశాలు, 0.1శాతం వృద్ధిరేటు పెరిగినా పండగ చేసుకొంటున్నాయి. అయిదేళ్లుగా ఎంతో మెరుగ్గా ఉన్న మన ఆర్థిక వ్యవస్థ పనితీరు ఒక్క సారిగా దిగజారి 6.5శాతం వృద్ధిరేటుకు పడిపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ప్రభుత్వం బాగా పనిచేసి ఉంటే, గట్టి నిర్ణయాలు తీసుకొని ఉంటే పరిస్థితి కొంత మెరుగ్గా ఉండేదని వేరే చెప్పనక్కర్లేదు. ఒక అడుగు ముందుకేస్తున్న ప్రభుత్వం, రెండడుగులు వెనక్కి వేయడం వల్లే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

దేశంలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయన్నది వాస్తవం. దీన్ని ఎవరూ కాదనరు. అయినప్పటికీ, 2011 ఏప్రిల్ నుంచి 2012 జనవరి మధ్య పది నెలల కాలంలో దేశంలోకి 3800 కోట్ల డాలర్ల మేరకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) ప్రవహించాయని, అంతకు ముందు 12 నెలల కాలంలో వచ్చిన 3300 కోట్ల డాలర్ల పెట్టుబడులతో పోలిస్తే ఇది ఎక్కువేనని భారతీయ రిజర్వుబ్యాంకు (ఆర్‌బీఐ) గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దీన్ని బట్టి చూస్తే పరిస్థితిని మెరుగు పరచుకునే అవకాశాలు ఉన్నట్టే కదా! 2008లో ఆర్థిక వ్యవస్థ ఎంతో బాగుందనుకుంటున్నప్పుడు ఉగ్రవాదం మన ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. ముంబయి మీద ఉగ్రవాదుల దాడి మన బలహీనతల్ని బయటపెట్టింది. 2001లో ఉగ్రవాద దాడులకు సంబంధించి 6000 సంఘటనలు చోటు చేసుకోగా, 2010లో అవి 2000 కాన్న తగ్గాయి. ఇది పురోగతే కదా? ఉత్థానపతనాలు ప్రతిచోటా ఉంటాయి. గత మూడేళ్లుగా పరిస్థితి దిగజారినంత మాత్రాన పూర్తిగా కుంగిపోవలసిన అవసరలేదు. ద్వైదీభావం విడనాడి సానుకూల దృక్పథంతో మనం ముందడుగు వేయాల్సిన సమయమిది. ◆

(ఈనాడు సౌజన్యంతో...)

---

(31వ పేజీ తరువాయి)

# ....వారసత్వ రాజకీయాలు సిగ్గుచేటు

***తిడుతూ కూర్చుంటే సరిపోదు : రాధాకృష్ణ***

రాజకీయ వ్యవస్థల్లో కుళ్లు, కుతంత్రాలు, అవినీతి వ్యవస్థలను తిడుతూ ఇంట్లో కూర్చుంటే సరిపోదని, దానినంతటినీ కడిగేసే దిశగా విద్యార్థులు ముందడుగేయాలని వేమూరి రాధాకృష్ణ పిలుపునిచ్చారు. "వ్యవస్థలు, సమస్యల మీద విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి. సమాజానికి మేలు జరిగేలా యువత ముందుకు సాగాల్సిన తరుణమిది" అని పేర్కొన్నారు. రాజకీయాల్లో నేరస్థుల సంఖ్య పెరిగిందని, అలాంటివారు ఎన్నికల్లో పాల్గొనకుండా.. ఎన్నికల కమీషన్ తగిన నియమావళిని రూపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అవినీతిపరులైన ప్రజాప్రతినిధులను రీకాల్ చేసే అవకాశం ఉండాలన్నారు. "నేరస్థులను ఆరాధించే గుణం మారాలి. మీలాంటి వాళ్ళు మాకు అక్కర్లేదని స్పష్టంగా చెప్పగల తత్వం రావాలి. మీ గురించి ఎవరు ఆలోచిస్తారో అలాంటి వారినే ఎన్నుకోవాలి. లేదంటే వచ్చేతరం భవిష్యత్ దెబ్బతింటుంది" అని రాధాకృష్ణ హెచ్చరించారు. మీడియాపై కూడా ఎగతాళితో కూడిన విమర్శలు పెరుగుతుండడం సమంజసం కాదని చెప్పారు. బెయిల్ ఫర్ సేల్ కేసులో హైకోర్టు నేరుగా తన జడ్జీలనే అరెస్టు చేయించిందని, దేశ చరిత్రలో ఇలాంటి చర్య ఇదే ప్రథమమని రాధాకృష్ణ తెలిపారు. విద్యార్థులు తమలోని నాయకత్వ లక్షణాలపై స్వయంగా బేరీజు వేసుకుని ఆ దిశగానే తదుపరి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

***అంత చేవ లేనివాళ్లమా... : జేపీ***

"సమాజంలో పెరుగుతున్న అవినీతి, ఆశ్రిత పక్షపాతాన్ని నిలదీసే ధైర్యం మనకు లేదా? అంత చేవలేని వాళ్లమా? ఏదో ఒకటి తేల్చుకోండి. స్వరాజ్యం కావాలో.... స్వాహారాజ్యం కావాలో నిర్ణయించాల్సింది విద్యార్థులే" అని జయప్రకాష్ నారాయణ అన్నారు. 'డబ్బుంటేనే నాయకత్వమా? అబద్ధాలు చెబితేనే నాయకులా? అలాంటి వారినే ప్రజలు ఎందుకు ఆదరిస్తున్నారు. అంటూ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఇప్పుడున్న రాజకీయాలను చూస్తూ బానిసల్లా బతకాలా, సమాజాన్ని ఉద్ధరించేందుకు తిరగబడాలా అనేది కూడా తేల్చుకోవాలని జేపీ స్పష్టం చేశారు. ◆

# ఇందిరమ్మ బాట ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గట్టెక్కిస్తుందా?

- డి.వి.వి.యస్. వర్మ

ఉప ఎన్నికలలో పరాజయం పాలైన తర్వాత నేరుగా జనంలోకి వెళ్లాలన్న తలంపుతో ఇందిరమ్మ బాటకు ముఖ్యమంత్రి రూపకల్పన చేశారు. తొలివిడతగా తూర్పు గోదావరి జిల్లాలో స్వయంగా ముఖ్యమంత్రే ఈ కొత్తబాటకు శ్రీకారం చుట్టారు. అన్నం ఉడికిందో లేదో తెలుసుకోడానికి ఒక్క మెతుకు చాలు అన్నట్లుగా ఇందిరమ్మ బాట ఫలితాలను విశ్లేషించుకోడానికి తూర్పుగోదావరి పర్యటన సరిపోతుంది. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించి మెరుగైన పాలన అందించేందుకే ఇందిరమ్మబాట ప్రారంభించినట్టు ఆయన ప్రకటించారు. వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకోవడం ఈ బాట ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలను ప్రభుత్వ పథకాలుగా ప్రజలు భావించకపోవడం వల్లే వారి అభిమానాన్ని ఎన్నికల్లో చూరగొనలేకపోయామని అందుకోసమే ఈ పర్యటనగా ప్రకటించుకున్నారు.




తూర్పుగోదావరి జిల్లా ఏజన్సీలో ముసురుమిల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో సంభాషణలు చేశారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. రాత్రి అక్కడే బసచేశారు. నిజానికి ఆశ్రమ పాఠశాలల్లో వసతి గృహాల స్థితి అధ్వాన్నంగా వుంది. టాయిలెట్లు, స్నానాల గదుల స్థితి, నేలమీద పిల్లల పడకల స్థితి, అక్కడ పెట్టే భోజనం నాణ్యత ఎంత దారుణంగా వున్నాయో నిజంగా ముఖ్యమంత్రి తెలుసుకోవాలంటే ఆయన కూడా అవే టాయిలెట్లను, స్నానాల గదులను, నేలమీద పడకను స్వయంగా అనుభవించి వుంటే తమ పథకాలు ఎలా వున్నాయో అర్థం అయ్యేవి. అంతేకాని పిల్లలతో ముఖ్యమంత్రి భోజనానికి ప్రత్యేక విందు ఏర్పాట్లు, ఆయన నిద్రించటానికి ప్రత్యేక ఎ.సి. గది ఏర్పాటు చేయించుకుంటే క్షేత్రస్థాయి సమస్యలు ఎలా అనుభవంలోకి వస్తాయి? అలాగే ఉపాధి హామీ కూలీలతో సహపంక్తి భోజనం తంతు సాగింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిబిరంలో మహిళా శాసనసభ్యులు వడ్డిస్తుండగా ముఖ్యమంత్రి విందు ఆరగించారు. అందుకే ముఖ్యమంత్రులు, మంత్రులు ఎన్నిసార్లు పర్యటనలు చేస్తున్నా క్షేత్రస్థాయి వాస్తవాలు స్వానుభవంలోకి రాకుండా పోతున్నట్లు కనిపిస్తున్నది.

గతంలో యన్.టి.రామారావు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఇలాంటి పర్యటనలే చేశారు. ఆయన కోసం ప్రత్యేక వంటకాలు, ఒక ఎ.సి. కుటీరం వగైరాలతో సాగించారు. ఇలాంటి పర్యటనలు నేతల్ని ప్రజలతో మమేకం చెయ్యకపోగా ఇది ఒక ప్రచార తంతుగానే మిగిలిపోతున్నది.

ఇక రెండోది ఇందిరమ్మబాట తన వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకోడానికి కాదని ప్రకటించుకున్నా జరిగిన తీరు ఆ ప్రకటనను అపహాస్యం చేసేదిగా సాగింది. ప్రభుత్వ పథకాలన్నీ వై.యస్. పేరుమీద సాగినందువల్ల నష్టం జరిగిందని భావించిన సర్కారు ఇప్పటి ప్రచారంలో మళ్లీ అదే బాట పట్టింది. ప్రభుత్వం ముద్రించిన ఇందిరమ్మబాట లోగోలో ప్రస్తుత ముఖ్యమంత్రి ఫొటో పెట్టడం, 108 వాహనంపై రాజీవ్‌గాంధీ ఫొటోతోపాటు ముఖ్యమంత్రి ఫొటోను ముద్రించడం, రేషన్ షాపుల దగ్గర ఇలాంటి పోస్టర్లే దర్శనమిచ్చినట్లు వార్తలొచ్చాయి. ఇది రాజశేఖర రెడ్డి నడిచినబాటే తప్ప ప్రభుత్వ పథకాలుగా ప్రచారం చేసే రూటు కాదని స్పష్టం అవుతున్నది.

ఇక ఎక్కడి సమస్యలకు అక్కడే పరిష్కారం అంటూ ఆర్భాటంగా ప్రకటనలు చేసిన ముఖ్యమంత్రి ఇందిరమ్మ బాటలో కొంత మాట మార్చారు. వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని, పని జరగకపోతే ఒక కార్డుముక్క రాసి పడెయ్యమని సూచించారు. కోనసీమ రైతుల సమస్యలపై ఇలాంటి అనునయం కూడా ప్రదర్శించకుండా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ బాట పేరుతో ముఖ్యమంత్రి ప్రజల దగ్గరకు వెళ్ళారు. సమస్యలు విన్నారు. పరిష్కారాలను వాయిదా వేశారు. సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మిగిలాయి.

ప్రభుత్వ పథకాల అమలు తీరు, వివిధ స్థాయిలలో ప్రజల

సమస్యలు ముఖ్యమంత్రికి, మంత్రులకు, శాసన సభ్యులకు తెలియని అంశాలు కావు. ఎందుకంటే ఈ సమస్యలు హఠాత్తుగా ఈ రోజునే పుట్టుకొచ్చినవి అంతుచిక్కనివి కావు. ప్రభుత్వాలకి ముందుచూపు లేకపోవడం, పరిష్కారమార్గాలు తెలియకపోవడం అసలు సమస్యగా కనిపిస్తున్నది. ఉదాహరణకి ప్రతి సంవత్సరం జూన్ నెలలో పాఠశాలలు తెరుస్తారని అందరికీ తెలుసు. సుమారుగా ఎంతమంది పిల్లలున్నదీ తెలుసు అయినా పాఠశాలలు తెరిచేనాటికి పుస్తకాలు వుండవు, యూనిఫాంలు వుండవు. జూన్ నెలలో వర్షాలు పడతాయని అందరికీ తెలుసు. రైతులకు అదే అదను అని తెలుసు. అయినా విత్తనాలు వుండవు. వున్నా అందవు. అందుచేత ఇంత నిర్దిష్టంగా తెలిసిన సమస్యలకే ప్రభుత్వాల దగ్గర పరిష్కారాలు వుండడం లేదంటే అది పాలనలోని అసమర్థతకి అద్దం పడుతున్నది.

**బాటలు ఎన్నికల్లో గట్టెక్కిస్తాయా?**

రాష్ట్రంలో గత 15-16 సంవత్సరాలుగా అందరు ముఖ్యమంత్రులు తలోబాట చేపట్టిన వారే, యన్.టి.ఆర్. ముఖ్యమంత్రిగా ప్రజల వద్దకు పాలన పేరుతో తనదైన బాటను ప్రారంభించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా జన్మభూమితో సహా పలు బాటలు ఎడతెరిపి లేకుండా నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి రచ్చబండలు, పల్లెబాటలు సాగించారు. ఇప్పుడు కిరణ్‌కుమార్ రెడ్డి ఇందిరబాట పట్టారు. ఈ బాటలన్నీ ప్రజల కోసం చేపట్టినట్టు, ఎక్కడి సమస్యలకు అక్కడ పరిష్కారం కోసం ఉద్దేశించినట్లు ప్రకటించినవే. కాని ఈ బాటల వెనక వున్న లక్ష్యం వేరు. ప్రజల దృష్టిలో తామే సమస్యలు పరిష్కరించే హీరోలు కావాలని, అది తమ నాయకత్వాన్ని స్థిరపరుస్తుందని, తమ పార్టీకి ఓట్ల వర్షం కురిపిస్తుందనీ వీరందరి విశ్వాసంగా కనిపిస్తుంది. అయితే ప్రజలకు కావాల్సింది బాటలు కాదు. వారికి చేతలు కావాలి. వారికి ఎక్కడి సమస్యలు అక్కడ తక్షణం పరిష్కారం కావడం ముఖ్యం. అందుకే ఏడాదికోసారి ప్రభుత్వాలు చేసే ఈ బాటల కోసం నిరీక్షించి వీరి రాకకోసం ఎదురుచూడరు. అయినా ఆశ చావక ఇలాంటి బాటలు వచ్చినప్పుడు ప్రజలు వినతి పత్రాలు ఇస్తూనే వుంటారు. వాగ్దానాలే తప్ప పరిష్కారాలు కావడం లేదని ప్రజలకు తెలుసు.

**సుపరిపాలనా సూత్రాలు :**

ఎందరు ముఖ్యమంత్రులు మారుతున్నా, ఎన్ని బాటలు నిర్వహిస్తున్నా, అందరూ సుపరిపాలనా సూత్రాలను విస్మరిస్తూ వచ్చారు. అందుకే సమస్యలు పేరుకుపోతున్నాయి. ప్రజలలో పాలనపట్ల తీవ్రమైన అసంతృప్తి పెచ్చరిల్లుతున్నది.

**మొదటిది:** ప్రతిబాటలోనూ ప్రజలు లక్షలాదిగా వినతి పత్రాలు సమర్పిస్తున్నారంటే ప్రభుత్వ పాలనాయంత్రాంగం పనిచేయడంలేదని అర్థం. దాని అసమర్థతకు, అవినీతికి ఇది దర్పణం. పరిపాలనలో జవాబుదారీతనం పూర్తిగా లోపించినట్లు లెక్క. దీనికి కేవలం పాలనాయంత్రాంగాన్ని నిందించి ప్రయోజనం లేదు. ఎక్కడికక్కడ నిర్ణయాలు తీసుకోడానికి వీలుగా బాధ్యతల్ని, అధికారాలని నిర్దిష్టంగా వారికి దఖలు పర్చకపోవడం ప్రధాన కారణం. అందుకే సమస్యల్ని పైపైకి తోసెయ్యడం తప్ప ఎక్కడికక్కడ పరిష్కరించడం వారికి తప్పనిసరి బాధ్యత కావడం లేదు. అందుచేతనే జిల్లాలో కలెక్టరు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చుట్టూ సమస్యలన్నీ తిరుగుతున్నాయి.

**రెండోది :** ప్రజలు నివసించేచోట బలమైన, సాధికారత గల స్థానిక ప్రభుత్వాలు లేకపోవడం పంచాయితీలను, మున్సిపాలిటీలను గత 20 ఏళ్లుగా అన్ని ప్రభుత్వాలు ఉత్సవ విగ్రహాలుగా మిగిల్చాయి. వాటికి అధికారాలు, నిధులు, సిబ్బందిని బదలాయించకుండా జీవచ్ఛవాలను చేశాయి. ప్రజలకు మంచినీరు, స్థానిక రోడ్లు, ఇళ్లు, మరుగుదొడ్లు, రేషన్‌కార్డులు, ఇతర సంక్షేమ పథకాల అమలు, పాఠశాల విద్య, ప్రాథమిక ఆరోగ్య సేవలు వంటి దైనందిన అవసరాలను అవి తీర్చగల స్థితిలో లేకుండా చేశారు. ప్రజల దరఖాస్తులలో అత్యధికం వీటికి సంబంధించినవే. స్థానికంగానే నిర్ణయాధికారం వుంటే ఎక్కడి సమస్యలకు అక్కడే పరిష్కారాలు తక్షణం లభిస్తాయి.

ఇక చివరిదీ ముఖ్యమైనదీ గత రెండు దశాబ్దాలుగా రాష్ట్రంలో యం.ఎల్.ఎ.ల రాజ్యం నడుస్తున్నది. ముఖ్యమంత్రులు వీరి గొంతెమ్మ కోర్కెలను తీర్చకుండా పాలించలేని అస్థిర పరిస్థితి వల్ల వారికి నియోజకవర్గాలను ధారాదత్తం చేస్తూ వచ్చారు. స్థానిక పోలీసు స్టేషన్ తహశీల్ కార్యాలయం, మండల పరిషత్ ఆఫీసుల యంత్రాంగం వివిధ పథకాలన్నింటినీ శాసనసభ్యుల గుప్పెట్లో పెట్టారు. వారి అనుమతి లేకుండా, మంజూరు లేకుండా ఏ చిన్న పనీ జరగని స్థితి నెలకొంది దీంతో పరిపాలన పూర్తిగా భ్రష్టుపట్టింది.

ఈ పరిస్థితిని చక్కదిద్దడమే తక్షణ కర్తవ్యం కావాలి. సుపరిపాలనా సూత్రాలను విస్మరిస్తే పరిస్థితిలో ఎలాంటి మార్పు వుండదు. అందుకే ఎందరు ముఖ్యమంత్రులు ఎన్ని బాటలు పట్టినా ప్రజలు వారిని ఇంటిదారి పట్టిస్తూనే వున్నారు. ◆

# విద్యుత్‌పై చిత్తశుద్ధిలేని ప్రభుత్వాలు : జేపీ

విద్యుత్ గ్రిడ్‌లు కుప్పకూలి దేశజనాభాలో జనాభాలో సగంమందికి విద్యుత్‌సరఫరా నిలిచిపోవటానికి విద్యుత్‌రంగంలో వరుస ప్రభుత్వాల దశాబ్దాల నిర్లక్ష్యమే కారణమని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. దాదాపు 300 సంవత్సరాలకు సరిపడా బొగ్గునిల్వలు భారత్‌కు ఉన్నా, ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవటం వల్ల మనకు తీవ్ర ఇంధనకొరత ఏర్పడిందన్నారు. పాలకుల ఓటుబ్యాంకు రాజకీయాల పుణ్యమాని... బిలియన్ల డాలర్ల బంగారాన్నే కాకుండా 13కోట్ల టన్నుల నల్లబంగారాన్ని (బొగ్గు) కూడా దిగుమతి చేసుకునే విచిత్రజాతిగా మనం తయారయ్యామన్నారు.

అతితక్కువ కాలుష్యంతో, కాలుష్యనివారణకు తగిన ఏర్పాట్లతో విద్యుదుత్పత్తిని, అభివృద్ధిని సాధించాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు చేపట్టాలని జేపీ అన్నారు. విశాఖపట్నం వద్ద ఏర్పాటు చేసిన సింహాద్రి పవర్‌ప్లాంట్ పూర్తిగా రాష్ట్రానికే విద్యుత్ సరఫరా చేసే ప్లాంట్ అని, అయితే దాని నుంచి వెలువడే బూడిద చుట్టుపక్కల అనేక గ్రామాల ప్రజల ఆర్థిక, సామాజిక జీవితాల్ని దెబ్బతీసిందని అన్నారు. కేవలం కొన్ని కోట్లు వ్యయం చేసి కాలుష్యనివారణకు ఆనాడే సమర్థవంతమైన చర్యలు తీసుకుని ఉంటే, ప్రజలలో విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు పట్ల ఈవేళ వ్యతిరేకత తలెత్తేదికాదని పేర్కొన్నారు.

ఎక్కువమందికి ఉపాధిని కల్పించే చిన్నపరిశ్రమలకు కోసం రూ. 100కోట్లతో విద్యుత్‌కొనలేని స్థితికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేరుకుందని, ఈవేళ రాష్ట్రప్రభుత్వం ఖాయిలాపడ్డ కంపెనీలా తయారైందని జేపీ అన్నారు. రైతుల పేరు చెప్పి రైతులకు ఏమాత్రం ప్రయోజనం లేని అసంబద్ధ ఎత్తిపోతల పథకాలను చేపట్టి, మెగావాట్‌కి ఇంతని చెప్పి లంచాలు మింగి విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు కుదుర్చుకుని, విద్యుత్ పంపిణీని పూర్తిగా అస్తవ్యస్తంగా, అవినీతిమయం చేసి చివరికి రాష్ట్రాన్ని పాలకులు విద్యుత్ సంక్షోభంలోకి నెట్టారని ధ్వజమెత్తారు. రాష్ట్రానికి 15,000 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటే, ప్రభుత్వం 66,000 మెగావాట్ల విద్యుదుత్పత్తి సాధిస్తామని ప్రభుత్వం అసంబద్ధంగా, పొంతన లేకుండా మాట్లాడుతోందన్నారు. బహిరంగ చర్చలో ప్రమాణాలు దిగజారటం, ప్రభుత్వాల విధానాలలో దివాళాకోరుతనం వల్ల పరిస్థితి తీవ్రతరమై విద్యుత్ సంక్షోభం రాష్ట్రానికి ఉరితాడుగా మారుతోందని, దాన్ని పరిష్కరించే సాహసోపేత చర్యల్ని రాష్ట్రప్రభుత్వం తక్షణం చేపట్టకపోతే మరో ఐదేళ్లలో రాష్ట్రం అంధకారంగా మారుతుందని హెచ్చరించారు. పోటీమార్కెట్ యుగంలో పరిశ్రమలు మన కోసం ఆగవని, ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిపోతాయని అన్నారు. విద్యుత్‌సంక్షోభాన్ని ఒకగంటలోనో, ఒకరోజులోనే పరిష్కరించలేమని, ప్రధానమంత్రితో మాట్లాడినట్లు, గ్యాస్ వచ్చేస్తోంది అని ముఖ్యమంత్రి చెప్పినంతమాత్రాన విద్యుత్ కొరత పోదని, ప్రజలకు ఊరటనిచ్చేందుకు అన్ని రాష్ట్రాల సీఎంలూ ఇదేమాట చెబుతారని అన్నారు. అందరూ విద్యుత్‌కోసం పట్టుబడితే గ్రిడ్‌లు విఫలమవటంతప్ప జరిగేదేమీ ఉండదని అన్నారు. విద్యుత్ సంక్షోభాన్ని పరిష్కరించే శక్తి తనకు లేకపోతే అన్ని పార్టీలనూ సమావేశపరిచి వాస్తవాలను బైటపెట్టి తగిన పరిష్కారాలను రూపొందించాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ◆

## అన్నా హజారే రాజకీయాలలోకి వస్తే స్వాగతిస్తాం : జేపీ

ఎన్నికల రాజకీయాలలోకి రావాలన్న అన్నా బృందం ఆలోచనలపై జేపీ స్పందిస్తూ... "వారి ప్రయత్నాల్ని లోక్‌సత్తా మనస్ఫూర్తిగా స్వాగతిస్తుంది. ఈ దేశంలో రాజకీయ మార్పు కోసం చేస్తున్న పోరాటం సుదూరమైనది, ఒంటరిగా సాగుతోంది. ఈ ప్రయాణంలో లోక్‌సత్తా కొంత దూరం ప్రయాణించింది. ఇంకా అనేక మైళ్లు వెళ్లాల్సి ఉంది. కొంత అవగాహన, దేశం పట్ల ప్రేమ ఉన్న పౌరులను ఉత్తేజపరిచి నూతన అభ్యుదయ రాజకీయాలకు ఒక కొత్త ఊపునిచ్చే శక్తి అన్నా హజారేకు ఉంది" అన్నారు.

ఇన్నేళ్ల తన అవగాహనతో, ఓ రాజకీయపార్టీగా తాను చేస్తున్న ప్రయత్నాలతో అన్నా హజారేకు సంపూర్ణ సహకారం అందించటానికి లోక్‌సత్తా సిద్ధంగా ఉందని జేపీ తెలిపారు. "మనందరం చాలా ఏళ్లుగా ఇదే బాటలో ప్రయాణిస్తున్నాం. కాకపోతే అది మనదైన భిన్నమైన, వేర్వేరు మార్గాలలో కావచ్చు. ఒక సమున్నత భారతదేశాన్ని నిర్మించటానికి మన ప్రయత్నాల్ని కలిసికట్టుగా, మరింత శక్తివంతంగా చేయటం భవిష్యత్తులో అవసరమైతే, అది జరగటం కోసం మనం చేయగలిగిందంతా చేద్దాం" అని జయప్రకాష్ నారాయణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# వాఘాబార్డర్

## స్వరాజ్యం చాలదు - సురాజ్యం కావాలి

- బండారు రామ్మోహన్‌రావు

***పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ పట్టణానికి 30 కిలోమీటర్ల దూరంలో పాకిస్థాన్, ఇండియా సరిహద్దుల్లో 'వాఘా' బార్డర్ ఉంది. అక్కడి మిలటరీ క్యాంప్‌లో ప్రతీరోజు సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు కవాతు చేస్తారు. అవతలి పక్క పాకిస్తాన్ మిలిటరీ కూడా ఇదేవిధంగా కవాతు చేస్తారు. దీనికి మనవైపు నుండి మన టూరిస్టులు అవతలిపక్క లాహోర్‌కి 20 కిలోమీటర్ల దూరం నుండి పాకిస్తాన్ టూరిస్టులు ఈ కవాతు చూడడానికి వస్తారు.***

కాశ్మీర్ నుండి తిరుగుప్రయాణంలో అమృత్‌సర్ చేరుకున్నాం. ఇండియా, పాకిస్థాన్ మధ్యన వాఘాబార్డర్‌లో జరిగే మిలటరీ కవాతు చూద్దామని ఎంత ఉరుకులు, పరుగులు పెట్టినా అమృతసర్ చేరేసరికి రాత్రి ఎనిమిదయింది. ఆ రోజుకి కవాతు చూసే అవకాశమే లేదు. జలియన్‌వాలాబాగ్ అప్పుడప్పుడే మూసేసారు. ఇక వెన్నెల్లో అమృతసర్ స్వర్ణదేవాలయం ఒకటే మిగిలింది. రాత్రి దీపకాంతుల వెలుగులో స్వర్ణ దేవాలయం మెరిసిపోతుంది. అది ఒక అద్భుతమైన అనుభూతి. అమృత్‌సర్‌లోనే బస. ఏమైనా కానీ మరుసటి రోజు జలివాలాబాగ్‌తో సహా వాఘా బార్డర్‌లో జరిగే కవాతును చూడాల్సిందే అని నిర్ణయించుకున్నాం. పొద్దున్నే జలియన్‌వాలాబాగ్‌ను చూసుకుని అమృత్‌సర్‌లో చూడాల్సినవన్నీ చూసినా టైం గడవడం లేదు. మధ్యాహ్నం రెండుగంటలకల్లా భోజనం చేసి వాఘాబార్డర్‌కి చేరుకున్నాం. కొత్త బిచ్చగాళ్ళం గనుక మొదటగా వెళ్ళింది మేమే. అప్పుడప్పుడే టూరిస్టుల తాకిడి మొదలవుతుంది గనుక రోడ్డుపక్కన చిల్లర దుకాణాలు సర్దు కుంటున్నారు. ఒక పోలీస్ చెక్‌పోస్టులో హవల్‌దార్‌తో బాతాఖాని వేసుకుని కూర్చున్నాను. టూరిస్టులను సాయంత్రం ఐదు అయితే కాని విడిచి పెట్టరని ఆయన మాతో చెప్పారు. ఆయన గదిలో ఫ్యాన్‌కింద కూర్చొబెట్టి మంచినీళ్ళు, టీ కూడా ఇప్పించారు. మెల్లమెల్లగా అక్కడి విశేషాలు తెలుసుకుంటున్నాను.. ఇరవై అంశాలతో ఒక సైన్‌బోర్డ్ రాసి వుంది. అందులో సరిహద్దులోకి విడిచిపెట్టగానే ఎలా వెళ్ళాలి? ఎలా కూర్చోవాలి? కవాతు జరుగుతున్నంతసేపు మనదేశభక్తిని



చాటుకునే స్లోగన్స్ మాత్రమే ఇవ్వాలని ఎదుటి దేశాన్ని కించపరిచే వ్యాఖ్యలు, సైగలు కాని చేయవద్దని సూచనల బోర్డులో రాసారు. కవాతు పూర్తయ్యాక తొక్కిసలాట లేకుండా బయటకు ఎలా రావాలో కూడా వివరించారు. సాయంత్రం నాలుగయ్యేకల్లా నాలుగైదువేల మంది టూరిస్టులు గుమిగూడారు. చిల్లరవ్యాపారస్తులకి వ్యాపారం జోరుగా సాగుతుంది. సరిగ్గా అయిదుగంటలకి ఒక్కసారిగా మన బార్డర్ ముందు గేట్లు తెరిచారు. పోలోమని అందరూ ఒక్కసారిగా దూరిపోయారు. అప్పటికే సైన్యం గుర్రాలమీద స్వారీ చేస్తూ స్త్రీలను, పురుషుల్ని వేరు వేరు వరుసల్లో పంపించారు. మూడు నాలుగు వేలకు మించి జనానికి సరిపడా అక్కడ స్టేడియం ఉంది. అందులోనే అందరం సర్దుకున్నాం. జూన్ నెల కావడంతో సాయంత్రం ఆరైనా కాని మధ్యాహ్నం సూర్యుడిలాగా మండిపోతుంది అక్కడ. కూర్చుంటే మంట, నిలబడితే చమట. దేశానికి పూర్తి పడమట వుండడం వల్ల అమృత్‌సర్‌లో రాత్రి ఎనిమిదయితే కాని చీకటి పడదు.

**'గురుర్‌బ్రహ్మా... గురుర్ విష్ణు... గురుదేవో మహేశ్వరా'**..... అంటూ హిందీ దేశభక్తి గీతం మొదలైంది. మన భూమిని పొగుడుతూ, మన దేశభక్తుల, అమరవీరుల త్యాగాన్ని గుర్తుచేస్తూ వరుసగా పాత హిందీ దేశభక్తి గీతాలన్నీ 'ప్లే' చేస్తున్నారు. ఆ పరిసరాల్ని పరీక్షగా చూసాను. మనవైపు గేటుకి మన జాతిపిత గాంధీజీ చిత్రపటం ఎగురతున్న మువ్వన్నెల జెండా ఆ పక్కన పాకిస్థాన్ బార్డర్‌లో ఎదురుగా పాకిస్తాన్ జాతిపిత జిన్నా చిత్రపటం రెండుపక్కలా మువ్వన్నెల జెండాలు, గేటుపై మూడు సింహాల విగ్రహాలు. ఆ తరువాత పాకిస్థాన్ బార్డర్ వైపు వాళ్ళ గేటు, పక్కనే పాకిస్థాన్ జాతీయపతాకం సగర్వంగా ఎగురుతుంది. ఒకనాడు అఖండభారత్ నుండి విడిపోయిన పాకిస్థాన్ ఇండియా మధ్యన అది నాకు కృత్రిమ సరిహద్దే అనిపించింది. దేశభక్తి గీతాల్లో జోష్ పెరుగుతుంది. కొత్త పాటలు వచ్చే కొద్దీ జనంలో ఉత్సాహం పెరిగింది. ఇండియా వైపు ఆరేడువేల మంది ప్రేక్షకులు దేశభక్తితో ఊగిపోతున్నారు. ప్రతీ పాటకి చప్పట్లతో తాళం వేస్తున్నారు. లేచి నృత్యం చేస్తున్నారు.ఆరడుగల ఎత్తున్న ఒకాయన తెల్లటి ఫ్యాంటు షర్టులో జాతీయజెండా పట్టుకుని ప్రేక్షకులకు ఎదురుగా నిలబడి సైన్యం తరుపున కార్యక్రమానికి వ్యాఖ్యతగా వ్యవహరిస్తున్నారు. అప్పుడప్పుడు ఆయన హిందూస్థాన్ జిందాబాద్, వందేమాతరం, భారత్‌మాతకి జై లాంటి స్లోగన్స్ ఇస్తూ ప్రేక్షకుల్ని గొంతు కలపమంటున్నారు. ఇంకా పెరేడ్ ప్రారంభానికి సమయం ఉంది. నేను నా చుట్టు ప్రక్కల వున్నవారిని పరిచయం చేసుకున్నాను. పంజాబీలే కాదు దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి వచ్చినవారు నాకు తారసపడ్డారు. వాళ్ళ బాషలు వేరు, మతాలు వేరు, కులాలు వేరు దేశభక్తి అనే అంశం మాత్రమే మా అందర్ని కలిపిందనిపించింది. పెరేడ్ కన్నా ముందు ప్రేక్షకుల నుండి కొందరు పిల్లల్ని, స్త్రీలను తీసుకుని వారికి జాతీయజెండాలిచ్చి పాకిస్థాన్ గేటు దాకా పరిగెత్తి వచ్చే అవకాశం ఇచ్చారు. అలా ఓ అరగంట సాగుతుంది. తరువాత మెల్ల మెల్లగా పాకిస్థాన్ వైపు కూడా ప్రేక్షకులు రావడం మొదలైంది. ఇండియా, పాకిస్తాన్ గేట్లు ఒక్కసారిగా తెరిచారు. పాకిస్తాన్ నుండి ఒక మిలిటరీ కమాండర్ మన పెరేడ్‌కి ముఖ్యఅతిథిగా వచ్చాడు. ఆయనను సాదరంగా ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందించి పాకిస్తాన్ అతిథులకు కేటాయించిన స్థానంలో కూర్చోబెట్టారు. కవాతు ఊపందుకుంటుంది. బ్యాండ్‌మేళం దేశభక్తి గీతాలను ఆలపిస్తుంది. అటుపక్క పాకిస్తాన్ పెరేడ్ కూడా మొదలయింది. ఇరుపక్షాల సైన్యం ఎదురెదురుగా సెల్యూట్ చేసుకుంటుంది. నా పక్కనున్న ఒకడికి దేశభక్తి వెర్రెత్తిపోయింది. పాకిస్తాన్ ముర్దాబాద్ అన్నాడు. ఒక్కగొంతు కూడా ఆయనతో కలవలేదు. పైగా నాతో సహా అందరం ఆ స్లోగన్‌ను ఖండించడమే కాక ఆయనను నోరు మూసుకోమన్నాం. మనదేశాన్ని పొగడదాం. ఎదుటిదేశాన్ని తెగడొద్దు అన్నారు మరొకరు. సాయంత్రం ఏడున్నరదాకా ఈ కవాతు సాగింది. సూర్యుడు అస్తమిస్తుంటే ఇరుదేశాల జాతీయపతాకాలని మెల్లగా అవనతం చేశారు.

భారతదేశంలో ఉదయించిన సూర్యుడు పడమటి పొలాల్లో పాకిస్తాన్‌లో అస్తమిస్తున్నాడు. తూర్పువైపుకి మేతకు వచ్చిన పక్షులు గుంపులుగా పాకిస్తాన్ వైపు తమ ఇళ్ళకు చేరుకుంటున్నాయి. ఇటు హిందూస్థాన్ వైపు ఆకాశంలో పున్నమిచంద్రుడు మెల్లగా ఉదయిస్తున్నాడు. తెల్లారేకల్లా పాకిస్తాన్‌లో అస్తమిస్తాడు. సూర్యచంద్రులకి దేశాల హద్దులు లేవు. ప్రాంతాల తారతమ్యాలు లేవు. పక్షులకి, చెట్లకి, చేమలకి, పండే పొలాలకి భేదభావం లేదు. ఉన్నదల్లా మనకే. పాకిస్తాన్ మనకు శతృవు అనుకుంటున్నాం. అసలు శతృవులు మన దేశంలోనే వున్నారు. మన భవిష్యత్తును తాకట్టుపెట్టి మన ఓటును కొంటున్నవారు మనకు శతృవులు. మన భూమిని, గనుల్ని, సహజ వనరుల్ని దోచుకుని మనకు తాయిలాలు వేసేవారు శతృవులు. కులం, మతం, ప్రాంతం పేరుతో మనల్ని విభజించేవారు మనకు శతృవులు. వీరిపై మనం తిరుగబడాలి. మనల్ని బయట దేశాల నుండి రక్షించటానికి, మన భూమిని కాపాడటానికి మన సైనికులున్నారు. కాని మనదేశంలో మనల్ని దోచుకుంటుంటే మనల్ని రక్షించడానికి ఎవరు వున్నారు? ఇది తెలియకుండా మభ్యపెట్టడానికే ఎదుటిదేశాల్ని మనకు శతృవులుగా చూపెడుతున్నారు. ప్రజల మధ్య శతృత్వం లేదు. ఏ దేశంలోని పేదవారైనా పేదవారే. దోచుకునే వర్గం దోపిడీకి గురి కాబడే వర్గం మాత్రమే వుంటాయి. ఈ నిజాన్ని తెలుసుకోనియ్యకుండా దేశభక్తిని కూడా ప్రజలకి ఒక మౌఢ్యంగా తలకెక్కిస్తే అసలు తిరుగుబాటు ఎవరిమీద చెయ్యాలో చెయ్యకుండా ఉండడానికే పాలకులు చేసే కుట్ర. దీన్ని అధిగమించి అవినీతిపరులను పట్టుకుని శిక్షించిననాడు మన వనరులు మనకే దక్కుతాయి. మనకిప్పుడు స్వరాజ్యం మాత్రమే వచ్చింది. సురాజ్యం రావాలంటే స్వచ్ఛమైన పరిపాలన రావాలి. అందుకు రాజకీయాలను మార్చడమే పరిష్కారమనిపించింది. **జైహింద్.** ◆

# సురాజ్యఉద్యమం ఆగస్టు 9 -డిశంబర్ 9 వరకు

**ఆగస్టు 9 క్విట్ ఇండియా దినం - డిశంబర్ 9 అంతర్జాతీయ అవినీతి వ్యతిరేకదినం**

# సురాజ్యఉద్యమం - ప్రారంభ కార్యక్రమాలు

**(ఆగస్టు 9 నుండి అక్టోబర్ 2 వరకు)**

**I అన్ని జిల్లా కేంద్రాలలో ఆగస్టు 9 - సురాజ్య ఉద్యమం ప్రారంభం**

('క్విట్ఇండియా డే - క్విట్ కరప్షన్ డే' గా నిర్వహించడం)

( ఆగస్టు 9 కార్యక్రమాన్ని జిల్లా కేంద్రానికి పరిమితం చేసుకుని ఈ క్రింది కార్యక్రమాలను నిర్వహించాలి)

| | | |
|---|---|---|
| **ఉదయం 9 గం॥** | - | గాంధీజీ విగ్రహానికి పూలమాల |
| | - | సురాజ్యఉద్యమ ప్రతిజ్ఞ |
| 9-30 | - | సమావేశం జరిగే హాలు దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ |
| 10-00 | - | సురాజ్య ఉద్యమ ప్రారంభం సమావేశం |
| | - | దేశమును ప్రేమించుమన్నా గీతాలాపన |
| | - | సురాజ్య ఉద్యమ లక్ష్యాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ |
| | | విశృంఖలమైన అవినీతి |
| | | అవినీతికి మూలం - రాజకీయ వ్యవస్థ |
| | | అవినీతి నిరోధక యంత్రాంగం |
| | | పాలనలో వికేంద్రీకరణ - స్థానిక ప్రభుత్వాలు |
| 10-30 | - | **సురాజ్యఉద్యమ లక్ష్యాలపై చర్చ** |
| | | ఆహ్వానించిన పుర ప్రముఖులు |
| | - | విద్యాసంస్థల ప్రతినిధులు |
| | | స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు |
| | | విద్యార్థి, మహిళా ప్రతినిధులతో చర్చా కార్యక్రమం |
| | | హాజరైన సభికుల ప్రశ్నలు - వివరణలు |
| 12-00 | - | **అవినీతిపై స్వానుభవాల ప్రకటనలు** |
| 12-30 | - | పట్టణంలో భవిష్యత్ కార్యక్రమాలు |

1. వివిధ రాజకీయ పార్టీలు - అనుబంధ ప్రజాసంఘాలతో రౌండ్‌టేబుల్
2. ప్రతి విద్యాసంస్థలో సురాజ్యంపై చర్చా కార్యక్రమాలు

3. ప్రతి స్వచ్ఛంద సంస్థ తన సభ్యులు, ఆహ్వానితులతో సురాజ్యంపై ప్రత్యేక చర్చా కార్యక్రమాలు

4. మేధావులు – పురప్రముఖులతో చర్చావేదిక

5. పట్టణంలో వివిధ రంగాలలో అవినీతిపై ప్రజా ఛార్జిషీట్‌ల ప్రకటనలు

– అవినీతిపై స్వానుభవాలను వెల్లడించే కార్యక్రమాలు

ఉదయం : 12-45 – పట్టణానికి తాత్కాలిక సన్నాహక సంఘం ఏర్పాటు

## అన్ని మున్సిపల్ పట్టణాలలో ఆగస్టు 10 నుండి అక్టోబర్ 2 వరకు

**II ఆగస్టు 10-20 వరకు** పట్టణాలలో సురాజ్య ఉద్యమ సదస్సులు

(జిల్లాకేంద్రంలో నిర్వహించిన పద్ధతిలోనే అన్ని మున్సిపల్ పట్టణాలలో తొలిదశ కార్యక్రమం యధాతథంగా నిర్వహించాలి. – సన్నాహక కమిటీల ఏర్పాటు

**III అన్ని మున్సిపల్ పట్టణాలలో ఆగస్టు 15 – సెప్టెంబరు 15 వరకు**

– వివిధ రాజకీయ పార్టీలు – అనుబంధ ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్

– ప్రతి విద్యాసంస్థలో సురాజ్య ఉద్యమంపై ఒక చర్చా కార్యక్రమం

ప్రతి స్వచ్ఛంద సంస్థ నిర్వహించే చర్చా కార్యక్రమం

– పట్టణంలో వివిధ తరగతుల మేధావులు – పుర ప్రముఖులతో రౌండ్‌టేబుల్

– వివిధ ఆఫీసులలో – పథకాలలో అవినీతిపై వివరాల సేకరణ ఛార్జిషీట్‌ల ప్రకటన

– అవినీతిపై స్వానుభవాల వెల్లడి

(పై రెండు కార్యక్రమాల నిర్వహణకి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలి)

– సురాజ్య ఉద్యమ వలంటీర్ల నమోదు

**IV సెప్టెంబరు 15 – 20 తేదీల మధ్య – సురాజ్యఉద్యమ కమిటీలు**

అన్ని పట్టణాలలో ఆసక్తి గల పుర ప్రముఖులు, విద్యాసంస్థల ప్రతినిధులు – స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు యువత, మహిళలతో విస్తృతమైన సురాజ్య ఉద్యమ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి. రోజువారీ కారక్రమాల నిర్వహణ ఒక చిన్న సారథ్య సంఘాన్ని 9-11 మందితో ఏర్పాటు చేసుకోవాలి.

**V సెప్టెంబరు 15-30 – వలంటీర్ల శిక్షణ**

సురాజ్య ఉద్యమ వలంటీర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించుకోవాలి

**VI అక్టోబరు 2 – గాంధీ విగ్రహం దగ్గర సామూహిక సత్యాగ్రహం**

– కోటిమంది ప్రజలను చైతన్యపరిచే భవిష్యత్ కార్యక్రమాల ప్రకటన

– ప్రజా డిమాండ్ల పత్రం విడుదల

**ఆగస్టు 9 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే కార్యక్రమాలను మాత్రమే ప్రకటించడం జరిగింది. అక్టోబర్ 3 నుండి డిశంబర్ 9 వరకు నిర్వహించే కార్యక్రమాలు తరువాత ప్రకటించడం జరుగుతుంది.**

# SRI SIVANI DEGREE COLLEGE

## DAY & NIGHT Jn. SRIKAKULAM

(Recognised by Dr.B.R.Ambedkar University)

Code No. 018

**GROUPS OFFERED**

**B.Sc.** (E.M & T.M)
- M.P.C.
- M.P.Cs.
- M.E.Cs.

**B.A (H.E.P)**

**B.Com (GEN&COMPUTERS)**

## FEATURES

1. Competition of Syllubus before December
2. Teaching by most Experienced faculty
3. Production of GOOD RESULTS
4. conductivity of CAMPUS SELECTIONS

**NAKKA NARAYAN MURTY**
Tresurer &
Faculty in History

**GOLVE APPALA NAIDU**
Msc.BEd.
PRINCIPAL
Mobile : 9989364332




GLAND
In Osteoarthritis...
Rx ARTHOCARE
Glucosamine HCl 250 mg + Chondroitin SO4 200 mg
Rx ARTHOCARE DS
Glucosamine HCl 500 mg + Chondroitin SO4 400 mg
The complete chondroprotectives
Active Joints.... Active life....
Gland Pharma Limited 6-3-865/1/2, Flat No. 201 Greenland Apartments, Ameerpet, Hyderabad - 500 016. Ph: 040 - 66621010

# జెమ్స్ హాస్పిటల్

రాగోలు, శ్రీకాకుళం - 532 484 ఫోన్ : (08942) 278701, 278901

జనరల్ మెడిసన్ (General Medicine)
ఛాతి వ్యాధులు (Chest Medicine)
శస్త్ర చికిత్స (Genl. Surgery)
కంటివైద్యం (Opthalmology)
ఎముకల వ్యాధి చికిత్స (Orthopaedics)
స్త్రీ సంబంధిత వ్యాధులు మరియు ప్రసూతి వైద్యం (Orthopaedics) (OBST & Gynaecology)
పిల్లల వ్యాధుల చికిత్స (Paediatrics)
చెవి, ముక్కు, గొంతు వ్యాధుల చికిత్స (ENT)
దంతవైద్యం (Dentistry)

జిల్లాలో ఉన్న ప్రైవేటు వైద్య సంస్థలలో 300 పడకలు గల ఏకైక అతి పెద్ద మెడికల్ కాలేజీ హాస్పిటల్

## లభ్యమగు సౌకర్యములు

- 24 గంటలు అత్యవసర విభాగము పనిచేయబడును
- అత్యాధునిక ఎసి ఆపరేషన్ థియేటర్స్
- ఆధునిక లేబరేటరీస్, ఎక్స్‌రే మరియు స్కానింగ్
- పరిశుభ్రతతో కూడిన విశాలమైన ఇన్‌పేషెంట్ వార్డులు

అనుభవజ్ఞులైన డాక్టర్లచే ఈ క్రింది విభాగములలో నిరంతరం వైద్యసేవలు అందించబడును

## లభ్యమగు సేవలు

- డాక్టర్ల కన్సల్టెన్సీ ఫీజు ఉచితం
- అడ్మిట్ అయిన పేషెంట్లకు ఉచిత వసతి సౌకర్యము కల్పించి, డాక్టర్ల నిరంతర పర్యవేక్షణలో ఉంచబడును
- ఎక్స్‌రే, స్కానింగ్ మరియు లేబరేటరీ పరీక్షలు ఉచితం
- ఉచిత దంత చికిత్స
- ఉచితముగా అన్ని చిన్న తరహా శస్త్రచికిత్సలు (Surgery) చేయబడును
- జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సౌజన్యంతో ఉచితంగా కంటి శుక్లములు (Cataract) ఆపరేషన్ చేయబడును. గర్భిణీ స్త్రీలకు అనుభజ్ఞులైన స్త్రీ వైద్య నిపుణులు మరియు పిల్లల వైద్య నిపుణులతో వైద్య సేవలు అందించబడును. ప్రసవ సమయంలో ఆపరేషన్ అవసరమయినయెడల ఉచితముగా చేయబడును


SRI RANGA
గూడ్స్ ట్రాన్స్‌పోర్టు కొరకు
TATA MOTORS
ACE HT/EX
SUPER ACE
207 DI CLB
207 DI CCLB
SFC 407 EX PICK UP
SFC 407 EX2
LPT 407 EX2
LPK 407 EX TIPPER
LPT 709 EX2 CLB
LPT 1109 HEX2 12.9 TON
LPT 909 EX HDLB
శ్రీ రంగా మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఆథరైజ్డ్ డీలర్స్ : టాటా మోటార్స్ (కమర్షియల్ వెహికల్స్)
ఆర్.టి.ఓ. ఆఫీస్ దగ్గర, విజయనగరం. సెల్: 9248024924/929/923
పెద్దపాడు రోడ్డు, శ్రీకాకుళం. సెల్: 9248024929/908


SRI RANGA
పాసింజర్ మరియు స్కూల్ ట్రాన్స్‌పోర్టు కొరకు
TATA MOTORS
MAGIC IRIS
MAGIC
VENTURE
PLATINUM
WINGER - AMBULANCE
WINGER - SCHOOL
WINGER
SCHOOL BUS
STANDARD BUS
GLOBUS
శ్రీ రంగా మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఆథరైజ్డ్ డీలర్స్ : టాటా మోటార్స్ (కమర్షియల్ వెహికల్స్)
ఆర్.టి.ఓ. ఆఫీస్ దగ్గర, విజయనగరం. సెల్: 9248024901/902/904/933
పెద్దపాడు రోడ్డు, శ్రీకాకుళం. సెల్: 9248024909/933

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2010-12



# కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, కరీంనగర్

కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, కరీంనగర్

కరీంనగర్ డెయిరీ

ప్రస్తుత పాల సేకరణ : రోజుకు 1,20,000 లీటర్లు
పాల అమ్మకాలు : రోజుకు 1,10,000 లీటర్లు
గిట్టుబాటు ధర : రైతులకు :- రూ॥420-00 కిలో ఎఫ్ఏటినకు
ఆవుపాలు :- రూ॥ 160-00 కిలో యస్ఎన్ఎఫ్ నకు

2011-12 సం॥ లో
పాలసేకరణ : 322.0 లక్షల లీటర్లు
పాల అమ్మకాలు : 393.0 లక్షల లీటర్లు
రైతులకు చెల్లించిన మొత్తం : రూ ॥ 100 కోట్లు

## సౌకర్యాలు

★ కరీంనగర్ డెయిరీ 1లక్ష 50 వేల లీటర్ల సామర్థ్యం (1)

పాలకవర్గ సభ్యులు



★ పాల శీతలీకరణ కేంద్రాలు (4)

★ బల్క్‌కూలింగ్ యూనిట్లు (13)

## పాల ఉత్పత్తిదారులకు సేవలు :



### పాడి పశువులు

చికిత్స :
మండలానికి ఒక పశువైద్యుడు
లాభాపేక్ష లేకుండా మందుల సరఫరా
అంబులెన్స్ ద్వారా అత్యవసర సేవలు
పశువైద్య శిబిరాలు

### మేలు జాతి పశువులు కొరకు

★ కృత్రిమ గర్భధారణ సౌకర్యము (బిఎఐఎఫ్ ద్వారా)
★ సబ్సిడీపై విత్తన దున్నల సరఫరా
★ పాడి పశువులకు ఇన్సూరెన్స్ పై రూ ॥425/- వరకు సబ్సిడీ సదుపాయం
★ మరణించిన పాడి పశువులను బట్టీ 5000/- నుండి 7000/- వరకు ఆర్థిక సహాయం
★ మేలు జాతి పాడి పశువుల కొనుగోలుకు అప్పుల మంజూరు, రవాణాపై 50% సబ్సిడీ
★ వివిధ బ్యాంకుల ద్వారా ఇచ్చే అప్పునకు ట్రైపాడ్ అగ్రిమెంట్ ద్వారా రికవరి సదుపాయం



దూడల పెంపకము : డెయిరీ ప్రాజెక్ట్ ద్వారా మేలు జాతి దూడలను పోషించి ఈనే ముందు సభ్యులకు వేలము ద్వారా సరఫరా



### పశు గ్రాసాలు

★ ఏక వార్షిక పశుగ్రాసాల విత్తనాలపై 50% సబ్సిడీ
★ బహు వార్షిక కణుపుల ఉచిత పంపిణీ
★ బహు వార్షిక గ్రాసాల పెంపుకు (10 గుంటలపై) రూ॥ 1500/- ప్రోత్సాహకం

పశువుల దాణా :
★ లాభాపేక్ష లేకుండా నాణ్యమైన పశువుల దాణా అరువుపై సరఫరా మరియు క్వింటాల్ దాణాపై రూ॥ 50/- ల సబ్సిడీ





### పశు గ్రాసాలు

★ కళ్యాణమస్తు : పాల ఉత్పత్తిదారుల ఆడపిల్లల పెండ్లిళ్లకు పుస్తెల మరియు మట్టెల ఉచిత పంపిణీ

★ పాల ఉత్పత్తిదారులకు విజ్ఞాన యాత్రలు మరియు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుట
జనశ్రీ బీమా సౌకర్యము : ప్రీమియంపై 50% సబ్సిడీ
సహజ మరణాలకు 50,000 చెల్లింపు, ప్రమాద మరణాలకు 1,00,000 చెల్లింపు
పాల ఉత్పత్తిదారుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు సం॥ రానికి 3,000 నుండి 4,000 మంది విద్యార్థులకు చెల్లింపు, శీతలీకరణ కేంద్రం పరిధిలో ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన మొదటి విద్యార్థికి రూ॥ 5000/- చొప్పున, రెండవ విద్యార్థికి రూ॥ 3000/- చొప్పున ప్రోత్సాహకం
మరణించిన పాల ఉత్పత్తిదారులకు రూ॥ 3000/- దహన సంస్కారాలకు ఖర్చులు

కరీంనగర్ డెయిరీ ద్వారా తయారుచేయబడి విక్రయిస్తున్న పాలు మరియు పాల పదార్థాములు



To,

Book-Post
PRINTED MATTER

If not delivered please return to:

**Lok Satta Times**
8-2-674B/2/9, Plot No. 93
Happy valley, Road No. 13A
Banjara Hills, Hyderabad - 500 034

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad